WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhi telangana
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి : 1
సంచిక : 75
బుధవారం
20.11.2024

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్

రెగ్యులరైజ్ జీవో 16 కొట్టివేత

క్రమబద్ధీకరణ రాజ్యాంగ విరుద్ధమని వెల్లడి

రెగ్యులరైజేషన్‌కు వ్యతిరేకంగా కోర్టుకు ఎక్కిన నిరుద్యోగులు




.. వివరాలు 2లో

## పెరుగుతున్న చలి తీవ్రత

- రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు
- 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు

02



## వరంగల్ ఎస్‌బీఐలో భారీ చోరీ

సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని ఎత్తుకెళ్లిన దుండగులు




02





# ఒక్కసారి ఓడిస్తే.. ప్రజల మొహం చూడరా?

కేసీఆర్ ఫామ్ హౌజ్ వీడి ప్రజల్లోకి రావాలి

కిరాయి మూకలతో చెలరేగితే చండాడుతాం

అభివృద్ధిని అడ్డుకునే కుట్రలను సహించం

"మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్‌హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేలా బీఆర్ఎస్ నేతలు కుట్రలు చేస్తే జైల్లో పెడతాం అని సిఎం రేవంత్ రెడ్డి హెచ్చరించారు. కుట్రలు కుతంత్రాలతో అభివృద్ధిని అడ్డుకోలేరని అన్నారు. పదేళ్లపాటు తెలంగాణను దోచుకున్న సొమ్ముతో కిరాయిమనుషులతో అడ్డుకుంటే ఊరుకోబోమని హెచ్చరించారు. వరంగల్ వేదికగా బీఆర్ఎస్ పార్టీపై, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు."

- దుర్బుద్ది పనులను మారుకోకుంటే జైలుకు తరలిస్తాం
- తెలంగాణను అప్పలతో ముంచారు
- తాగుబోతుల రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనుడు
- మహిళల అండతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు
- వారి అభ్యున్నతికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్‌ను ప్రముఖ నగరంగా తీర్చిదిద్దుతాం
- ఇక్కడ ఎయిర్‌పోర్టు నిర్మాణానికి కట్టుబడి ఉన్నాం
- వరంగల్ వేదికగా విజయోత్సవ సభలో సిఎం రేవంత్

**వరంగల్, నవంబర్ 19 :** గత ప్రభుత్వం చేయలేని పనులు తాము చేస్తుంటే పనులు చేస్తుంటే కుట్రలు, కిరాయి రౌడీలతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. దుర్బుద్ధితో అభివృద్ధి పనులను అడ్డుకుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. కేసీఆర్ అనే మొక్కను తెలంగాణ గడ్డపై మళ్ళీ మొలవ నివ్వనని శపథం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసీఆర్ తెచ్చిన బెల్ట్ షాపులు ఊరురా ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో తాగుబోతుల సంఘానికి

మిగతా 3 లో

## ఎక్కడికి రావాలో చెప్పు రేవంత్‌రెడ్డి!



- హామీలపై చర్చపై సవాల్‌ను స్వీకరిస్తున్నా
- మేనిఫెస్టో అమలైతే పాలిటిక్స్‌కు గుడ్‌బై
- బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్‌ఫైర్

**హైదరాబాద్, నవంబర్19:** సీఎం రేవంత్ రెడ్డిపై ఎంపీ ఈటల రాజేందర్ ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైం దన్నారు. రేవంత్ రెడ్డిని గెలి పించినందుకు కొడంగల్ ప్రజలు ఎంతో బాధపడుతున్నారని అన్నారు. హామీల చర్చపై రేవంత్ రెడ్డి చేసిన సవాలును స్వీకరిస్తున్నానని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. హామీల అమలుపై చర్చకు ప్రధాని మోడీ ఎందుకు అని.. తాము ఇక్కడే ఉన్నామని ఎక్కడికి రావాలో చెప్పాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలే కాకుండా.. 420 హామీలపై చర్చిద్దామన్నారు.

మిగతా 3 లో



## కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా?

03

- లగచర్ల.. కల్లోలిత ప్రాంతమా..?
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని ఎందుకు అడ్డుకుంటోంది?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వ ప్రయత్నం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు

## రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

- అపాయింట్‌మెంట్ కోసం బీఆర్ఎస్ ప్రయత్నాలు



02



3 లో..

## కాంగ్రెస్ ప్రభుత్వానివి అపజయోత్సవాలు

- మాజీ మంత్రి హరీశ్‌రావు

కాంగ్రెస్ ప్రభుత్వనివి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమ ర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## వారు దేశానికి ప్రమాదకరమే!




- చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు
- కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ
- ఇందిరా గాంధీపై తప్పడు ప్రచారాలు తగవని హెచ్చరిక

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

- 24న అఖిలపక్ష పార్టీల భేటీ: కిరణ్ రిజిజు

02



## అక్రమాలు కూల్చడమే కాదు చెరువుల రక్షణకూ చర్యలు

చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

02





# పెరుగుతున్న చలి తీవ్రత

**హైదరాబాద్, నవంబర్ 19:** రాష్ట్రంలో చలి తీవ్రత రోజురోజుకు పెరుగుతున్నది. దీంతో పగటి ఉష్ణోగ్రతలు పడిపోతున్నాయి. సంగారెడ్డి జిల్లా కోహిర్‌లో 9.5 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సీజన్‌లో రాష్ట్రంలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవడం ఇదే మొదటిసారి. రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 10 నుంచి 12 డిగ్రీల ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. ఇక హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో 12.4 డిగ్రీలు, బీహెచ్‌ఈఎల్‌లో 12.8 డిగ్రీలు, ఇబ్రహీంపట్నం, మంగల్‌పల్లిలో 11.4 డిగ్రీలు, దక్షిణ హైదరాబాద్‌లో 13 నుంచి 15 డిగ్రీలు, కోర్ సిటీలో 17 నుంచి 19 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రానున్న ఎనిమిది రోజులు వాతావరణం ఇలాగే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఉష్ణోగ్రతలు మరింత పడిపోయే అవకాశం ఉందని, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

## 25 నుంచి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు

### 24న అఖిలపక్ష పార్టీల భేటీ: కిరన్ రిజిజు



**న్యూఢిల్లీ, నవంబర్ 19:** పార్లమెంటు శీతాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. ఈ నెల 25 నుంచి డిసెంబర్ 20 వరకు సమావేశాలు కొనసాగనున్నాయి. డిసెంబరు 20 వరకు సమావేశాలు జరపాలని నిర్ణయించినట్లు పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు. సమావేశాల్లో భాగంగా 24న అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్‌అనెక్స్‌లో ఈ భేటీ ఉంటుంది. పార్లమెంట్ సమావేశాలకు ముందు అఖిలపక్ష భేటీ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ సమావేశాల్లో నిర్మాణాత్మక చర్చ ఉంటుందని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశాల్లో పలు బిల్లులు, అంశాలపై చర్చిస్తామన్నారు. నిర్మాణాత్మక చర్చ కోసం ఎదురు చూస్తున్నామని పేర్కొన్నారు. నవంబర్ 24న కేంద్రం అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసింది. పార్లమెంట్ హౌస్ అనెక్స్‌లో ఉదయం 11 గంటలకు ఈ సమావేశం జరగనుందని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు మంగళవారం ప్రకటించారు. పార్లమెంట్ ఉభయసభల్లోని అన్ని రాజకీయ పార్టీల ఫ్లోర్ లీడర్లను సభా వ్యవహారాలపై చర్చించేందుకు కేంద్రం సమావేశానికి ఆహ్వానించింది. సభ సజావుగా సాగడంతో పాటు ముఖ్యమైన అంశాలపై భేటీలో చర్చించే అవకాశం ఉన్నది. నవంబర్ 25 నుంచి డిసెంబర్ 20 వరకు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు నిర్వహించనున్నట్లు కేంద్రం ఇప్పటికే ప్రకటించిన విషయం తెలిసిందే. అదేవిధంగా రాజ్యాంగాన్ని ఆమోదించి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఈ నెల 26న ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. 1949 నవంబర్ 26న రాజ్యాంగ సభ మన రాజ్యాంగాన్ని ఆమోదించిన న్యూఢిల్లీలోని సంవిధాన్ సదన్ సెంట్రల్ హాల్‌లో ఉభయ సభల సభ్యులు సమావేశం కానున్నారు. కాగా ఇదివరకూ నవంబర్ 26ను జాతీయ న్యాయ దినోత్సవంగా నిర్వహించేవారు. కానీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 125వ జయంతిని పురస్కరించుకొని 2015 నుంచి నవంబర్ 26ను కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ దినోత్సవంగా ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు ఈ శీతాకాల సమావేశాల్లో జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు మొదలైనవి సభ ముందుకు రాబోతున్నట్టు తెలిసింది. ఈ సమావేశాల్లోనే వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదింపజేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే ప్రకటించారు. గురుగావ్ ఎన్నికల ప్రచారంలోనూ ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. మరోవైపు విపక్షాలు జమిలి ఎన్నికలు, వక్ఫ్ సవరణ బిల్లు-2024ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. దీంతో విపక్షాలు, అధికార ఎన్డీయే కూటమి సభ్యుల మధ్య పార్లమెంట్‌లో వాడి వేడి చర్చ సాగే అవకాశం ఉంది.

## రాష్ట్రపతి దృష్టికి లగచర్ల ఘటన

### అపాయింట్‌మెంట్ కోసం బీఆర్‌ఎస్ నాయకుల ప్రయత్నాలు

**కొడంగల్, నవంబర్ 19:** లగచర్ల ఘటనను రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లాలని ప్రతిపక్ష బీఆర్‌ఎస్ పార్టీ భావిస్తోంది. లగచర్ల ఫార్మా బాధితులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దగ్గరికి తీసుకెళ్లాలని యోచిస్తోంది. ఈ మేరకు ఢిల్లీలోని ఆ పార్టీ నేతలు రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరారు. ఇప్పటికే లగచర్లలో గిరిజన కుటుంబాలపై జరిగిన దాడులు, అక్రమ అరెస్టులపై ఎస్సీ, ఎస్టీ, మహిళ, మానవహక్కుల కమిషన్‌లను కలిసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో లగచర్లలో గిరిజనులపై జరిగిన అణిచివేత తాలూకు సమాచారాన్ని రాష్ట్రపతి కార్యాలయ అధికారులు కోరారు. దాంతో బలవంతపు భూ సేకరణ, పోలీసులు చేసిన దుర్మార్గపు దాడులు, లైంగిక దాడి వంటి అంశాలతో కూడిన పత్రాలను బీఆర్‌ఎస్ నేతలు రాష్ట్రపతి కార్యాలయానికి అందజేసినట్లు సమాచారం. రాష్ట్రపతిని స్వయంగా కలసి తమ గోడు వినిపించాలని, అప్పటిదాకా హస్తినలోనే ఉండాలని గిరిజన మహిళలు నిర్ణయించుకున్న నేపథ్యంలో బాధితులను రాష్ట్రపతి దగ్గరకు తీసుకెళ్లాలని బీఆర్‌ఎస్ భావిస్తోంది.





# వారు దేశానికి ప్రమాదకరమే!

- చరిత్రను వక్రీకరిస్తూ చిత్రనిర్మాణాలు
- కంగనా రనౌత్ ఎమర్జెన్సీ చిత్రంపై భట్టి ఆక్షేపణ
- ఇందిరాగాంధీపై తప్పుడు ప్రచారాలు తగవని హెచ్చరిక

**హైదరాబాద్, నవంబర్ 19 :** మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. దేశాన్ని విభజించి లబ్ది పొందాలని చూస్తున్న వారు ఇందిరా గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఎమర్జెన్సీ సినిమా ద్వారా నటి కంగనా రౌత్ అదే చేశారని మండిపడ్డారు. సినిమాలో నటిస్తున్న కంగనా రనౌత్‌పై తీవ్ర విమర్శలు చేశారు. 2025 జనవరిలో ఎమర్జెన్సీ సినిమా విడుదల కానుంది. దేశ చరిత్రపై అవగాహన లేని వారు కావాలని సినిమాలు చేస్తున్నారని కంగనా రనౌత్‌ను భట్టి విక్రమార్క హెచ్చరించారు. మంగళవారం గాంధీ భవన్‌లో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 107వ జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి మల్లు భట్టి విక్రమార్క నివాళి అర్పించారు. అనంతరం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ...ఇందిరా గాంధీ జయంతిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులే కాదు. అందరు ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు. సమసమాజ స్థాపన కోసం 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు ఆమె తీసుకుందని ఉద్ఘాటించారు. దేశాన్ని గొప్ప అగ్రగామిగా నిలబెట్టేందుకు చాలా నిర్ణయాలు తీసుకున్నారని ప్రశంసించారు. అనేక వర్గాలను ఒకే తాటిపై నడిపిన ఘనత ఇందిరా గాంధీది అని కొనియాడారు. దేశ సుస్థిరత కోసం ప్రాణాలు సైతం ఫణంగా పెట్టిన ఘనత ఉక్కు మహిళ ఇందిరా గాంధీది అని గుర్తుచేశారు. ఇందిరా గాంధీ ఈ దేశంలో పుట్టడం మనకు గర్వకారణమని అన్నారు. ఇందిరా నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ చాలా సంస్కరణలు తీసుకు వచ్చిందని గుర్తుచేశారు. ఆమె స్ఫూర్తితో రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం తీసుకోని వస్తామని ఉద్ఘాటించారు. ఇందిరాగాంధీ స్ఫూర్తితో అన్ని వర్గాల వారికి సమాన అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశ్యంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనతో కులగణన చేస్తున్నామని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో కులగణన చేస్తున్నామని స్పష్టం చేశారు. కులగణన దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలబడుతుందని అన్నారు. దేశమే తెలంగాణ వైపు చూసేలా ఈ కులగణన ఉండబోతుందని చెప్పారు. వరంగల్ నగరంలో ఈరోజు ఇందిరా గాంధీ స్ఫూర్తితో ఇందిరా మహిళ శక్తి పేరుతో మహిళలను అనేక రంగాల్లో తీర్చిదిద్దుతామని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ , బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు కిషన్ రెడ్డి ఇద్దరు ఒక్కటేనని విమర్శించారు. లగచర్లలో అమాయక గిరిజనులను ఒక రాజకీయ పార్టీ రెచ్చగొట్టి కలెక్టర్ పైన దాడి చేయించారని ఆరోపించారు. ప్రజల దగ్గర నుంచి బీఆర్ఎస్ హయాంలో బలవంతంగా భూములు లాక్కున్నారని మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు.

# అక్రమాలు కూల్చడమే కాదు

### చెరువుల రక్షణకూ కఠిన చర్యలు

### హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి



**సంగారెడ్డి, నవంబర్ 19 :** అక్రమకట్టడాలు కూల్చివేతలే కాదు..కబ్జా చేసిన చెరువులను పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. వెంకరమణ కాలనీ, శంభునికుంట, అమీన్‌పూర్ పెద్ద చెరువు, హెచ్ఎంటీ స్వర్ణపురి కాలనీ, పద్మరావు నగర్ సరిహద్దు ప్రాంతాల్లో పర్యటించిన రంగనాథ్.. స్థానికులతో మాట్లాడారు. అక్కడ భూములు ఆక్రమించి వేసిన లేఅవుట్లు, ఇతర సమస్యలపై పలువురు స్థానికుల రంగనాథ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ.. అమీన్‌పూర్ పెద్ద చెరువుకు సంబంధించి అనేక ఫిర్యాదులు అందాయి. పెద్ద చెరువు అలుగులు, తూములు మూసేయడంతో ఎఫ్‌డీఎల్ పెరిగిందని బాధితులు ఫిర్యాదు చేశారు. దీనిపై ప్రత్యేకమైన టెక్నికల్ బృందంతో సర్వే చేయిస్తాం. సర్వే నివేదిక ఆధారంగా ప్రభుత్వంతో చర్చించి మూడు నెలల్లో ఫలితాలతో మళ్లీ వస్తాం. పద్మావతి లేఅవుట్‌కు సంబంధించి కొన్ని ఫిర్యాదులు వచ్చాయి. మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ఆక్రమణలకు పాల్పడ్డారని కొందరు మా దృష్టికి తీసుకొచ్చారు. పార్కులు, రోడ్లు కబ్జాకు గురైనట్లు ఫిర్యాదులు వచ్చాయి. విచారణ చేసి నిజం అని తేలితే హైడ్రా చర్యలు తీసుకుంటుంది. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ని మరిన్ని ప్రాంతాల్లో ఇదే తరహాలో రోడ్లు, పార్కులు, చెరువులు కబ్జాకు గురైనట్లు అన్ని ప్రాంతాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటన్నింటిపైనా పూర్తిస్థాయి విచారణ చేస్తాం. అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కువగా ఉండడంతో కబ్జాలు ఎక్కువగా జరుగుతున్నా యని ఫిర్యాదులు వస్తున్నాయి. చెరువుల పునరుద్ధరణ అనేది ప్రధాన అజెండగా పెట్టుకున్నాం. ఆక్రమణకు గురైన రోడ్లను కూడా పునరుద్ధరిస్తాం. ఆక్రమించిన వారు ఎవరైనా సరే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. అధికారులు తప్పు చేసినట్లు విచారణలో తేలితే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ వెల్లడించారు.

## కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాక్




**హైదరాబాద్, నవంబర్ 19 :** కాంట్రాక్ట్ ఉద్యోగులకు హైకోర్టు షాకిచ్చింది. వారి రెగ్యులరైజేషన్ చెల్లదని తీర్పునిచ్చింది. రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగులకు తెలంగాణ హైకోర్టు షాకిస్తూ...సెక్షన్ 10ఏ ప్రకారం తీసుకొచ్చిన జీవో 16ను తెలంగాణ హైకోర్టు మంగళవారం నాడు కొట్టివేసింది. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయడం రాజ్యాంగ విరుద్ధం అని హైకోర్టు స్పష్టం చేసింది. జీవో 16 ద్వారా గత బిఆర్ఎస్ ప్రభుత్వం వేలాది మందిని రెగ్యులరైజ్ చేసింది. ముఖ్యంగా విద్య, వైద్య శాఖల్లోనే ఎక్కువ మంది కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించింది. తాజాగా హైకోర్టు సంచలన తీర్పుతో రెగ్యులరైజ్ అయిన కాంట్రాక్ట్ ఉద్యోగుల భవితవ్యం మళ్లీ ఆందోళనలో పడింది. బీఆర్ఎస్ ప్రభుత్వం రెగ్యూలరైజ్ చేసిన ఉద్యోగులను తిరిగి కాంట్రాక్ట్ ఉద్యోగులుగా కొనసాగించాల్సి ఉంటుందని హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని పిటిషనర్లు తెలిపారు. అయితే దీనిపై హైకోర్టు నుంచి తమకు ఆర్డర్ కాపీ వస్తే స్పష్టత వస్తుందని అధికారులు చెబుతున్నారు. తెలంగాణలో కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరిస్తూ సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16ను కెసిఆర్ ప్రభుత్వం తీసుకుని వచ్చింది. డిగ్రీ, జూనియర్, పాలిటెక్నిక్ కళాశాలల్లో లెక్చరర్లను గతంలో ప్రభుత్వం క్రమబద్ధీకరించింది. నిబంధనలకు విరుద్ధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమబద్ధీకరించారని.. ప్రభుత్వ నిర్ణయాన్ని నిరుద్యోగులు హైకోర్టులో సవాల్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పునకు ఇది విరుద్ధమని పిటిషనర్ల తరఫు న్యాయవాదులు కోర్టుకు వివరించారు. విచారణ చేపట్టిన హైకోర్టు జీవోను రద్దు చేస్తూ తీర్పు ఇచ్చింది. రాష్ట్రంలోని మొత్తం 40 విభాగాల్లో ఉన్న 5,544 కాంట్రాక్టు ఉద్యోగులను గత ప్రభుత్వం క్రమబద్ధీకరిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో 2,909 మంది జూనియర్ లెక్చరర్లు, 184 మంది జూనియర్ లెక్చరర్లు(ఒకేషనల్), 390 మంది పాలిటెక్నిక్, 270 మంది డిగ్రీ లెక్చరర్లు, సాంకేతిక విద్యాశాఖలో 131 మంది అటెండర్లు, వైద్య ఆరోగ్యశాఖలోని 837 మంది వైద్య సహాయకులు, 179 మంది ల్యాబ్ టెక్నీషియన్లు, 158 మంది ఫార్మాసిస్టులు, 230 మంది సహాయ శిక్షణ అధికారులు ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా సగం జీతానికే సేవలు అందిస్తున్నట్లుగుర్తించిన గత ప్రభుత్వం వారి సేవలను గుర్తించి జివో 16 ద్వారా రెగ్యులరైజ్ చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సైతం కాంట్రాక్ట్ ఉద్యోగుల సేవల్ని గుర్తించి, వారి ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడానికి సెక్షన్ 10ఏ ప్రకారం జీవో 16 తీసుకొచ్చింది. దీని ప్రకారం కాంట్రాక్ట్ ఉద్యోగులను కేసీఆర్ ప్రభుత్వం పర్మినెంట్ చేసి వారి కుటుంబాల్లో వెలుగులు నింపింది. అయితే నియామక పరీక్షలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలి కానీ, నేరుగా వారిని రెగ్యూలరైజ్ చేయడం రాజ్యాంగ విరుద్ధం అంటూ దాఖలైన పిటిషన్లను ధర్మాసనం మంగళవారం విచారించింది. కాంట్రాక్ట్ ఉద్యోగుల్ని పర్మినెంట్ చేయడం రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోను హైకోర్టు కొట్టివేసింది. దాంతో రెగ్యూలరైజ్ అయిన ఉద్యోగులు మళ్లీ కాంట్రాక్ట్ ఉద్యోగులుగా మారను న్నారు. ఏళ్ల తరబడి పడుతున్న వారి కష్టాలు మళ్లీ మొదటికొచ్చాయని చెబుతున్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజ్ ద్వారా నిరుద్యోగులుగా ఉన్న తమకు ఉద్యోగాలు దక్కకుండా పోయాయని నిరుద్యోగులు ఆరోపిస్తూ పిటిషన్ వేశారు. దీంతో ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకుంటుందో అని కాంట్రాక్ట్ ఉద్యోగులు ఎదురు చూస్తున్నారు.

## ప్లీజ్.. నా షాపును కూల్చేయకండి!

### కంటతడిపెట్టించిన వీడియో



**హైదరాబాద్, నవంబర్ 19 :** రాష్ట్రంలో హైడ్రా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. దీంతో సమాన్యులు భయాందోళనలకు గురవుతున్నారు. తాజాగా సూర్యాపేట జిల్లా హుజూర్‌నగర్‌లో హైడ్రా తరహా కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, ఓ సెలూన్ షాప్‌ను కూల్చివేయడంతో బాధితుడి ఆవేదన పలువురిని కంటతడి పెట్టించింది. ప్లీజ్ నా మంగలి షాప్ కూల్చకండి సార్..బతుకు తెరువుపై కొట్టొద్దని వేడుకున్నారు. జేసీబీకి అడ్డంగా పడుకొని నిరసన తెలిపాడు. అయినా అధికారులు షాప్‌ను నేలమట్టం చేశారు. చేతి వృత్తిదారులపై అధికారులు ప్రతాపం చూపిస్తుం డటంతో బాధితులు లబోదిబోమంటున్నారు. మా పొట్ట కొట్టొద్దని వేడుకుంటున్నారు. మరోవైపు కూల్చి వేతలపై అన్ని వర్గాల ప్రజల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతున్నది. పెద్దలను వదిలి రోడ్డు పక్కన పని చేసుకునే సామాన్యుల మీదేనా మీ ప్రతాపం అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఎస్‌బీఐలో భారీ చోరీ




**వరంగల్, నవంబర్ 19:** వరంగల్ జిల్లా ఎస్‌బీఐ బ్యాంకులో సుమారు రూ.10 కోట్ల విలువ చేసే బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లారు. వివరాల్లోకి వెళ్తే.. వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో సోమవారం రాత్రి భారీ చోరీ జరిగినట్లు తెలిసింది. లాకర్‌లో భద్రపరిచిన బంగారాన్ని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిసింది. గ్యాస్ కట్టర్‌తో కిటికీని కట్ చేసి బ్యాంక్ లోపలికి ప్రవేశించిన దొంగలు దాదాపు రూ.10 కోట్ల విలువచేసే బంగారాన్ని అపహరించినట్లు తెలిసింది. అధికారుల ఫిర్యాదుతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. డాగ్ స్క్వాడ్, క్లూస్ టీమ్ రంగంలోకి దింపి విచారణలో వేగం పెంచారు.

# ఒక్కసారి ఓడిస్తే.. ప్రజల మొహం చూడరా?



మొదటి పేజీ తరువాయి

ఏకైక అధ్యక్షుడు కేసీఆర్ అని.. ఆయన ఫుల్ బాటిల్‌కు బ్రాండ్ అంబాసిడరని ఎద్దేవా చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల పాటు కేసీఆర్ జనాన్ని మత్తులో ముంచెత్తాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోన్న సందర్భంగా ప్రభుత్వం-ప్రజా పాలన-ప్రజా విజయోత్సవ వేడుకలు నిర్వహిస్తోంది. ఇందులో భాగంగా మంగళవారం వరంగల్ ఆర్ట్స్ కాలేజీలో ప్రజాపాలన విజయోత్సవ తొలిసభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించారు. భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్ మాట ఇచ్చి.. పదేళ్లలో రుణమాఫీ చేయలేదని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఆరు నెలల్లోనే రుణమాఫీకి రూ.18వేల కోట్లు ఖర్చు చేసినట్లు చెప్పారు. ఒక్కసారి ఓడిస్తే.. మళ్లీ ప్రజల మొహం చూడరా? అధికారం ఇస్తే దోచుకోవడం.. ఓడిస్తే ఫామ్ హౌస్‌లో కూర్చోవడమేనా మీ పని అని ప్రశ్నించారు. ప్రజల మీద ప్రేమ ఉంటే ఎందుకు ప్రజల మధ్యకు రావడం లేదని నిలదీశారు. నిజంగా ప్రజలు కష్టాల్లో ఉంటే వాళ్ల మధ్యకు వచ్చి ఎందుకు అడగటం లేదన్నారు. రాహుల్ గాంధీని చూసి కేసీఆర్ బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మూడుసార్లు అధికారం దక్కకపోయినా.. రాహుల్ గాంధీ ప్రజల మధ్యే ఉన్నారని గుర్తు చేశారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ తన బాధ్యతను ఎందుకు నిర్వర్తించడం లేదని నిలదీశారు.రాష్ట్ర ఆదాయం నెలకు రూ.18500 కోట్లలో రూ.6500 కోట్లు జీతాలు రూపంలో.. మరో రూ.6000 కోట్లు కేసీఆర్ చేసిన అప్పులకు వడ్డీ రూపంలో పోతున్నాయని తెలిపారు. దీనిపై అసెంబ్లీలో చర్చ పెడదాం రావాలని కేసీఆర్, హరీష్ రావు, కేటీఆర్‌కు సవాల్ విసిరారు. నువ్వు అసెంబ్లీకి రావు.. ఇద్దరు చిల్లరగాళ్ళను వదిలావని కేటీఆర్, హరీష్ రావుపై ఘాటు విమర్శలు చేశారు. అభివృద్ధిని అడ్డుకోవాలని ఎవరైనా కుట్రలు కుతంత్రాలు చేస్తే జైల్లో పెట్టీ ఊచలు లెక్క పెట్టిస్తామని హెచ్చరించారు. 11 నెలల్లోనే ప్రజలు ఏం కోల్పోయారో వాళ్లకు తెలిసొంచ్చిదన్న కేసీఆర్ వ్యాఖ్యలకు సైతం కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ మీరు ఫామ్ హౌజ్‌లోనే ఉండండి.. ప్రజలు ఏం కోల్పోలే.. మీ ఇంట్లో నలుగురి పదవులు మాత్రం పోయాయని రివర్స్ కౌంటర్ ఇచ్చారు. దీంతో 50వేలమందికి ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. బీఆర్ఎస్ అధికారం దిగిపోతే కేసీఆర్, కుటుంబ సభ్యుల ఉద్యోగాల ఊడాయి తప్ప.. రాష్ట్రానికి ఏం కాలేదు. కేసీఆర్.. హాయిగా మీరు ఫామ్ హౌస్‌లో పడుకోండి. అవసరమైతే అక్కడే వైన్ షాప్ ఏర్పాటు చేయిస్తా. మీ ఉద్యోగాలు పోయాయి కాబట్టి రైతులకు రుణమాఫీ జరుగుతోంది. ఇంకా కొంతమందికి సాంకేతిక కారణాల వల్ల రుణమాఫీ జరగలేదు. కచ్చితంగా చేసి తీరుతాం. అభివృద్ధిపై చర్చకు బిర్లా-రంగాలు సిద్ధమా..? రైతు రుణమాఫీ చేస్తే అభినందించాల్సిందిపోయి విమర్శిస్తున్నారు. వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అనలేదా?. ఆయన ఏం చెప్పాలనుకుంటున్నారో అసెంబ్లీకి వచ్చి చెప్పాలి. నువ్వు ఎప్పుడంటే అప్పుడు అసెంబ్లీ పెట్టిస్తా. కేసీఆర్ ప్రజల్లోకి వచ్చి మాట్లాడాలి. ఆయన రాకుండా ఇద్దరు చిల్లరగాళ్లను పంపుతున్నారని మండిపడ్డారు. వరంగల్‌ను అభివృద్ధి చేస్తే సగం తెలంగాణను వృద్ధిలోకి తీసుకొచ్చినట్లేనని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తర తెలంగాణకే తలమానికంగా వరంగల్ ను అభివృద్ధి చేస్తామన్నారు. వరంగల్ జిల్లా మంత్రి, ఇన్‌ఛార్జ్ మంత్రి పట్టుబట్టి అభివృద్ధి పనులను సాధించుకున్నారని చెప్పారు. విమానాశ్రయంతో వరంగల్ రూపురేఖలు మారనున్నాయన్నారు. చాలా రాష్ట్రాల్లో నాలుగైదు విమానాశ్రయాలు ఉన్నాయని.. తెలంగాణలో మాత్రం ఇప్పటివరకు ఒకేఒక ఎయిర్‌పోర్టు ఉందన్నారు. ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకున్నారని.. ఆడబిడ్డలను కోటీశ్వరులుగా మార్చేందుకు ఈ ప్రభుత్వం కంకణం కట్టుకుందన్నారు. గత ప్రభుత్వంలో కొన్నేళ్లపాటు మహిళా మంత్రి కూడా లేరని గుర్తు చేశారు. కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేసేందుకు గత ప్రభుత్వానికి పదేళ్లపాటు మనసొప్పలేదని, ఎంతో పట్టుదలతో కాళోజీ కళాక్షేత్రాన్ని పూర్తి చేశామన్నారు. వరంగల్ గడ్డ నుంచి రైతులందరికీ మరోసారి మాట ఇస్తున్నా. సాంకేతిక కారణాల వల్ల కొందరికి రూ.2లక్షలలోపు రుణమాఫీ వర్తించలేదు. ఇచ్చిన మాట ప్రకారం రుణాలన్నీ మాఫీ చేస్తాం అని సీఎం ప్రకటించారు. తెలంగాణ ఆడబిడ్డల ఆశీర్వాదంతోనే తాను టీపీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా ఎన్నిక అయ్యానని రేవంత్ రెడ్డి చెప్పారు. మీరు భుజాల మీద మోయబట్టే మేమంతా ఇవాళ వివిధ హోదాల్లో ఉన్నామని ముఖ్యమంత్రి చెప్పారు. అందుకే ఆడబిడ్డల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత మా ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీపై ఉంది. 2014 నుంచి 2019 వరకూ బీఆర్ఎస్ మంత్రివర్గంలో ఒక్క మహిళా మంత్రిగా లేరని ఆయన చెప్పారు. ప్రస్తుతం తెలంగాణ మహిళలు ఇచ్చిన తీర్పుతో మొదటి మంత్రివర్గంలోనే కొండా సురేఖ, సీతక్కకు మంత్రులుగా అవకాశం కల్పించామని సీఎం చెప్పుకొచ్చారు. ఈ ఓరుగల్లు ఆడబిడ్డలకే మంత్రివర్గంలో ప్రముఖస్థానం ఇచ్చి నేటి సభా నిర్వహణ కార్యక్రమాన్ని సైతం వారి చేతుల్లోనే పెట్టామని రేవంత్ తెలిపారు. ఇదే కాకుండా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి కడియం కావ్యను పార్లమెంట్‌కు పంపించామని ఆయన చెప్పారు. ఆమె తెలంగాణ సమస్యలపై పార్లమెంట్‌లో గళం విప్పుతోందని అన్నారు. పాలకుర్తిలో ఓ రాక్షసుడు రాజ్యమేలుతుంటే యశస్విని రెడ్డి అనే సోదరి ఆ రాక్షసుడిని ఎన్నికల్లో ఓడించి పాలకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేసిందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణ చీఫ్ సెక్రటరీ కూడా ఆడబిడ్డనే అని ఆయన తెలిపారు. అనేక మంది మహిళా అధికారులు పలు జిల్లాలకు కలెక్టర్లుగా ఉన్నారని వెల్లడించారు. వరంగల్ కార్పొరేషన్ మేయర్‌గా కూడా ఓ మహిళలే ఉందని సీఎం చెప్పుకొచ్చారు. వారి రుణం ఇంకా తీర్చుకోవాల్సిన అవసరం ఉందని ప్రజాపాలన విజయోత్సవ సభలో రేవంత్ రెడ్డి చెప్పారు. తెలంగాణను అవమానించిన, వ్యతిరేకించిన ప్రధాని మోదీకి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఊడిగం చేస్తున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. గెలిపించిన సికింద్రాబాద్ ప్రజలను కిషన్ రెడ్డి ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, కోమటిరెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి,జూపల్లి, పొన్నంప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ఎంపి కడియం కావ్య, కడియం శ్రీహరి తదితరులు



# ఎక్కడికి రావాలో చెప్పు రేవంత్‌రెడ్డి!

మొదటి పేజీ తరువాయి

నాంపల్లి బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన సంబరాలపై ప్రజలు నవ్వుకుంటున్నారని.. మెజార్టీ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని చెబుతున్నారని అన్నారు. ముచ్చర్లలో గత ప్రభుత్వం 14 వేల ఎకరాలు భూసేకరణ చేసిందని.. ఆ భూములు పోగొట్టుకున్న రైతులు కూలీలుగా మారారన్నారు. ఫార్మా సిటీ రద్దు చేసి రైతులకు తిరిగి భూమి ఇస్తామని కాంగ్రెస్ మేనిఫెస్టోలో చెప్పారని.. కానీ ఫోర్త్ సిటీ పేరుతో 14 వేల ఎకరాలకు తోడుగా మరో 16 వేలు సేకరించాలని ప్రభు త్వం చూస్తోందన్నారు. రియల్ ఎస్టేట్ పేరుతో రైతుల భూములు లాక్కోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కొడంగల్‌లో రైతులు భూములు ఇవ్వలేమని కాళ్లు మొక్కినా.. బెదిరింపు ధోరణితో లాక్కునే ప్రయత్నం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించారని.. రైతులు నక్సలైట్లు కాదన్నారు.రేవంత్ రెడ్డిది తమ కొడంగల్ కాకపోయినా గెలిపించామని.. ఇప్పుడు తమను హింసిస్తున్నారని రైతులు కన్నీరుమున్నీరవుతున్నానరి ఈటల అన్నారు. ఎంతో మంది ముఖ్యమంత్రులను చూశామని.. ఇంతలా ప్రజలను ఎవరూ హింసించలేదన్నారు. మూసీ పక్కన భూములు లాక్కిని.. కార్పొరేట్‌కు అప్పగించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. హైడ్రా కూల్చివేతలు, లగచర్ల వంటి సంఘటనలు చోటు చేసు కుంటుండగా.. ప్రభుత్వం మాత్రం సంబరాలు చేసుకుంటోందని ఫైర్ అయ్యారు.

# కాంగ్రెస్‌వి అపజయోత్సవాలు

## వరంగల్ వేదికగా సీఎం క్షమాపణలు చెప్పాలి.. ● మాజీ మంత్రి హరీశ్‌రావు



**హైదరాబాద్, నవంబర్ 19 :** కాంగ్రెస్ ప్రభుత్వంవి విజయోత్సవాలు కాదు.. అపజయోత్సవాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు విమర్శలు చేశారు. అన్ని వర్గాలను సక్సెస్ ఫుల్‌గా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ వేదికగా అన్ని వర్గాల ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వరంగల్ డిక్లరేషన్, మహిళలకు ఇచ్చిన హామీలు ఇప్పటికైనా అమలు చేయాలని కోరారు. పది నెలల్లో రాష్ట్రాన్ని పదేళ్ల వెనక్కి తీసుకువెళ్లారని ఆరోపించారు. మంగళవారం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి పై మాజీ మంత్రి హరీష్ రావు ధ్వజమెత్తారు. “ఎవరనుకున్నారు ఇట్లవున్నానని.. ఎవరునుకున్నారు ఇట్లవున్నానని’ ప్రజాకవి కాళోజీ నినదించినట్లు కాంగ్రెస్ చేతిలో ప్రజలు దగా పడ్డారు. రైతులు దారుణంగా మోసపోయారు. ఆ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకు, అపజయాలను కప్పిపుచ్చుకునేందుకు వరంగల్ వేదికగా విజయోత్సవాలు జరుపుకోవడం సిగ్గుచేటు. ఏం సాధించారని సంబురాలు జరుపుకుంటున్నారు రేవంత్ రెడ్డి. ఇదే వరంగల్ వేదికగా ఇచ్చిన రైతు డిక్లరేషన్‌కు ఏడాది అయినా అతీగతీ లేదు. డిక్లరేషన్‌లో చెప్పిన మొట్ట మొదటి హామీ రూ.2లక్షల రుణమాఫీ ఇంకా పూర్తి చేయలేదు. రైతులు, కౌలు రైతులకు ఇస్తామన్న రూ.15వేల భరోసా దిక్కులేదు. ఉపాధి హామీ రైతు కూలీలకు ఏడాదికి ఇస్తాన్న రూ.12వేలు ఇవ్వనేలేదు. పది రకాల పంటలకు ఇస్తామన్న బోనస్ బోగస్ చేశారు. ఆనాడు మీరు ఇచ్చిన 9 హామీల్లో ఏ ఒక్కటి అమలు చేయలేదు. ఇందుకేనా మీ వరంగల్ విజయోత్సవ సభ రేవంత్ రెడ్డి. మీ పది నెలల పాలనలో రాష్ట్రాభివృద్ధి పదేళ్ల వెనక్కి వెళ్లింది” అని హరీష్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు.

### నేడు తిరోగమనంలోతెలంగాణ

“కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ, నేడు తిరోగమనం బాట పట్టింది. అన్ని వర్గాల ప్రజలు రోడ్ల మీదకు వచ్చి నిరసనలు తెలియజేసే దుస్థితి. వద్దురో నాయనా కాంగ్రెస్ పాలన అంటూ పాటలు పాడుకుంటున్న పరిస్థితి. పురుగుల్లేని భోజనం కోసం గురుకుల పిల్లలు, స్కాలర్ షిప్పుల కోసం విద్యార్థులు, ఉద్యోగాల కోసం నిరుద్యోగులు, రుణమాఫీ, రైతు బంధు కోసం రైతన్నలు, జీతాల కోసం ఆశాలు, అంగన్ వాడీలు, డీఏ, పీఆర్సీ కోసం ప్రభుత్వ ఉద్యోగులు నిధులు విడుదల చేయాలంటూ గ్రామ పంచాయతీ సిబ్బంది, ఫార్మా కంపెనీలను వ్యతిరేకిస్తూ పల్లె ప్రజలు, ఇళ్లు కూలగొట్టొద్దని హైడ్రా బాధితులు, సమస్యలు పరిష్కరించాలంటూ పోలీసులు , పింఛన్లు పెంచాలంటూ వృద్ధులు, బడిలో చదువుకునే పిల్లల నుంచి పింఛన్లు అందుకునే అవ్వాతాతల వరకు అందర్నీ సక్సెస్ ఫుల్‌గా రోడ్ల మీదకు తెచ్చారు. కేసీఆర్ పదేళ్ల కాలంలో అన్ని వర్గాలను కడుపులో పెట్టుకుని కాపాడుకుంటే, పది నెలల పాలనలో నువ్వు అందరి కడుపు కొట్టావు. నమ్మి ఓటేసినందుకు నట్టేట ముంచావు” అని హరీష్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు.

# కొడంగల్ పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా?

- లగచర్ల.. చైనా సరిహద్దుల్లోని కల్లోలిత ప్రాంతమా..?
- మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా?
- వాళ్ళని ఎందుకు అడ్డుకుంటోంది?
- వాస్తవాలను తొక్కిపెట్టాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది..?
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్, నవంబర్ 19 :** సీఎం రేవంత్ రెడ్డి సొంత ఇలాకాలో ఇంతటి నిర్బంధం ఏమిటి..? కొడంగల్ ఏమైనా పాకిస్తాన్ సరిహద్దుల్లో ఉందా..? లేక లగచర్ల.. చైనా సరిహద్దుల్లో ఉన్న కల్లోలిత ప్రాంతమా..? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. లగచర్లకు వెళుతున్న మహిళా సంఘాల నేతలపై పోలీసులు దౌర్జన్యం ప్రదర్శించిన సంగతి తెలిసిందే. ప్రజా సంఘాలకు చెందిన మహిళా నేతలను పోలీసులు అడ్డుకున్నారు. ఈ ఘటనపై కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు.లగచర్లలో అర్ధరాత్రి గిరిజన ఆడబిడ్డలపై దమనకాండే కాదు.. పట్టపగలు వెళ్లిన మహిళా సంఘాల నేతలపైనా దౌర్జన్యమా..? అని కేటీఆర్ మండిపడ్డారు. నిజనిర్ధారణకు వెళ్లిన వారిని కాంగ్రెస్ ఎందుకు అడ్డుకుంటోంది..? వాస్తవాలను తొక్కిపెట్టాలని ఈ సర్కారు ఎందుకు ప్రయత్నిస్తోంది..? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎన్నడూ లేని విధంగా ఇంటర్‌నెట్ సేవలు నిలిపివేశారు. కొడంగల్‌కు వెళ్లే అన్ని దారుల్లో పోలీసుల పహారా ఏర్పాటుచేశారని కేటీఆర్ తెలిపారు. మీరెంత దాచే ప్రయత్నం చేసినా నిజం దాగదు.. ఇప్పటికే లగచర్లలో కాంగ్రెస్ సర్కారు కిరాతకం ఢిల్లీకి చేరింది. దేశ రాజధానిలో మీ అరాచకపర్వంపైనే తీవ్ర చర్చ జరుగుతోంది. ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీలను అడ్డుకోవడం అంటేనే.. కాంగ్రెస్ సర్కారు తప్పుచేసినట్టు ఒప్పుకున్నట్టే లెక్క అని కేటీఆర్ పేర్కొన్నారు. మహిళా సంఘాలను అడ్డుకున్నందుకు క్షమాపణలు చెప్పాలి. లగచర్లలో నిర్బంధాన్ని ఎత్తివేసి.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలి అని కేటీఆర్ డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అసమర్థ పాలన కారణంగా ఆర్థికంగా చితికిపోయి రైతులు, ఆటోడ్రైవర్లతోపాటు వివిధ వర్గాలకు చెందిన వారు నిత్యం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. దీనిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా కవితాత్మంగా, తీవ్రంగా స్పందించారు. రోజుకో చావుతో తెలంగాణ తెల్లారుతోందని, కాంగ్రెసోడి కుట్రలకు బలైపోతున్నదని మండిపడ్డారు. రాజ్యహింసతో రాష్ట్రం నిత్యం తల్లడిల్లుతోందని, గాయాలతో గోడుగోడునా విలపిస్తోందని విమర్శించారు. రైతు రారాజుగా బ్రతికిన తెలంగాణలో అన్నదాతల ఆత్మహత్యలు నిత్యకృత్యమాయెనని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధికి చిరునామాగా మారిన రాష్ట్రంలో జీవనోపాధి కరువై బడుగులు బలిపీఠం ఎక్కవట్టెనని ఆయన వాపోయారు. ఇది ఎవడు చేసిన పాపమని, ముమ్మాటికీ మార్పు తీసుకొచ్చిన శాపమేనని పేర్కొన్నారు. తన పోస్టుకు ఓ రైతు, ఓ ఆటోడ్రైవర్ ఆత్మహత్యలకు సంబంధించిన పేపర్ క్లిప్పింగ్‌లను జతచేశారు.

# మహిళా సంఘాల నేతలపై పోలీసుల దౌర్జన్యం

## దుస్తులు చించేసి లగచర్ల వెళ్లకుండా అడ్డగింత

**హైదరాబాద్, నవంబర్ 19 :** మహిళా సంఘాల జేఏసీ నేతలపై పోలీసులు దురుసుగా ప్రవర్తించారు. ఫ్యాక్ట్ ఫైండింగ్ కోసం వికారాబాద్ జిల్లాలోని లగచర్లకు వెళ్తుండగా బొమ్రాస్ పేట మండలం తుంకిమెట్ల గ్రామం వద్ద మహిళా సంఘాల జేఏసీ నేతలను పోలీసులు అడ్డుకున్నారు. పెనుగులాటలో మహిళా నేతల దుస్తులను పోలీసులు చించివేశారు. మహిళా సంఘాల జేఏసీ నేతలు సంధ్య, పద్మజా షా, ఝాన్సీ, అనసూయ, సజయ, సిస్టర్ లిస్సి, గీత సహా పలువురిపై దాష్టీకానికి పాల్పడ్డారు. మీడియా లేకుండా వెళ్తామని జేఏసీ నేతలు కోరినా పోలీసులు అంగీకరించలేదు. దీంతో జిల్లా ఎస్సీ, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో మాట్లాడినప్పటికి అనుమతించలేదు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. లగచర్లలో మహిళలు, గిరిజనులపై జరిగిన సంఘటనకు సంబంధించి వాస్తవాలను ప్రజలకు తెలియజేసేందుకు వెళ్తుంటే ఎందుకు అడ్డుకుంటున్నారని జేఏసీ నేతలు ప్రశ్నించారు. పోలీసులు కూడా తమతో రావచ్చని చెప్పినప్పటికి మహిళా సంఘాల నేతలను అనుమంతిచకుండా దౌర్జన్యానికి పాల్పడ్డారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజంగా పోలీసులు మహిళలపై దౌర్జన్యాలు, లైంగిక వేధింపులకు పాల్పడకపోతే మమ్మల్ని ఎందుకు అనుమతించటం లేదంటూ నిలదీశారు. పోలీసులు తమను లైంగికంగా వేధించారని, అసభ్యంగా తిట్టారంటూ లగచర్లలో మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమకు అండగా ఉండాలంటూ ఫోన్లు చేసి కోరుతున్నారని వారు తెలిపారు. పోలీసులు, ప్రభుత్వ తీరు చూస్తుంటే అనుమానాస్పదంగా ఉందన్నారు. ప్రభుత్వ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. లగచర్లలో మహిళలపై జరిగిన లైంగిక వేధింపులు, దౌర్జన్యాలపై ప్రతి ఒక్కరూ స్పందించాలని పిలుపునిచ్చారు.



# లగచర్ల నిందితుడు సురేశ్ లొంగుబాటు

**కొడంగల్, నవంబర్ 19 :** లగచర్లలో అధికారులపై దాడి కేసులో కీలక నిందితుడు బోగమోని సురేశ్ ఎట్టకేలకు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. దీంతో సురేశ్‌ను కొడంగల్ కోర్టులో పోలీసులు హాజరు పర్చారు. కలెక్టర్‌పై దాడి కేసులో సురేశ్‌ను ఏ2గా పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. ఘటన జరిగిన నాటి నుంచి పరారీలో ఉన్న నిందితుడు మంగళవారం ఉదయం పోలీసుల ఎదుట ప్రత్యక్షమయ్యాడు. కలెక్టర్ బృందాన్ని ప్రజాభిప్రాయ సేకరణ వేదిక వద్ద నుంచి ఊరిలోకి తీసుకెళ్లడంలో సురేశ్ కీలకంగా వ్యవహరించాడు. అక్కడికి వెళ్లిన వెంటనే ఆందోళనకారులు నినాదాలు చేస్తూ ముందుకు దూసుకు రావడంతో గందరగోళం నెలకొంది. ఆ సమయంలో సురేశ్ సైతం నినాదాలు చేసినట్లు వీడియోల్లో కనిపించడంతో ఆయనే పక్కా పథకంతో అధికారుల్ని అక్కడికి రప్పించి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు. అప్పటికే వారిని రెచ్చగొట్టి దాడికి సిద్ధం చేసి ఉంటాడని.. కలెక్టర్ వాహనం దిగిన క్షణాల వ్యవధిలోనే ఆందోళనకారులు ఆయనపైకి దూసుకురావడంతోపాటు వెంకట్‌రెడ్డిని వెంటాడి కొట్టేందుకు అదే కారణమై ఉంటుందని నమ్ముతున్నారు. సురేశ్‌ను పోలీస్ కస్టడీకి తీసుకొని విచారించే అవకాశముంది. అయితే ఘటన జరిగిన నాటినుంచి సురేశ్ అదృశ్యమయ్యాడు. పోలీసుల వేట ముమ్మరం కావడంతో పోలీసులు ఎదుట లొంగిపోయాడు.

# హద్దులు దాటుతున్న రాజకీయాలు !

రాజకీయమంటే అర్థం మారిపోయింది. అధికారం కోసం నానాగడ్డి తినేందుకు నేతలు వెనకాడడం లేదు. కేవలం విమర్శలే లక్ష్యంగా రాజకీయాలు చేస్తున్నారు. పరస్పర విమర్శల్లో పడి ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను అటు అధికార పార్టీ.. ఇటు విపక్ష పార్టీలు పక్కన పెడుతున్నాయి. ఎంత తీవ్రంగా తిట్టి పోసుకుంటే అంత గట్టిగా రాజకీయాలు చేస్తున్నామని భావిస్తున్నారు. ఈ క్రమంలో తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు భ్రష్టు పట్టిపోతున్నాయి. రాజకీయాల్లో విమర్శలు సహజ మే అయినా అవి హద్దులు దాటడమే వికృత పరిణామానికి పరాకాష్టగా చూడాలి. భాషను ఎలా వాడుకోవాలో తెలియడం లేదు. ఎత్తులు పై ఎత్తులు వేయడం అవసరమే కానీ అలవికాని భాషలో విమర్శలతో దాడులు చేయడం అవసరమా అన్నది ఆలోచన చేయాలి. ఎదుటి వారి ఆస్తులపైనా, కు టంబంపైనా దాడులు చేసే స్థితికి నేతలు రావడం సరికాదు. ఎదుటివారు ఎంతగా రెచ్చగొట్టేలా చేసినా..అంతకు పదింతలుగా అలాంటి పంథానే ఎన్నుకోవాలి. కానీ దాడులతో కట్టడి చేయాలను కుంటే సరికాదు. నేతలు హుందాతనం కోల్పోతు న్నారు. విమర్శలు, ప్రతి విమర్శలు సహజమే అయినా అవి కూడా హద్దులు దాటుతున్నాయి. వాడరాని



భాష వాడుతున్నారు. రాయరాని భాషలో మాట్లాడుతున్నారు. రాజకీయాల్లో గతంలో దాడులు, ప్రతిదాడులు ఎప్పుడూ ఉండేవి కావు. అడపాదడపా క్షేత్రస్థాయిలో స్వల్ప ఘటనలు మాత్రమే చోటు చేసుకునేవి. కానీ ఇప్పుడా పరిస్థితి కానరావడం లేదు. అధికార పార్టీ, విపక్ష పార్టీ అన్న తేడా లేకుండా దాడులకు, ప్రతిదాడులకు తెగబడు తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకూ ఓ హద్దు ఉండాలన్న ఇంగితాన్ని మరచి నేతలు ప్రవర్తిస్తున్నారు. తాజాగా మూసీ సుందరీకరణ, లగచర్ల, ఎపిలో రాజధాని, పోలవరం, విశాఖలో జగన్ అక్రమంగా నిర్మాణాలు వంటి విషయాల్లో నడిచిన డైలాగ్ వార్ కాస్తా దాడులకు దారితీస్తోంది. ఇది ముమ్మాటికీ అవాంఛనీయం. ఇలాంటి ఘటనలు జరగరాదు. అలాంటి పరిస్థితులకు రాజకీయ నాయకులు కారణం కారాదు. తెలంగాణలో ఏక్‌నాథ్ షిండే మాడల్ రాజకీయాలు చేస్తున్నారని బీజేపీపై విమర్శలు వస్తున్నాయి. బిఆర్ఎస్ రేవంత్ లక్ష్యంగా ఆయన పదవి ఊడిపోతుందని అంటున్నారు. లగచర్ల విషయంలో సామాన్యులకు నష్టం జరిగితే అడ్డుకోవాల్సిందే. విమర్శలను ప్రజలు ఆలోచించే విధంగా చేయాలి. నిజాలు ఉంటేనే మాట్లాడాలి.ఎలాంటి సంస్కార హీనత సరికాదు. ఎపిలోనూ ఇటీవల వైసిపి నేతల తీరు దారుణంగా ఉంది. ఐదేళ్లపాటు దాడులకు తెబడ్డారు. అక్రమంగా కేసులు బనాయించారు. నాయకులు యాత్రలు చేస్తుంటే అడ్డుకున్నారు. ఎక్కడ కాలు బయటపెట్టినా పోలీసులు నో చెప్పారు. సభలూసమావేశాలు నిర్వహించుకోకుండా చేసారు. కేసులు పెట్టి వేధించారు. విపక్షాలను అడ్డుకోవడం కోసం అనేక దుర్మార్గాల కు పాల్పడ్డారు. ఇప్పుడు ఎపిలో శాంతిభద్రతలు లేవంటూ గగ్గోలు పెడుతున్నారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసంబ్లీకి వస్తామని అంటున్నారు. ఇంతకన్నా దారుణం ఉండదు. ఐదేళ్ల పాటు సిఎంగా చేసిన జగన్ నిబంధనలు తెలయకుండా,తన వైఫల్యాలను గుర్తించకుండా వ్యవహరిస్తున్నారు. గతంలో మల్లన్న సాగర్ విషయంలో నిరంకుశంగా వ్యవహరించి, రైతులపై కేసులు పెట్టిన బిఆర్ఎస్ ఇప్పుడు లగచర్ల విషయంలో నానాగడ్డీ కరుస్తోంది. ఫార్మాసిటీ పేరుతో బలవంతంగా భూములు లాక్కున్న కెటిఆర్ ఇప్పుడు నీతులు వల్లిస్తున్నారు. అయితే ఎప్పుడైనా, ఎక్కడైనా భూసేకరణ మాత్రం బలవంతంగా సాగరాదు. సామాన్య ప్రజలకు నష్టం జరిగకుండా అడ్డుకోవాల్సిందే. సమస్యలను పెద్దవి చేసిచూపుతూ ..మొత్తంగా రాజకీయాల్లో హింసను జొప్పిస్తున్నారు. ఎవరిది పైచేయి అనేకన్నా అనేక సందర్భాల్లో అధికార పార్టీకి పోలీసులు వత్తాసుగా మారారు. దాడులకు తెగబడుతున్నా చూసీచూడనట్లుగా మిన్నికుంటున్నారు. మొత్తంగా ఉభయ తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు శృతి తప్పుతున్నాయి. హద్దులు మీరుతున్నాయి. దాడులకు నేతలు తెగబడుతున్నారు. ఇది ఫ్యాక్షన్ తరహా రాజకీయం తప్ప మరోటి కాదు. వాంఛనీయం అస్సలు కాదు. ఇలాంటి వాటికి స్వస్తి చెప్పాలి. లేకుంటే ప్రజలు అయినా ఇలాంటి వారిపట్ల అప్రమత్తంగా ఉండాలి. ఇక లగచర్ల విషయంలో ప్రభుత్వం పునరా లోచన చేయాలి. బలవంతపు భూసేకరణమాత్రంసరికాదు. తెలంగాణలో అనాగరిక రాజ్యం నడుస్తున్నదని, నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని, ఏహోదా లేని సీఎం సోదరుడు తిరుపతిరెడ్డి డిఫాక్టో సీఎంగా వ్యవహరిస్తున్నట్లు బిఆర్ఎస్ ఆరోపిస్తున్నది. తెలంగాణలో అరాచక పాలనపై ప్రధాని మోదీ సహా రాష్ట్రంలోని కేంద్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు మొత్తంగా బీజేపీ ఎందుకు స్పందించటం లేదని కేటీఆర్ నిలదీస్తున్నారు. గతంలో బిఆర్ఎస్ సర్కార్ ఉన్నప్పుడు కూడా ఇలాంటి డిమాండ్‌లే వచ్చాయి. మరి ఆనాటి పాలనపైనా విచారణకు ఆదేశిస్తే మంచిదే. అమాయక పేదల పక్షాన బీజేపీ,బిఆర్ఎస్ నేతలు ఎందుకు సవతి తల్లి ప్రేమను ఒలకబోస్తున్నారన్నే ముఖ్యం. గిరిజనులపై పోలీసులే లైంగిక వేధింపులకు పాల్పడ్డారని బిఆర్ఎస్ చేస్తున్న విమర్శల్లో నిజాలను వెలికి తీయాలి. ఇప్పటికైనా కేంద్రానికి మనసుంటే ఈ ఘటనపై వెంటనే విచారణ చేయాలని కెటిఆర్ డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి సరార్ చేసిన అఘాయిత్యాలపై బాధితులు మానవ హకుల కమిషన్, ఎస్సీ, ఎస్టీ కమిషన్, మహిళా కమిషన్‌ను కలిసి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. కమిషన్ల ద్వారా న్యాయం జరుగుతుందని బాధితులకు, తమకు విశ్వాసం ఉన్నదని కేటీఆర్ చెప్పారు. దాష్టీకానికి పాల్పడిన పోలీసులకు నోటీసులు ఇస్తారనే నమ్మకం తమకు ఉందన్నారు. 'లగచర్ల ఘటనను దేశ ప్రజాస్వామ్యం దృష్టికి తెస్తం.. రాజ్యసభలో మా ఎంపీలు, ఇతర ప్రజాప్రతినిధులతో వివరించి తెలంగాణలో రేవంత్ బండారాన్ని ఎండగడుతం అని స్పష్టంచేశారు. అయితే సమస్యలను దృష్టికి తెచ్చే క్రమంలో ఎలాంటి అలజడులు, పరస్పర నిందా రోపణలు సరికాదు.

# విశాఖతీరంలో వెనక్కి వెళ్లిన సముద్రం

## 200 మీటర్లు వెనక్కి వెళ్లినట్లు గుర్తింపు



**విశాఖపట్టణం, నవంబర్ 19 :** విశాఖ తీరంలో సముద్రం సయ్యాట ఆడుతోంది. అలలతో ఉవ్వెత్తున ఎగసిపడుతూ ఉండే సముద్రం ఉన్నట్లుండి 200 మీటర్లు వెనక్కి వెళ్లింది. నిత్యం అలలు ఎగసిపడి బీచ్ రోడ్డును తాకేవి. అలాంటిది అలల తాకిడి లేకపోగా సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో స్థానికులు ఆశ్చర్యంతో పాటు భయాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారు. వీటితో పాటు సముద్రంలో ఇసుక కోత కూడా ఓ కారణమని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ సైంటిస్టులు అంటున్నారు. అయితే సముద్రంలో ఇలా మార్పులు వచ్చినప్పుడు సందర్శకులు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. విశాఖ బీచ్‌లో మారుతున్న కెరటాల ఆటుపోట్లతో, సాధారణ సమయంలో కనిపించని దృశ్యాలు కనిపిస్తున్నాయి. సముద్రం వెనక్కి వెళ్లిపోవడంతో తీరంలో రాళ్లు తేలి కనిపిస్తున్నాయి. కార్తీక పౌర్ణమి తర్వాత మళ్లీ కెరటాలు వెనక్కి వెళ్ళినట్టు కనిపించాయి. ఆ తర్వాత రోజు కూడా అటువంటి దృశ్యాలే కనిపించాయి. ఇవి పర్యాటకులను తెగ ఆకర్షిస్తున్నాయి. బీచ్‌కు వచ్చిన టూరిస్టులు, సరదాగా ఫొటోలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు. గతంలోనూ ఇటువంటి పరిస్థితులు ఏర్పడినప్పటికీ.. వెనక్కు వెళ్లిన సముద్రం మళ్ళీ సాధారణంగా మారింది. పున్నమికి, అమావాస్యకు ఇలా జరగడం సహజమే అంటున్నారు స్థానిక మత్స్యకారులు.

# విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో అర్థం కావటం లేదు

- ఎన్నికల హామీలు అమలు చేయాలి
- పేదల ఇళ్లు కూల్చినందుకా విజయోత్సవాలు?
- ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్



**కరీంనగర్, నవంబర్ 19 :** విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో కాంగ్రెస్ నేతలు చెప్పాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ డిమాండ్ చేశారు. మహిళలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలన్నారు. రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారని విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. రైతు భరోసా ఎగ్గొట్టినందుకు విజయోత్సవామా అని నిలదీశారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లు కూలగొట్టినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని మండిపడ్డారు. లగచర్లలో రైతులపై అక్రమ కేసులు పెట్టి జైల్లో పెట్టినందుకు విజయోత్సవ సభలా అని విమర్శించారు. గురుకుల పాఠశాలల్లో విద్యార్థుల ప్రాణాలు పోతున్నా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చేనేత కార్మికుల ఆత్మహత్యలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కనిపించడం లేదా అని మండిపడ్డారు. విజయోత్సవాలు ఎందుకు చేస్తున్నారో రేవంత్ రెడ్డి చెప్పాలన్నారు. దళితులు, గిరిజనులపై దాడులు చేస్తున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీల పేరుతో కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. ఉచిత బస్సు పథకం తుస్సుమన్నదని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల అరెస్టులను మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇది ప్రజాపాలన కాదని, ఇందిరమ్మ ఎమర్జెన్సీ పాలన అని దుయ్యబట్టారు. ఉద్యమాల గడ్డ వరంగల్ నుంచి ముఖ్యమంత్రి పతనం ప్రారంభమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. హామీలు నెరవేర్చకుండా విజయోత్సవ సభలు నిర్వహించడం హాస్యాస్పదమన్నారు. రైతులను మోసం చేసినందుకు విజయోత్సవాలు చేస్తున్నారా అని ప్రశ్నించారు. ఒక్క ఇల్లు ఇవ్వకుండా ఉన్న ఇండ్లు కూలగొట్టినందుకు సంబురాలా అని నిలదీశారు. హామీలు అమలు చేస్తామని మాట తప్పిన సీఎం ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## శ్రీశైలంలో కనులపండువగా స్వర్ణరథోత్సవం

శ్రీశైలం, నవంబర్ 19 (ఆర్ఎన్ఎ): జ్యోతిర్లింగ క్షేత్రమైన శ్రీశైలంలో ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకుని మల్లికార్జున స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణ రథోత్సవం కనులపండువలా నిర్వహించారు. వేదపండితులు పంచామృతాభిషేకాలు, వివిధ రకాల ఫలోదకాలు, శుద్ధజలాలతో స్వామివారిని అభిషేకించి మహా బిల్వార్చన, పుష్పార్చన నిర్వహించారు. అదేవిధంగా లోక కల్యాణాన్ని కాంక్షిస్తూ మహా సంకల్పం, శాంతిమంత్రాలు పఠించారు. అనంతరం స్వర్ణరథంపై భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామివారలను వేంచేరపు చేసి.. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు. అనంతరం స్వర్ణరథోత్సవం ఆలయ రాజగోపురం నుండి ఆలయం మాడవీధులలోని హరిహరరాయ గోపురం, బ్రహ్మానందరాయ గోపురం, శివాజీ గోపురం మీదుగా మాడవీధులలో భక్తుల కోలాహలం నడుమ కోలాటాలు మేళతాళాలతో వైభవంగా స్వర్ణరథోత్సవం జరిగింది బంగారు స్వర్ణరథోత్సవం ఆలయ మాడవీధులలో ఊరేగించారు. ఈ వేడుకను తిలకించేందుకువందలాదిగా భక్తులు, స్థానికులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వర్ణ రథోత్సవాన్ని కన్నులారా తిలకించారు. శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున



## ఇంటిలిజెన్స్ చీఫ్‌గా తులసీ గబ్బార్డ్

### పాక్ ఉగ్రవాదంపై గట్టి చర్యలకు ఛాన్స్

**న్యూఢిల్లీ, నవంబర్ 19 :** త్వరలో అమెరికాలో ఏర్పాటు కాబోయే ట్రంప్ ప్రభుత్వంలో ఓ మహిళ నియామకం పాకిస్థాన్‌ను భయపెడుతుంటే.. భారత్‌ను సంతోషపెడుతోంది. ఆమే తులసీ గబ్బార్డ్. నూతన కార్యవర్గం లో అగ్రరాజ్య నేషనల్ ఇంటెలిజెన్స్ అధిపతి. ఆమె ఉగ్రవాద చర్యలకు పూర్తిగా వ్యతిరేకం. పాక్ అనుసరిస్తున్న ఉగ్రవాద చర్యలను ఎప్పుడూ ఖండిస్తూ వచ్చారు. ఒక హిందువు ఈ పదవిని అధిష్ఠించడం ఇదే తొలిసారి. ఉగ్రవాదాన్ని ఏమాత్రం ఉపేక్షించరని ఆమె గత ప్రకటనలు చూస్తే ఇట్టే అర్థమవుతుంది. తులసి భారత మూలాలున్న మహిళనాకాదు..! పూర్తిగా అమెరికా జాతీయురాలు..! అమెరికాలోని మొత్తం 18 నిఘా సంస్థలు డీఎన్ఐ హోదాలో తులసి పర్యవేక్షణలో పనిచేస్తాయి. ప్రపంచంలో ఏ మారుమూల ఏం జరిగినా.. ఇవి సమాచారాన్ని క్షణంలో సేకరిస్తాయి. చివరికి సీఐఏ అధిపతి కూడా ఆమెకు రిపోర్టు చేస్తారు. నిఘా సమాచారాన్ని క్రోడీకరించి రోజువారీ కీలక సమాచారాన్ని అధ్యక్షుడికి ఆమె వెల్లడిస్తారు. 9/11 దాడుల తర్వాత ఏర్పడిన కమిషన్ సూచనల మేరకు ఏర్పాటు చేసిన అత్యంత కీలక పదవి ఇది. అమెరికా కాంగ్రెస్‌లో రిపబ్లికన్లకు మెజార్టీ ఉండటంతో తులసి నియామకానికి తేలిగ్గా ఆమోద ముద్ర పడుతుంది. తులసి భారత్‌ను అమితంగా ఇష్టపడతారు. ఆమె మూలాలు ఇక్కడ ఉన్నాయని చాలా మంది భావించేంతగా అభిమానిస్తారు. అయితే.. 2012లో తాను భారతీయురాలిని కాదని ఆమె స్వయంగా వివరణ ఇవ్వాల్సి వచ్చింది. జమ్మూకశ్మీర్‌లో పాక్ ఉగ్రవాదాన్ని తులసి పలు సందర్భాల్లో బహిరంగంగానే తప్పుపట్టారు. పుల్వామా దాడి వేళ సంతాపం తెలిపారు. ఉగ్రవాదులకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. టెర్రరిస్టులకు ఆశ్రయం ఇవ్వడం పాక్ మానుకోవాలని హెచ్చరించారు.

# ఏపీ అసెంబ్లీలో అడుగుపెట్టిన డాక్టర్ వైఎస్ సునీత

## వైఎస్ వివేకా హత్య కేసుపై చర్చ



**అమరావతి, నవంబర్ 19 :** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె, డాక్టర్ వైఎస్ సునీత రెడ్డి మంగళవారం ఏపీ అసెంబ్లీ వెళ్లారు. హోంమంత్రి వంగలపూడి అనితతో సునీత భేటీ అయ్యారు. వైఎస్ వివేకా హత్య కేసుపై చర్చించారు. అలాగే సీఎంవో అధికారులతోనూ ఆమె భేటీ అయ్యారు. అసెంబ్లీలోని సీఎం కార్యాలయానికి వచ్చిన సునీత.. సీఎంవో అధికాకారుతో సమావేశమై.. తన తండ్రి హత్య కేసులో పురోగతిపై చర్చించారు. ఈ కేసులో అప్రూవర్‌గా మారిన దస్తగిరి.. జైలు అధికారులకు రాసిన లేఖపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించాలని కోరారు. అదే విధంగా సుప్రీం కోర్టులో వైఎస్ అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుకు సంబంధించి కేసు విచారణ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి అఫిడవిట్ వేయడంతో పాటు.. ఈ కేసు దర్యాప్తులో పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. ముందుగా హోంమంత్రి అనితతో మాట్లాడిన సునీత.. ఆపై సీఎంవో కార్యాలయానికి వెళ్లి అధికారులతో చర్చించారు. తన తండ్రి హత్య కేసులో పురోగతికి సంబంధించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా కోర్టు కేసులు, దస్తగిరి జైలు అధికారులకు రాసిన లేఖలపై అధికారులతో మాట్లాడినట్లు సమాచారం. వీటిపై రాష్ట్ర ప్రభుత్వం తరపు నుంచి స్పందన రావాలని కోరుతున్నారు. తన తండ్రి హత్య కేసులో నిజమైన దోషులను శిక్షించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు వైఎస్ సునీత విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది. ఇదే అంశానికి సంబంధించి హోంమంత్రి అనితతో కూడా వైఎస్ సునీత మాట్లాడినట్లు సమాచారం. మరోవైపు వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి బెయిల్ రద్దుపై సుప్రీంలో విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో అవినాష్‌కు తెలంగాణ హైకోర్టు ఇచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దు చేయాలని సునీత సుప్రీంను ఆశ్రయించారు. ఆ పిటిషన్‌పై కొద్దిసేపటి క్రితమే సీజేఐ నేతృత్వంలోని ధర్మాసనం ముందు విచారణ మొదలైంది. దీంతో పాటు సీబీఐ అధికారి రాంసింగ్‌పై దాఖలైన ప్రైవేట్ కంప్లెయింట్‌పైన విచారణ జరుగుతోంది. పిటిషనర్లతో కుమక్కై పదేపదే హింసిస్తున్నారంటూ రాంసింగ్‌పై వెంకటకృష్ణారెడ్డి ఇచ్చిన ఫిర్యాదుపై అలాగే నర్రెడ్డి రాజశేఖరరెడ్డి, సునీతలపై దాఖలైన కేసులపైనా విచారణ జరుగుతోంది. సునీత, రాజశేఖరరెడ్డిల తరపున సీనియర్ కౌన్సిలర్ సిద్ధార్థ లూథ్రా వాదనలు వినిపిస్తున్నారు. అయితే సీబీఐ తరపున అలాగే అవినాష్ తరపున ఎవరూ హాజరుకాలేదు.

# సిఎం పర్యటనలో దళిత సంఘాల నిరసన

## అదాలత్ వద్ద సంఘాలను అడ్డుకున్న పోలీసులు

**వరంగల్, నవంబర్ 19 :** వరంగల్ నగరంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనలో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిరసన తెలిపేందుకు దళిత సంఘాల నాయకులు పెద్దఎత్తున సిద్ధమయ్యారు. వరంగల్ అదాలత్‌లోని అమరవీరుల స్థూపం వద్ద ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన చేపట్టారు. దళిత సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. దీంతో ఇరువర్గాల మధ్య ఉద్రిక్త వాతావరణం చోటు చే ఓసుకుంది. పలువురు నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఎం పర్యటన సందర్భంగా దళిత సంఘాల నాయకులు రోడ్డెక్కారు.



# వలస నాన్ ట్రైబల్ గో బ్యాక్

- జిఎస్పి రాష్ట్ర కార్యదర్శి పూణెం సాయి దొర
- వలస గిరిజనేతరులకు ఇంటి పన్నులు మంజూరు చేసిన పంచాయితీ
- కార్యదర్శిని వెంటనే సస్పెండ్ చేయాలి
- ఆదివాసి యువత ఉద్యమాల్లో పాల్గొనాలని జిఎస్పి పిలుపు

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి:** ములుగు జిల్లా వెంకటాపురం మండల వ్యాప్తంగా ఆదివాసీ గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలోసుడిగాలి పర్యటన చేశారు, ఈ సందర్భంగా రాచపల్లి గ్రామాల్లో ఆదివాసీ సమస్యల పై సమావేశం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ సమావేశంలో జిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి దొర పాల్గొని ప్రసంగించారు.ఏజెన్సీ చట్టాలను ఉల్లంఘిస్తూ వలస గిరిజనేతరులు విచ్చల విడిగా వస్తున్నారని, వారిని తక్షణమే మైదాన మైదాన ప్రాంతాలకు తరలించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,గో బ్యాక్ నాన్ ట్రైబల్ అంటూ సాయి దొర నినాదం ఇచ్చారు.వెంకటాపురం మండలానికి విచ్చలవిడిగా వలస గిరిజనేతరులు వచ్చి 1/70 చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని,ఏజెన్సీ చట్టానికి విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు,అక్రమ వ్యాపారాలు, చేస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు .అధికారులు కూడా వారికి వత్తాసు పలుకుతూ వాళ్ళ జీవన విధానానికి తోడ్పడే విధంగా ఏజెన్సీ చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారని. గిరిజనేతరులు ఇచ్చే మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం తూలుతుందని ఆయన ఆరోపించారు. 1/70,పీసా,చట్టాలను ఉల్లంఘించి గ్రామపంచాయతీ నుండి వలసలు అక్రమంగా ఇంటి పన్నులు తీసుకుంటున్నారని ఆయన ఆరోపించారని, దీనికి కేవలం పంచాయతీ అధికారి నిర్లక్ష్యంగా వ్యవహరించడమే ఇలాంటి అధికారులను మైదాన ప్రాంతాలకు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.వలస గిరిజనేతరుల ఇంటి పన్నులను రద్దు చేసి వలస గిరిజ నేతరులకు ఇంటి పన్నులు మంజూరు చేస్తున్న పంచాయితీ అధికారిని తక్షణమే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే షెడ్యూల్ ఏరియాలో వలస గిరిజనేతరుల వలన ఆదివాసీలు మైనార్టీలో పడిపోయే ప్రమాదం ఉందని ఏజెన్సీ ప్రాంతానికి వలస వచ్చిన గిరిజనేతరుల విద్యుత్ మీటర్లు మరియు రేషన్ కార్డులు మరియు ఆధార్ కార్డులను తక్షణమే రద్దు చేయాలని కోరారు.ఆదివాసి యువకులు ఆదివాసీ చట్టాల కోసం జీవోల కోసం ఉద్యమ బాట పట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని,ముందు ముందు ఆదివాసి మనుగడ కోసం ఉద్యమాలను బలోపేతం చేయాలని, అందుకు యువత ఉద్యమాల్లో ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ పెద్దలు ఆదినారాయణ,చంటి చెరుకుల, లక్ష్మయ్య చెరుకుల, చెరుకుల సాయిబాబు,తదితరులు పాల్గొన్నారు.

# జ్ఞానాన్ని ప్రసాదించే దేవాలయాలే గ్రంథాలయాలు

- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క
- ములుగు జిల్లా కేంద్రంలోని లైబ్రరీని త్వరలోనే మోడల్ లైబ్రరీగా తీర్చిదిద్దుతాం.
- గ్రంథాలయంలో చదువుకొని ఉపాధ్యాయ కొలువులకు ఎంపికైన తొమ్మిది మందిని సన్మానించిన మంత్రి సీతక్క.
- గ్రంథాలయంలో టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన
- ముగిసిన 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు

**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని త్వరలోనే మోడల్ గ్రంథాలయంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ –శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం 57వ జాతీయ గ్రంథాలయ ఉత్సవాల ముగింపు సమావేశానికి మంత్రి అనసూయ సీతక్క , బానోత్ రవిచందర్ , జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ తో కలిసి హాజరై గ్రంథాలయంలో చదువుకుని ఉద్యోగాలు సాధించిన వారిని సన్మానించి, నూతన టాయిలెట్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ ఇందిరా గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని గ్రంథాలయ ఉత్సవాలలో పాల్గొనడం చాలా సంతోషకరంగా ఉందని , బ్యాంకులను జాతీయ చేసిన ఘనత ఇందిరా గాంధీకే దక్కుతుందని వారు చేసిన సేవలను మంత్రి సీతక్క కొనియాడారు. ప్రతి గ్రామంలో విద్యాలయం తో పాటు గ్రంథాలయం కూడా ఉండాలని బడి ద్వారా మన బతుకులు కుటుంబాల భవిష్యత్తు , దేశ భవిష్యత్తు కూడా బడిలోనే నిర్మితం అవుతుందని అదేవిధంగా గ్రంధాలయాల ద్వారా జ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రామాలలో ఉండే గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా స్థానిక ప్రజలు జ్ఞానవంతులు అవుతారని వారితోపాటు యువతకు ఉపాధి ఉద్యోగాలలో రాణించడంలో గ్రంథాలయాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. నూతన ప్రభుత్వం ఏర్పాటు కాగానే కేవలం 10 నెలల కాలంలో 54,000 మందికి ఉద్యోగాలు నియామక పత్రాలు అందించామని తెలిపారు. ఈ గ్రంథాలలో చదివినటువంటి యువత కూడా తొమ్మిది మంది టీచర్ ఉద్యోగాలు సాధించడం సంతోషదాయకంగా ఉందని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ గ్రంథాలయం యొక్క అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పుస్తకాలు గాని ఇక్కడ వాతావరణం మరిత అభివృద్ధి చేయడం కోసం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. మోడల్ లైబ్రరీ గా రూపొందించడంలోనే భాగంగా ఈరోజు ఆ టాయిలెట్స్ నిర్మాణం అదేవిధంగా ఈ గ్రంథాలయ స్థలాన్ని కూడా సర్వే చేసుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడం చుట్టూ చెట్లు



కూడా నాటాలని అధికారులకు సూచించారు. అదే విధంగా ములుగు టౌన్ కూడా అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని త్వరలోనే ప్రస్తుతం బస్ స్టేషన్ ఆవరణలోనే మోడల్ బస్టాండ్ నూతన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరుగుతుందని గత వర్షాకాలం వల్ల పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ములుగు జిల్లా కేంద్రంలోని గ్రంథాలయాన్ని స్థానిక యువత నిరుద్యోగులు ఎంతగానో ఉపయోగించుకుంటున్నారని , గత కొద్దిరోజుల క్రితం గ్రంథాలయ పర్యవేక్షణకు వచ్చిన సమయంలో అనేకమంది యువత పోటీ పరీక్షలకు సిద్ధం అవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రంథాలయానికి వచ్చే వారికి మధ్యాహ్నం భోజనం అందించడం చాలా సంతోషకరమైన విషయం అని పోటీ పరీక్షల్లో ఇక్కడ చదువుకున్న వారు ఉద్యోగాలు సాధించడం మరి ఎంతో మంది యువతకు స్ఫూర్తి దాయకమని పేర్కొన్నారు. మంత్రి సీతక్క ఆదేశాల మేరకు గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా త్వరలోనే తీర్చిదిద్దడం జరుగుతుందని పాఠకులకు కావలసిన నూతన పుస్తకాలు ఉపాధి విద్య ఉద్యోగాలకు అవసరమయ్యే వనరులను కూడా అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా పంచాయతీ అధికారిదేవరాజ్, డిడబ్ల్యూఓ శిరీష తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు

- ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం
- జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్
- డిసెంబర్ -7 దాకా జిల్లావ్యాప్తంగా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**వారధి న్యూస్.నాగర్ కర్నూలు బ్యూరో :** ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల శాఖ ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, మంగళవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జెండా ఊపి కళాయాత్ర వాహనాన్ని ప్రారంభించారు. ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాలు, ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024, దాకా జిల్లాలోని 04 మున్సిపాలిటీలు, 20 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్ల, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు, స్కిల్ డెవలప్మెంట్ పై నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, కొల్లాపూర్, అచ్చంపేట మున్సిపాలిటీలతో పాటు, 20 మండలాల్లోని మండలానికి మూడు గ్రామాల చొప్పున ఎంపిక చేసిన మేజర్ గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో కొనసాగుతున్న పథకాలపై కళాకారులు ప్రజలకు వివరించి, ప్రచారం చేయనున్నారు.

నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7 వ తేదీ నాటికి సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలోని ఏర్పాటుచేసిన సంక్షేమ పథకాలను తెలంగాణ సంస్కృతిక కళాకారులు గ్రామ గ్రామాన ప్రజలకు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాల లబ్ధి అంశాలపై ప్రజల్లో మరింత అవగాహన పెంచేందుకు కళాకారులు విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కళాజాత బృందాన్ని సూచించారు. జిల్లాలోని ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలను పూర్తిగా అవగాహన చేసుకుని సద్వినియోగం చేసుకునేందుకు ఇదిఒక మంచి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతిరోజు ప్రతి మండలం నుండి ఎంపిక చేసిన మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, జిల్లా పౌర సంబంధాల అధికారి కిరణ్ కుమార్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక శాఖ కళాజాత బృందం సభ్యులు భాస్కర్, శివ, జెల్లి కృష్ణ, పార్వతమ్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 21, 22వ తేదీలలో నీటిసరఫరాలో అంతరాయం

- మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** ఈ నెల 21.22 తేదీలలో రెండు రోజుల పాటు కొల్లాపూర్ మున్సిపల్ ప్రజలకు తాగు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మున్సిపల్ చైర్ పర్సన్ మేకల రమ్య పేర్కొన్నారు. కొల్లాపూర్ మండలం పరిధిలోని సింగోటం రత్న గిరి గుట్ట దగ్గర ఉన్న మిషన్ భగీరథ పథకంలోని ట్యాంక్ నుంచి కొల్లాపూర్ పట్టణానికిసరఫరా అయ్యే తాగు నీటి పైప్లైన్ లకు ఉన్న లీకేజ్ ల మరమ్మతు పనులు చేపట్టడంతో ఈనెల 21.22తేదీలలో గురువారం, శుక్రవారం రెండు రోజులపాటు తాగునీటి సరఫరా ఉండదని పట్టణ ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని ఆమె వెల్లడించారు.




# తాగునీరు, పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

- కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి, వారధి న్యూస్:** మంగళవారం ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని కలక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన జిల్లాస్థాయి తాగునీరు, పారిశుధ్య కమిటీ సమావేశానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో తాగునీరు, పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని, మరుగుదొడ్లు లేని ఇల్లు ఒక్కటైనా ఉండకూడదని స్పష్టం చేశారు. జిల్లాలో గుర్తించిన 365 మరుగుదొడ్లు లేని ఇళ్లకు తక్షణమే మంజూరులు ఇవ్వాలని, వాటి నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పేదల కోసం స్వచ్ఛ భారత్ కార్యక్రమం కింద ఉచిత మరుగుదొడ్లు నిర్మించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని గ్రామ పంచాయతీల పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, అంగనవాడి కేంద్రాలు, పంచాయతీ భవనాలు వంటి ప్రదేశాల్లో మరుగుదొడ్లు నిర్మించి, పారిశుధ్యానికి ప్రాధాన్యత కల్పించాలని చెప్పారు. గ్రామాల్లోని మురుగు నీరు భూగర్భ జలాలను పెంచడానికి ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని సూచించారు.

**ప్లాస్టిక్ నియంత్రణపై చర్యలు:**

50 మైక్రాన్ కంటే తక్కువ మందమైన ప్లాస్టిక్ ఉపయోగంపై కఠినమైన నిబంధనలు అమలు చేయాలని, ప్లాస్టిక్ అమ్మకాలపై జరిమానాలు విధించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.

**సేంద్రియ ఎరువుల తయారీ:**

తడి చెత్తను సక్రమంగా సేకరించి, సేంద్రియ ఎరువుల తయారీలో ఉపయోగించాలని సూచించారు. మండల కేంద్రాల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మాణం చేపట్టాలని, గ్రామ పారిశుధ్య కార్మికులను సన్మానించాలని ఆదేశించారు.

**తాగునీరు పరిశుభ్రతకు చర్యలు:**

ప్రజలకు కలుషితం లేని స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు నిర్వహించి, తాగునీరు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, పీడీ డిఆర్డీఏ ఉమాదేవి, మిషన్ భగీరథ కార్యనిర్వాహక ఇంజనీరు మేఘారెడ్డి, డిపిఒ సురేష్, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, డిపిఆర్ ఒ సీతారాం పాల్గొన్నారు.



# ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రకు శుభారంభం

**వనపర్తి, వారధి న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రారంభించి ఏడాది పూర్తి కావచ్చిన సందర్భంగా, రాష్ట్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవ కళా యాత్రను జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జెండా ఊపి ప్రారంభించారు. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

**కళా యాత్ర వివరాలు:**

కళా యాత్ర నవంబర్ 19 నుండి డిసెంబర్ 7 వరకు కొనసాగుతుందని, ఈ సమయంలో రోజుకు మూడు కార్యక్రమాలు నిర్వహించి, మొత్తం 57 ప్రదర్శనలు చేపడతారని కలెక్టర్ వివరించారు. సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం దీని ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. డిసెంబర్ 6న అంతాదుల నాగరాజు కళా బృందం భారీ సాంస్కృతిక ప్రదర్శన నిర్వహించబోతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కళా యాత్ర ద్వారా ప్రజలకు తెలంగాణ ప్రభుత్వ విజయాలను చేరవేసే ప్రయత్నం జరుగుతుందని, గ్రామాలు, మండలాలు, మున్సిపాలిటీలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ సూచించారు.

**సంస్థలు, అధికారులు కలసి ముందుకు:**

జిల్లా పౌర సంబంధాల అధికారి పి.సీతారాం, జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మమ్మ,
డిపిఓ సురేష్, సంస్కృతిక శాఖ కళాకారులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు ప్రజల మన్ననలకు నోచుకుంటూ విజయవంతం కావాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# కష్టానికి తగ్గట్టుగా లాభాలు

- జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సయ్యద్ ఖుర్షీద్
- నవ మహిళా సాధికార కేంద్రంలో ఘనంగా 71వ అఖిలభారత సహకార ఉత్సవాలు

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** పాల్వంచ నవ లిమిటెడ్ పరిధిలో ఉన్న నవ మహిళా సాధికార కేంద్రంలో మంగళవారం 71వ అఖిలభారత సహకార ఉత్సవాలు నవయుగ మహిళా పొదుపు, పరస్పర సహకార సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా సహకార జెండాను ఎగురవేసి సహకార ఉద్యమ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ సయ్యద్ ఖుర్షీద్ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా ఎదగడానికి "నవ లిమిటెడ్ నవ-యుగ మహిళా పొదుపు పరస్పర సహకార సంఘం చేస్తున్న కృషిని కొనియాడారు. అంతేకాకుండా మార్కెట్ అవసరాలను గుర్తించి ఆర్థికంగా ఎదిగే కార్యక్రమాలను చేపట్టాలని ఇంత తక్కువ సమయంలో ఈ నవయుగ మహిళ పొదుపు పరస్పర సహకార సంఘం ఇంత ఆదాయాన్ని సమకూర్చడం గొప్ప విషయమని తెలిపారు.



అనంతరం నవయుగ అధ్యక్షురాలు టి.అరుణ మాట్లాడుతూ ఈ సహకార సంఘం జనవరి 2018న ఏర్పాటు చేశామని ఇంతవరకు ఈ సొసైటీ సుమారు 80 లక్షలకు పైగా తాటి ఆకుల బుట్టలు వివిధ రకాల దుస్తులు కుట్టడం ద్వారా ఆర్డర్లు సేకరించామని తెలిపారు. 200 మంది సభ్యులకు 50 శాతం సబ్సిడీపై కుట్టు మిషన్లు అందజేశామని తెలిపారు. అంతేకాకుండా తాటి ఆకుల బుట్టలు అమెరికా ఆస్ట్రేలియా సింగపూర్ శ్రీలంక దేశాలకు ఎగుమతులు చేశామని తెలిపారు. జనరల్ మేనేజర్ సి.ఎస్.ఆర్ ఎంజిఎం. ప్రసాద్ మాట్లాడుతూ మహిళా సాధికార కేంద్రంలో ఇప్పటివరకు 4 వేల మందికి పైగా వివిధ కోర్సులలో శిక్షణ పూర్తి చేసుకున్నారని అలాగే 75 శాతం మంది మహిళలు సొంతంగా ఇంటిలో టైలరింగ్ బ్యూటీషియన్ పనులు చేసుకుంటున్నారని మరి కొంతమంది సొంత వ్యాపారాలు చేపట్టారని తెలిపారు. తర్వాత ముఖ్యఅతిధి సయ్యద్ ఖుర్షీద్ చేతుల మీదుగా గత నెలలో విక్రయించిన ఆర్డర్ల నగదును సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి అమ్ముద స్వరూప, కవిత, అరుణ, రాజేశ్వరరావు, శ్రీకాంత్, రాజేష్ మహిళలు పాల్గొన్నారు.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
FEATURES ముచ్చట

## యువత డ్రగ్స్ బారిన పడకుండా వీడియో సాంగ్ నీ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ

- డ్రగ్స్ తీసుకొని యువత ఎలా మారిపోతున్నారు అనే దాని మీద వీడియో సాంగ్ తయారు చేయించిన జిల్లా ఎస్పీ
- జిల్లా ఎస్పీని సన్మానించిన మీసాల రాము సింగర్ కళాబృందం

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ తీసుకొని యువత బాగా మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని, వారిని డ్రగ్స్ బారిన పడకుండా కాపాడేందుకు నాగర్ కర్నూల్ జిల్లా ఎస్పీ వీడియో సాంగ్ నీ మంగళవారం విడుదల చేశారు. మీసాల రాము సింగర్ ఆధ్వర్యంలో తయారు చేసినటువంటి వీడియో సాంగ్ నీ ఎస్పీ ఆవిష్కరించారు. ఈ వీడియో సాంగ్ అన్ని గ్రామాలలో ఉన్న యువతకు చేరేలా చూడాలని మాదక ద్రవ్యాల నుండి మన దేశ భవిష్యత్తు నీ కాపాడే యువత ను మనము కాపాడుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. సాంగ్ కి సపోర్ట్ చేసిన కళాకారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా అదనపు ఎస్పి సిహెచ్ రామేశ్వర్ తో పాటు జిల్లాకు సంబంధించిన డీఎస్పీలు, సిఐలు ఎస్సైలు పాల్గొన్నారు.

## ఇక నేరుగా ఇంటి వద్దకే కార్గో సేవలు

- ఎన్. శరత్ యాదవ్, కార్గో సేల్స్ టీం, కొల్లాపూర్



**వారధి న్యూస్, కొల్లాపూర్ :** కొల్లాపూర్ డిపో నుంచి పెంట్లవెల్లి , సింగోటం, కల్వకోల్ , పెద్దకొత్తపల్లి తదితర కార్గో కౌంటర్ నుండి టీజీఎస్ ఆర్టీసీలో హైదరాబాద్ పరిసర ప్రాంతాలకు కార్గో పార్సెల్స్‌ను హోం డెలివరీ చేయించుకునే అవకాశం ఉందని కార్గో సేల్స్ టీం ఎన్. శరత్ యాదవ్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కొల్లాపూర్ పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

**టీజీఎస్ ఆర్‌టీసీ హోం డెలివరీ ధరలు ఇలా..**

రాష్ట్ర ప్రభుత్వం కార్గో పార్సిల్ హోం డెలివరీ సర్వీస్‌ను పైలట్ ప్రాజెక్టుగా చేపట్టిందని పార్సిల్స్ 1కేజీ - రూ.50, 5కేజీ - 60, 10కేజీ - 65, 20కేజీ - 70, 30కేజీ - 75, 30కేజీ లకు పైగా ఉంటే రూ.75కు అదనంగా పైనున్న స్లాబ్‌ల ప్రకారం చెల్లించాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. కొల్లాపూర్ డిపో నుంచి పెంట్లవెల్లి , సింగోటం, కల్వకోల్ , పెద్దకొత్తపల్లి తదితర కార్గో కౌంటర్ నుండి ఈ సర్వీస్ ఉంటుందని ఆయన తెలిపారు. మరిన్ని వివరాలకు 9154298611 ను సంప్రదించాలని ఆయన తెలిపారు.

# ఆత్మగౌరవం కోసం మరుగుదొడ్లు

- గ్రామాలలో ప్రతీ ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి తప్పనిసరి
- మన మరుగుదొడ్డి మన ఆత్మగౌరవం
- ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలి
- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్




**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పని సరని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ పేర్కొన్నారు. ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం-2024 సందర్భంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మన 'మరుగుదొడ్డి-మన ఆత్మ గౌరవం'అనే అంశంపై నిర్వహించిన సమావేశానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నవంబర్ 19 నుంచి డిసెంబర్ 10 వరకు జిల్లాలోని అన్ని గ్రామాలను ఓపెన్ డెఫికేషన్ ఫ్రీ (ఓడీఎఫ్) ప్లస్ మోడల్ గ్రామాలుగా మార్చేందుకు అవగాహన సదస్సులు నిర్వహించనున్నామన్నారు. గ్రామాలలో మరుగుదొడ్లు లేని కుటుంబాలను గుర్తించి వాటి నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. నాగర్ కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఇప్పటివరకు సిటిజన్ రిజిస్ట్రేషన్ ద్వారా వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం 1643 దరఖాస్తులు చేసుకున్నారని, 485 మరుగుదొడ్లు నిర్మాణానికి అనుమతులను మంజూరు చేయబడినయని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామ స్థాయి మండల స్థాయి జిల్లాస్థాయి-ంలో ఉత్తమ మరుగుదొడ్లను గుర్తించి ప్రోత్సాహక బహుమతులను ప్రధానం చేయాలని అధికారులకు సూచించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలు అంగన్వాడీలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఇదివరకే నిర్మించబడిన మరుగుదొడ్లు వినియోగంలో లేకుంటే వాటిని వెంటనే వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామంలో, ప్రతి ఇంటికి డ్రైనేజ్ చివరిలో తప్పనిసరిగా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. గ్రామాల్లో ఇప్పటికే నిర్మాణం చేసుకున్న ప్రజలు వినియోగించుకోకుండా ఇతర అవసరాలకు వినియోగిస్తున్న మరుగుదొడ్లను గుర్తించి వాటిని వ్యక్తిగత మరుగుదొడ్లను వినియోగించుకునేలా చర్యలు చేపట్టాలని, అందుకు అవసరమైన గ్రామస్థాయి-ంలో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో ఎక్కడ కూడా బహిరంగ మల విసర్జనకు ఆస్కారం లేకుండా, ప్రతి ఒక్కరు వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల వినియోగంపై రంగోలి, ముగ్గుల పోటీలను నిర్వహించి, అవగాహన కల్పించాలని కోరారు. మల్కాపూర్ గ్రామానికి చెందిన భాగ్యమ్మ, అంజనమ్మ, నరసమ్మ, శ్యామలమ్మ, గుడిపల్లి గ్రామానికి చెందిన నిర్మల లకు మరుగుదొడ్ల మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం కలెక్టర్ ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా మరుగుదొడ్ల అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేసు, డీఈఓ గోవిందరాజులు, డిఎంహెచ్ఓ స్వరాజ్యలక్ష్మి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈలు శ్రీధర్ రావు, సుధాకర్ సింగ్, డి డబ్ల్యుఓ రాజేశ్వరి, లబ్ధిదారులు, ఎంపీడీవోలు ఇతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన కళాయాత్ర ప్రారంభం

- జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించిన కలెక్టర్ రాహుల్ రాజ్
- డిసెంబర్ -7 దాకా కొనసాగనున్న కళాయాత్ర ఉత్సవాలు



**వారధి న్యూస్ మెదక్ బ్యూరో :** ప్రజా పాలన కళాయాత్ర సమాచార, జిల్లా పౌర సంబంధాల అధికారి ఆద్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక కళాకారులతో వాహనాన్ని ప్రత్యేకంగా ఫ్లెక్సీ బ్యానర్ల తో సిద్ధం చేయగా, కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు. ప్రజా విజయోత్సవాలు ఈ నెల 19-11-2024 నుంచి డిసెంబర్ 07-12-2024 జిల్లాలోని మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలు, 21 మండలాల్లోని ఆయా గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలు మహాలక్ష్మి, ఇందిరా మహిళాశక్తి, గృహ జ్యోతి, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లపై ప్రచారం చేయనున్నారు. మెదక్, నర్సాపూర్, రామాయంపేట, తూప్రాన్ మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో, ప్రతి మండలం నుంచి మూడు గ్రామాల్లో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు కళాయాత్ర మెదక్ జిల్లాలో ప్రారంభించడం జరిగిందని, ప్రజల జీవన విధానాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం అవలంబిస్తున్న కార్యక్రమాన్ని ప్రజలలో తీసుకువెళ్లడానికి నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. ఆర్టీసీ ఉచిత ప్రయాణం ద్వారా ఒక కోటి 62 లక్షల మంది మహిళలు బస్సులలో ఉచిత ప్రయాణం సౌకర్యం పొందగా, 53 కోట్ల 24 లక్షల రూపాయలు లబ్ధి చేకూరిందన్నారు. గృహ జ్యోతి కార్యక్రమం ద్వారా 200 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు మెదక్ జిల్లాలో ఇప్పటివరకు 01 లక్ష 25 వేల 737 మంది వినియోగదారులకు చేయడం జరిగింది. ఈ పథకం ద్వారా జిల్లాలో 31 కోట్ల 36 లక్షల సబ్సిడీ అందజేసింది. రైతు రుణమాఫీ, ఎంప్లాయిమెంట్ కార్డు, ఉపాధ్యాయుల పదోన్నతులు బదిలీలు, అమ్మ ఆదర్శ పాఠశాలల ద్వారా మరమ్మతులు చేయడం జరిగిందన్నారు. 4359 మహిళా స్వయం సహాయక సంఘాలకు సుమారు 354 కోట్ల రుణాలు మంజూరు చేయడం జరిగిందని, స్త్రీ నిధి ద్వారా 2024-25 ఆర్థిక సంవత్సరంలో 28 కోట్ల రూపాయల రుణం, మైక్రో ఎంటర్ప్రైజెస్ లను 51 కోట్ల 20 లక్షలు రూపాయల వ్యయంతో పూర్తి చేయబడినవి. రాజీవ్ ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఐదు లక్షల రూపాయలు ఉన్న, దానిని 10 లక్షల రూపాయలకు పెంచిందన్నారు. జిల్లాలో 13,393 పేదల చికిత్సలు పొందగలిగారని వివరించారు. ఇందుకుగాను 32 కోట్ల తొమ్మిది లక్షల రూపాయలు ఖర్చు చేయడం జరిగింది అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని చెప్పారు. మహిళలకు 500 రూపాయలు వంట గ్యాస్ సబ్సిడీ ద్వారా అందించడం జరిగిందని 01 లక్ష 22 వేల 672 మంది వినియోగదారులకు గాను ,02 లక్షల 53,000 గ్యాస్ సిలిండర్లు అందించి 07 కోట్ల 18 లక్షల సబ్సిడీ అందించడం జరిగిందన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి పాలనయంత్రాంగం నిరంతర కృషి చేస్తుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లాల సమగ్ర కుటుంబ సర్వే 1, లక్ష 50 వేల కుటుంబాలు సర్వే పూర్తయిందని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి కే రామచంద్ర రాజు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్టీసీ డిఎం సంబంధిత తెలంగాణ సాంస్కృతిక కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## హెడ్ కానిస్టేబుల్ కుటుంబ సభ్యులకు భద్రత ఎక్స్గ్రేషియా చెక్ అందజేత

- పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం
- పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్

**వారధి న్యూస్, గోదావరిఖని:** పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తూ కె. లక్ష్మీ నారాయణ (హెచ్‌సీ 1583) అనారోగ్యంతో మృతిచెందగా, ఆయన భార్య శంకరమ్మకు భద్రత ఎక్స్గ్రేషియా రూ. 8,00,000/- చెక్‌ను మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ తన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా సీపీ ఎం. శ్రీనివాస్, మరణించిన హెడ్ కానిస్టేబుల్ కుటుంబ పరిస్థితులను అడిగి తెలుసుకుని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పరిధిలో అందాల్సిన ఇతర ప్రయోజనాలను త్వరితగతిన అందజేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది కుటుంబ సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంలో పోలీస్ శాఖ ముందంజలో ఉంటుందని సీపీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ (అడ్మిన్) సి. రాజు, సూపరిండెంట్ సంధ్య, జూనియర్ అసిస్టెంట్ నజియా ఇరమ్ పాల్గొన్నారు.



## విద్యాభివృద్ధిలో మండలం ముందు ఉండాలి

- మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్
- పలు పాఠశాలలను పరిశీలించి సూచనలు

**వారధి న్యూస్, భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి:** చుంచుపల్లి మండలంలో గల చిట్టి రామవరం ప్రాథమిక పాఠశాల రైటర్ బస్తీ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ ఆకస్మికంగా సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి ఉపాధ్యాయులకు తగు సూచనలు ఇచ్చారు. మధ్యాహ్న భోజన తయారీ విధానాలను పరిశీలించి వంట వారికి సూచనలు సలహాలు ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమం కోసం సాధ్యమయ్యే రీతుల్లో సకల చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు.

త్వరలో పాఠశాలల వార్షిక పర్యవేక్షణలు సైతం నిర్వహిస్తామని తేదీ ముందే వెల్లడిస్తామని తెలిపారు. మండలం విద్యారంగంలో ముందుండేలా చర్యలు తీసుకునేటట్లు అందుకు తోడ్పాటు అందించాలని మండల విద్యాశాఖ అధికారి ప్రభు దయాల్ కోరారు.




## పోయిన ఫోన్లను అప్పగించిన ఎస్సై

**వారిధి న్యూస్,ఆత్మకూరు :** అమరచింత పట్టణంలో ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో ఇదివరకు వివిధ సందర్భాలలో పోగొట్టుకున్న 11 ఫోన్ లను బాధితులకు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిబ్రవరి నెల నుండి ఇప్పటివరకు పోయిన ఫోన్లకు 108 దరఖాస్తులు చేసుకున్నారని, వాటిలో 40 వరకు ఫోన్ బాధితులకు ఇవ్వడం జరిగిందని, ఈరోజు 11 ఫోన్లను ఇప్పుడు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు .వీటి విలువ 1,80,000గా పేర్కొన్నారు. ఎవరైనా ఫోన్ పోయినట్లయితే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా మీ సేవలో దరఖాస్తు చేసుకుని అట్టి దరఖాస్తులు పోలీస్ స్టేషన్లో ఇచ్చినట్లయితే, అట్టి వాటిని ట్రేస్ చేసి ఫోన్లను స్వాధీనం చేసుకుని అప్పజెప్తామని తెలిపారు. అదేవిధంగా వాహనదారులు హెల్మెట్ ధరించాలని, మైనర్లకు బైకులు ఇవ్వవద్దని, రోడ్డు నియమాలు పాటించాలని సూచించారు.

## బంజారా గిరిజన కుటుంబాలు తరతరాల నుంచి సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్



**వారధి న్యూస్ -ఆత్మకూరు :** గణపురం మండలము మామిడిమాడ శివారు మరియు షాపూరం శివారులలో కర్నె తాండ , వెనికి తాండ, మేడి భావితాండ, బక్కతాండ, ముందరితాండ, మిట్య తండాలకు చెందిన దాదాపుగా 400 కుటుంబాలకు పైబడి బంజారా గిరిజనలు తాతల తరాల నుంచి 463 ఎకరాల భూములు సాగు చేస్తున్నారు. సాగుదారులకు పట్టాలు ఇవ్వాలని చట్టం ఉన్నా, జాగిర్దారి వ్యవస్థ రద్దు అయిన తర్వాత కూడా వీరికి పట్టాలి ఇవ్వకుండా మరియు టెనెంట్ చట్టాలు ఉన్న, సీలింగ్ చట్టాలు వచ్చినా నాటి జాగిర్దారు యగు రాజా శ్యామ్ కరణ్ బహదూర్ మరియు రాజా మోహన్ కరన్ బహుదూర్ల పేర్లపై నేటికి భూములు పట్టా కాలములో ఇద్దరి పేర్లనే వందల ఎకరాల బ,ూావ ం ం ల ం నమోదయి ఉన్నవి. సాగుకాలంలో మాత్రమే బంజారా గిరిజన కుటుంబాల పేర్లు ఉన్నవి. తాత తరాలు మారిన పట్టాదారుని పేరు మార్చకుండా , సాగులో ఉన్న బంజారా గిరిజనులకు పట్టాదారు పాసు బుక్కులు ఇవ్వకుండా నేటికీ ప్రభుత్వ పథకాలకు ఈ సాగు దారులు నోచుకోవడం లేదు. కాబట్టి తక్షణమే జిల్లా రెవెన్యూ యంత్రాంగం స్పందించి సీసీఎల్ఏ నుంచి మరియు వనపర్తి జిల్లా కలెక్టర్ నుంచి వచ్చిన సిఫారసులను అమలుపరిచి పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వనపర్తి రెవెన్యూ డివిజన్ ఏవో గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు:ు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్. రాజు, ఎం ఆంజనేయులు మరియు ఉపాధ్యక్షులు ఎస్ అజయ్ మరియు సహాయ కార్యదర్శి ఆర్ దేవన్న లు పాల్గొన్నారు.



## పేద, బడుగు వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ

- పట్టణ కాంగ్రెస్ పార్టీ

**వారధి న్యూస్, పెబ్బేరు:** భారతరత్న, భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను పెబ్బేరు పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకొన్నారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా మాట్లడుతూ భారత దేశ మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ దేశం కోసం తమ ప్రాణాల సైతం ప్రజల కోసం త్యాగం చేశారని అన్నారు. పేద బడుగు వర్గాల ఆశాజ్యోతి ఇందిరాగాంధీ గాంధీ అన్నారు. ఇందిరా గాంధీ సేవలను వారు కొనియాడారు. కార్యక్రమంలో టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, వల్లపురెడ్డి రణధీర్ రెడ్డి, సుగూర్ మాజీ సర్పంచ్ రాజశేఖర్ గౌడ్, కో ఆప్షన్ సభ్యులు ఎండి ముస్తాక్, విజయసింహారెడ్డి, పాతపల్లి చంద్రశేఖర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు వెంకటరత్నం నాయుడు, ఎస్టి సెల్ రాజు నాయక్, వడ్డే అంజి, విజయ్ గౌడు, తిప్పాయిపల్లి ఎల్ల స్వామి నాయుడు గోవిందు, యు-ంవజన కాంగ్రెస్ నాయకులు పి అనిల్, నరేష్ గంధం అంజి, జనుంపల్లి సాయి రెడ్డి, పాలెం జగదీశ్వర్ రెడ్డి, పబ్బ విజయ వర్ధన్ గౌడ్, కొత్తూరు శ్రీనివాస్ రెడ్డి, కోళ్ల భరత్, టి శివ, దేవన్న గౌడ్, శాఖపురం ఈశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మిక సంఘాలపై
# ఆంక్షలు ఎత్తివేయాలి
## సీఐటీయు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం

**వారధి న్యూస్, కొల్లాపూర్ :** ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న ఆంక్షలను ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని సీఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొల్లాపూర్ మండల కేంద్రంలో మంగళవారం ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ డిపో ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దశరథం నాయక్ , ఎస్ డబ్ల్యూ ఎఫ్ డిపో కార్యదర్శి మదిలేటి మాట్లాడుతూ.... 2019 డిసెంబర్ నెల నుండి ఆర్టీసీ కార్మిక సంఘాలపై విధిస్తున్న అంశాలను ఎత్తివేయాలని తక్షణమే గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని సామాజిక భద్రత పథకాలైన పిఎఫ్ .ఎస్ ఆర్ బి ఎస్ . ఎస్ బి టి ట్రస్టులకు కార్మిక సంఘాల ప్రతినిధుల భాగస్వామ్యంతో బోర్డు ఆఫ్ ట్రస్టీలను నియమించాలని ప్రజాతంత్ర హక్కులు పునరుద్ధరించాలని ఆర్టీసీ నిర్వహణలో కార్మిక సంఘాలకు భాగస్వామ్యం కల్పించాలని, క్రెడిట్ కో ఆపరేటివ్ సొసైటీకి ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికులు ఐక్యతను విచ్ఛిన్నం చేయడానికి అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఆర్ టి సి కార్మికోద్యమంపై ఆంక్షలు విధించిందని కార్మికుల నుండి ప్రశ్నే రాకుండా చేయడం ద్వారా ఆర్టీసీని తమ ఇష్టరాజ్యంగా నడపడం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం చేసిందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్న అధికారులు డిపో మేనేజరు నుండి పై అధికారి వరకు తమ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నారని, పనిగంటలు పని వేళలు పనిభారాలు విపరీతంగా పెంచారు వారంలో ఆరు రోజుల పాటు సింగిల్ క్రూ డ్యూటీలు చేయిస్తున్నారు. సిబ్బంది సరిపోను లేరని ఆఫ్ క్యాన్సిల్ డబుల్ డ్యూటీ చేయాలని ఒత్తిడి చేయడమే కాక డ్యూటీ అయిపోయిన తర్వాత కూడా మరో ట్రిప్ వేయమని ఒత్తిడి చేస్తున్నారని వారు అవేదన వ్యక్తం చేశారు. 2017 వేతన పెంపుదల కూడా ఏకపక్షంగానే ప్రకటన చేసి ఎరియర్స్ ను రిటైర్మెంట్ సమయంలో చెల్లిస్తామని ప్రకటించి కార్మికులకు అన్యాయం చేశారని అన్నారు. కార్యక్రమంలో మధుసూదన్, అంబయ్య, వెంకటేశ్వర్లు ,రామయ్య ,శ్రీను ,నాగరాజు, అంజి గౌడ్, బాలకృష్ణ, సుధాకర్ పాల్గొన్నారు.

# విద్యార్థుల పెండింగ్ బకాయిలను
# వెంటనే చెల్లించండి
## ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ డిమాండ్

**వారధి న్యూస్, షాద్ నగర్:** తెలంగాణ రాష్ట్రంలో ఫీజు రియంబర్స్‌మెంట్ మరియు స్కాలర్షిప్ బకాయిల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతోందని ఏఐఎస్ఎఫ్ షాద్ నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు.విద్యార్థులు ఫీజు చెల్లించకపోవడంతో తమ సర్టిఫికెట్లను పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటుండగా, కళాశాల యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయి.కొందరు విద్యార్థులు ఉన్నత విద్యకు వెళ్లలేక ఆర్థిక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. ప్రైవేట్ కళాశాలలు సిబ్బందికి జీతాలు ఇవ్వలేక కళాశాలలు ఆర్థిక సంక్షోభనికి గురవుతున్నాయి. భవన కిరాయిలు, నిర్వహణ ఖర్చులు పూడ్చుకోలేక సదుపాయాలు తగ్గిస్తున్నాయి.మంచి విద్యా ప్రమాణాలు తగ్గిపోవడమే కాక, విద్యార్థుల నైపుణ్యాల అభివృద్ధి కూడా క్రమంగా తగ్గుతుంది.ప్రభుత్వం ఈ సమస్యను త్వరగా పరిష్కరించకపోతే, విద్యార్థుల భవిష్యత్తు మరియు విద్యా వ్యవస్థ మీద దీర్ఘకాలిక ప్రభావాలు పడే అవకాశం ఉందని నిష్పక్షపాతంగా ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేసి సమస్యను పరిష్కరించాలి.దసరా తరువాత డిగ్రీ కళాశా లలు నాలుగు రోజులు బంద్ చేసినా, ప్రభుత్వం వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేకపోవడంతో విద్యార్థులు, కళాశాల యాజమాన్యాల్లో తీవ్ర అసంతృప్తి రేకెత్తిస్తున్నాయి. దీంతో రేపటి నుండి మళ్ళీ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు బంద్ నిర్వహిస్తామని పరీక్షలు బహిష్కరిస్తామని ప్రకటించడంతో దీని ప్రభావం విద్యార్థుల విద్యాసంవత్సర భవిష్యత్తుపై పడుతుండన్నారు. ఓవైపు అనేక సెలవులు వల్ల ఇప్పుడిప్పుడే అకాడమిక తరగతులు సక్రమంగా జరుగుతూ కొన్ని యూనివర్సిటీల్లో సెమిస్టర్ పరీక్షల నిర్వహణ ఒకటి రెండు రోజుల్లో జరుగనున్నాయన్నారు. కొన్ని యూనివర్సిటీలో పరీక్ష ఫీజుల తేదీలు వచ్చాయని ఇప్పుడు బంద్ చేస్తే విద్యార్థులు చాలా నష్టపోతారని, ప్రభుత్వం ఫీజుబకాయిల పట్ల మొండి నిర్లక్ష్యాన్ని వీడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ఆనాడు ప్రతిపక్ష హోదాలో ఉన్నప్పుడు తాము అధికారంలోకి రాగానే ఫీజు బకాయిలను విడుదల చేస్తామని అన్నారు. నేడు అధికారంలోకి వచ్చి 11 నెలలు కావస్తున్న కూడా పెండింగ్ ఫీజు బకాయిలను ఇవ్వకపోవడం సీఎం వద్ద విద్యాశాఖ ఉన్న కూడా ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇన్చార్జ్ ఆకాష్ నాయక్ అన్నారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల చదువులను వారి భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని డిగ్రీ కళాశాలల వారితో చర్చించి పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్. స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆకాష్ నాయక్ అన్నారు. ఈ సమస్యను వేగంగా పరిష్కరించకపోతే, ఇది విద్యార్థుల భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రతికూల ప్రభావం చూపుతోందని ,ఇది సమాజంలో పెద్ద సమస్యగా మారకముందే ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని డిమాండ్ చేశారు.

# వామ్మో.. కూరగాయలు!

- రానున్న వేసవిలో ధరలకు మరింత రెక్కలు...
- ఏ కూరగాయ కొనాలన్న కిలో రూ. 80 =100



**వారధి న్యూస్: మెదక్ బ్యూరో :** మార్కెట్లో కూరగాయల ధరలు రోజురోజుకు పెరుగుతుండడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు జనవరి నెలలోనే కూరగాయలు ధరలు ఇలా ఉంటే రానున్న వేసవిలో ధరలు ఏ స్థాయిలో పెరుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు వర్షాకాలంలో నిలకడగా ఉన్న కూరగాయల ధరలు ఈనెల ప్రారంభంలోనే ఒకేసారి బగ్గుమంటున్నాయి ధరలు ఈ స్థాయిలో పెరిగితే ఇక నెలలో ధరలు ఆకాశాన్ని అంటుతాయని మార్కెట్ వర్గాల అంచనా టమాట దరతప్ప అన్ని రకాల కూరగాయల ధరలు రైతు బజార్లతో పాటు బహిరంగ మార్కెట్లలో కిలో రూ. 80=100 దాటాయి మార్కెటింగ్ శాఖ అధికారులు కూరగాయల ధరలను నియంత్రించడానికి ఎన్ని చర్యలు తీసుకున్న ధరలు మాత్రం రోజురోజుకూ పెరుగుతూనే ఉన్నాయని వినియోగదారులు చెబుతున్నారు నగర శివారు జిల్లా అయినా మెదక్ జిల్లా వికారాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ రైతులు కూరగాయలు పండించడంతో ఎక్కడ దిగుమతి అయ్యాయి దీంతో కూరగాయల ధరలు నవంబర్ డిసెంబర్ వరకు ధరలు తక్కువగా ఉన్నాయి అదేవిధంగా ఇతర రాష్ట్రాల నుంచి కూడా కూరగాయల దిగుమతులు ఎక్కువగా ఉండడంతో ధరలు ఎక్కువగా పెరగలేదు డిసెంబర్ కంటే ముందు వరకు కూరగాయల ధరలు కిలో రూ. 50 నుంచి రూ. 80 వరకు రైతు బజార్లో ధరలు ఉన్నాయి కూరగాయలు ఎక్కువగా దిగుబడైతే వాటిని సీజన్లో ధరలు నిలకడగా ఉంచడానికి ఉద్యాన శాఖ వద్ద ఎలాంటి ప్రత్యవసారం మార్కెటింగ్ శాఖ ద్వారా కూరగాయలను ఆక్సిజన్లో మార్కెటింగ్ శాఖ ద్వారా కాకుండా ఏజెంట్లు రాష్ట్రంలో నుంచి అందుబాటులో లేని కూరగాయల ఇతర రాష్ట్రాల నుంచి దిగుమతులు చేస్తారు ఏజెంట్లు నిర్ధారించిన ధరల్లోనే ఆక్సిజన్ లో కూరగాయలు అందుబాటులో ఉంటాయి.

కూరగాయల ధరలు బహిరంగ మార్కెట్లో..

టమాట కిలో రూ. 30. వంకాయ రూ. 80. బెండ రూ. 100. పచ్చిమిర్చి రూ. 80. కాకరకాయ రూ. 80. బీరకాయ రూ. 100. క్యాలీఫ్లవర్ రూ. 80. క్యాబేజీ రూ. 80. క్యారెట్ రూ. 80. దొండకాయ రూ. 90. ఆలుగడ్డ రూ. 65. గోకర రూ. 80. దోస రూ. 80. సొరకాయ రూ. 80. పొట్లకాయ రూ. 40. చిక్కుడు రూ. 120. ఆర్వి రూ. 80. చిలుకూరు దుంప రూ. 80. బీట్రూట్ రూ. 60. కీర రూ. 60.బీన్స్ రూ. 100. క్యాప్సికం రూ. 40 ఉన్నాయి

# పెండింగ్ పనులపై అటవీశాఖ అధికారులతో
# ఎంపీ, ఎమ్మెల్యేల ప్రత్యేక భేటీ
## సానుకూలంగా స్పందించిన అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డోబ్రియల్

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి నియోజకవర్గ పరిధిలో పెండింగ్లో ఉన్న పలు అభివృద్ధి పనుల అనుమతులపై మంగళవారం ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి సంబంధిత అటవీశాఖ అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో గతంలో చేపట్టిన పనులకు సంబంధించి అనేక సమస్యలను చర్చించారు. అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డోబ్రియల్ సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారు.

**ప్రధానంగా అంశాలు:**

1. బైపాస్ రోడ్డు అనుసంధాన పనులు: వనపర్తి నుండి రాజపేట తాండ వరకు కొత్తకోట-ఆత్మకూరు రోడ్డుకు అనుసంధానం. వనపర్తి పాలకేంద్రం నుండి అంజనగిరి వరకు బైపాస్ రోడ్డు కొల్లాపూర్ రోడ్డుకు అనుసంధానం. ఈ పనుల కోసం సర్వే నెంబర్లు 55, 56 నుంచి 17.139 హెక్టార్ల భూమి కేటాయింపుపై చర్చ.
2. స్పోర్ట్స్ స్కూల్ స్థాపన: సర్వే నెంబర్ 86లో 12 ఎకరాలు 8 గుంటలు, సర్వే నెంబర్ 25లో 12 గుంటల భూమి సేకరణ.
3. రోడ్డు మరియు ఇతర ప్రాజెక్టులు: అంజనగిరి తాండకు బీటీ రోడ్డు కోసం సర్వే నెంబర్ 6లో 0.69 హెక్టార్ల భూమి. చెరువు ముందరి తాండా నుండి పెద్ద తాండా, బుద్యా నాయక్ తాండా వరకు సర్వే నెంబర్ 455లో 0.87 హెక్టార్ల భూమి. కాన్ చెరువు కెనాల్ కోసం సర్వే నెంబర్ 45లో 2.13 గుంటల భూమి కేటాయింపు (500 మీటర్ల పొడవు కెనాల్).
4. స్మశాన వాటిక మరియు హాకీ స్టేడియం: శ్రీనివాసపురం స్మశాన వాటిక కోసం సర్వే నెంబర్ 55లో 1 ఎకరం భూమి సేకరణ. హాకీ స్టేడియం నిర్మాణం కోసం సర్వే నెంబర్ 56లో ఐదు ఎకరాల భూమి కేటాయింపు.

ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి : ఈ అభివృద్ధి పనులకుగాను అనుమతులు త్వరలోనే పూర్తిస్థాయిలో అందుతాయని, అనుమతులు లభించిన వెంటనే పనులు ప్రారంభమవుతాయని వారు తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న వనపర్తి అటవీశాఖ జిల్లా అధికారి రామాంజనేయులు తదితర అధికారులు సమస్యలపై చర్చించారు.

ఈ సమావేశంలో అటవీశాఖ, మున్సిపల్, పంచాయతీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షనర్ల కు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**వారధి న్యూస్, మహబూబ్ నగర్:** పెన్షనర్ల అపరిష్కృత సమస్యల సాధన కోసం ప్రభుత్వ వైఖరికి నిరసనగా తెలంగాణ ఆల్ పే న్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ దశలవారి పోరాటాల పిలుపు మేరకు జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కి మెమోరాండమ్ సమర్పించారు.ఈ మెమొరాండంలో ఎన్నికల సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలు 11 నెలలు గడుస్తున్నా మొదటి తారీఖున జీతాలు తప్ప మిగతావి పట్టించుకోవడం లేదని, దసరాకు,దీపావళి పండుగల సందర్భంగా 3 డి ఏ లు వస్తాయని,కనాసం రెండైనా వస్తాయని ఆశించిన పెన్షనర్లకు ఒక్క డి ఎ ప్రకటన రావడం, అది కూడా 17 వాయిదాల చెల్లిస్తామని పేర్కొనడం తో తీవ్ర వేదనకు గురయ్యారనీ, ప్పెన్షనర్లకు హెల్త్ కార్డ్ అన్ని కార్పొరేట్ ఆస్పత్రులలో అమలు చేయా లనీ, ప్రభుత్వం త్వరగా పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని 1జూలై2023 నుండి అమలు చేయాలని, ఈ కుబేర్ లో పేరుకుపోయిన అన్ని రకాల పెండింగ్ బిల్లులను చెల్లించాలని,కమ్యూటేషన్ వాల్యూ నీ 15సం,,లకు కాకుండా12 సం.ల కే కుదించాలనీ డిమాండ్ చేసా రు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కె.రామదాసు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి.నరసింహ, జిల్లా నాయ కులు ఎన్.కిష్టయ్య, జి.రాములు, బి.హన్మంతు, టీ.ఈశ్వరయ్య గౌడ్, కె.రాములు, ఇ.కె.నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఇందిరా గాంధీ జయంతి
## వనపర్తి పట్టణంలో ఇందిరా గాంధీ విగ్రహానికి నివాళులు

**వారధి న్యూస్, వనపర్తి:** వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల విజయ్ చందర్ ఆధ్వర్యంలో భారతదేశ మొదటి మహిళా ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, కౌన్సిలర్ బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. వనపర్తి పట్టణంలోని ఇందిరా కాలనీలో ఉన్న ఇందిరా గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఇందిరా పార్క్ వద్ద ఇందిరా గాంధీ విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పట్టణ అధ్యక్షుడు చీర్ల విజయ్ చందర్ మాట్లాడుతూ: ఇందిరా గాంధీ భారతదేశానికి మొట్టమొదటి మహిళా ప్రధానమంత్రిగా పనిచేసి, దేశ అభివృద్ధికి అపారమైన సేవలందించారన్నారు. గరీబ్ హటావో నినాదంతో పేదల అభ్యున్నతికి పునాది వేసిన ఇందిరా గాంధీని ఉక్కు మహిళగా పిలుస్తారని అన్నారు. ఆమె నాయకత్వం ద్వారా



దేశం రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో ప్రగతిని సాధించిందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు సత్యమ్మ, శరవంద చంద్రకళ, ఎల్ఐసి కృష్ణ భాష, జంపన్న, మధు గౌడ్, నందిమల్ల చంద్రమౌళి, ద్యారపోగు వెంకటేష్, బొంబాయి మన్నెంకొండ, ఖాజా సలావుద్దీన్, పానుగంటి రంజిత్, గంధం మహేష్, ఈరపోగు శ్రీనివాసులు, యువజన కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ గౌడ్, మహిళా నాయకులు కోటమ్మ, దస్తమ్మ, గోవిందమ్మ తదితరులు పాల్గొన్నారు.

# విశాఖలో లా స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారం

**అమరావతి, నవంబర్ 19 :** కామాంధులు రెచ్చిపోతున్నారు. తప్పులు చేయవద్దని పోలీసులు వార్నింగ్ ఇచ్చినా పట్టించుకోలేదు. లేటెస్ట్‌గా న్యాయ విద్య స్టూడెంట్‌పై సామూహిక అత్యాచారానికి పాల్పడ్డారు నలుగురు యువకులు. ఈ ఘటనపై బాధితురాలు రెండో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. అత్యాచారం సమయంలో బాధితురాలిని నగ్నంగా వీడియోలు తీసి బెదిరించారు. ఆలస్యంగా ఈ ఘటన వెలుగులోకి వచ్చింది. నిందితుల్లో ఒకరు బాధితురాలితో రెండు నెలల నుంచి పరిచయం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం ఘటనపై విచారణ జరుగుతోందన్నారు. పోలీసుల విచారణలో ఇంకెన్ని విషయాలు వెలుగులోకి వస్తాయో చూడాలి. దీనికి సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.

# పనుల వేగవంతంపై అధికారులతో సమీక్ష
## జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అర్అర్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాలమూరు రంగా రెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ అర్ఆర్ పనులు సమీక్షించారు. అర్ఆర్ అవార్డ్ రెవెన్యూ అధికారులు పూర్తి చేయాలని అన్నారు.ఇంజనీరింగ్ అధికారులు అంతర్గత రోడ్లు, కమ్యూనిటీ భవనాలు,మిషన్ భగీరథ పనులు వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు,స్పెషల్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు



# చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి
## సిఐ శివశంకర్

**వారధి న్యూస్, మహబూబ్ నగర్ :** చెక్ పోస్టుల వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలనీ నారాయణపేట సిఐ శివశంకర్ ఆదేశించారు. మంగళవారం నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్టను సిఐ శివశంకర్ ఎస్సై వెంకటేశ్వర్లు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు.ఖరీఫ్ కొనుగోలులో వరి ధాన్యాన్ని కర్ణాటక రాష్ట్రం నుండి తెలంగాణ రాష్ట్రానికి, నారాయణపేట జిల్లాలోకి రాకుండా నివారించేందుకు నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని జలాల్పూర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లా కేంద్రానికి వరి ధాన్యం రాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. చెక్పోస్టు దగ్గరే ఉండి పోలీస్ అధికారులు, సిబ్బంది, రెవెన్యూ అధికారి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చెక్పోస్ట్ వద్ద ప్రతి వాహనా నీ క్షుణ్ణంగా తనిఖీ చేయాలని వాహనాలకు సంబంధించిన నెంబర్లను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. చెక్ పోస్ట్ దగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. 24l7 డ్యూటీలో ఉండే పోలీస్ అధికారులు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్లు, పోలీసులు, రెవెన్యూ అధికారి, తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నాం

- తండాల అనుసంధానం కోసం లింక్ రోడ్లకు అధిక ప్రాధాన్యత
- జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి అనసూయ సీతక్క
- అత్యంత నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్లు పనులు పూర్తి చేయాలి
- రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి ‿ స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క



**వారధి న్యూస్ ములుగు ప్రతినిధి :** ప్రతి గ్రామానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేస్తున్నామని, మారుమూల ప్రాంతాల లోని చిన్న చిన్న తండల అనుసంధానం కోసం లింకు రోడ్లకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. మంగళవారం ములుగు మండలంలో రెండు కోట్ల ఇరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న జాకరం నుండి ఇంచేర్వుపల్లి బీటీ రోడ్డు,80 లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న వెంకటేశ్వర్ల పల్లె నుండి మాడా లక్ష్మారెడ్డిపల్లె బీటీ రోడ్డు,80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి ఏసునగర్ బీటీ రోడ్డు,ఒక కోటి యిరవై లక్షల రూపాయల నిధులతో నిర్మిస్తున్న ఆర్ అండ్ బి రోడ్ నుంచి దేవనగర్ వయ యపలగడ్డ్ బీటీ రోడ్డు లను మంత్రి అనసూయ సీతక్క , జిల్లా గ్రంధాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, లతో కలిసి నూతనంగా ఏర్పాటు చేసే రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనసూయ సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా 12 వేల కోట్ల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం లింకు రోడ్లపై అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి స్త్రీ -శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. నూతనంగా చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులనునాణ్యతతో పూర్తి చేయాలని, నాసిరకంగా పనులు చేసే కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి ఒక్కరూ రోడ్లకు ఇరువైపులా చెట్లను నాటాలని, చెట్ల తోనే మానవ మనుగడ ముడిపడి ఉందని అన్నారు. మల్లంపల్లిలోని ఉ మర్ ఖాన్ కు చెందిన భూములను గుర్తించి పేదలకు పంపిణీ చేస్తామని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలనుఅమలు చేస్తున్నామని, రానున్న రోజులలో మిగిలిపోయిన హామీలనుఅమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నదని, రైతు పండించిన ప్రతి గింజలు కొనడమే కాకుండా రైతు భరోసా అమలు చేస్తామని సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ యస్ ఇ అజయ్ కుమార్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. అంతకుముందు జాతీయ రహదారి డివైడర్ మధ్యలో ఎవెన్యు ప్లాంటేషన్ మొక్కలను మంత్రి అనసూయ సీతక్క, ములుగు జిల్లా గ్రంథాలయ ఛైర్మెన్ బానోత్ రవి చందర్ కలెక్టర్ దివాకర్ టీఎస్ తో కలిసి నాటి నీరు పోశారు.ఈ జిల్లా పంచాయతీ అధికారి దేవరాజ్ , జిల్లా సంక్షేమ అధికారి శిరీష ములుగు ఎంపిడిఓ రామకృష్ణ పాల్గొన్నారు.



## పెండింగ్ ఉన్న మున్సిపల్ కార్మికుల ఏరియల్స్ వెంటనే ఇవ్వాలి

**వారిధి న్యూస్ ఆత్మకూరు :** వనపర్తి జిల్లా అమరచింత మున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియల్స్ వెంటనే విడుదల చేయాలిని డిమాండ్ చేస్తున్నాం.హొమున్సిపల్ కార్మికుల సమావేశం మున్సిపల్ కార్యాలయం నందుహొ యూనియన్ అధ్యక్షుడు ప్రేమ్ కుమార్ అధ్యక్షతన ప్రారంభమైనాది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షులు. ప్రభాకర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల కు వేతనాలు పెంచుతూ జీవో జారి చేయడం జరిగింది. ఈ జీవో ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మున్సిపల్ కార్మికులకు 9 నెలల ఏరియల్స్ ఇవ్వాలి, అమరచింత మున్సిపల్ కార్మికులకు మాత్రమూ ఒక నెల ఏరియల్స్ ఇచ్చి 8నెలల ఏరియల్స్ ఇవ్వలేదు, అధికారులు వెంటనే స్పందించి విడుదల చేయాలిని కోరుచున్నాము. గత ప్రభుత్వం కార్మికులను పాటించుకోలే, ఈ కాంగ్రేస్ ప్రభుత్వం అయినా ఏరియల్స్ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారిని కోరుచున్నాము, కార్మికుల

కష్టానికి తాగా వేతనము ఇవ్వడం లేదని తెలిపారు. కనీస వేతనాలు అమలు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కార్మికులు హరికృష్ణ, సునీల్, రాజశేఖర్, చిన్న, తిపన్న,రవీందర్, మహేందర్, శ్రీను, అజెందర్, ఖత్తల్, రాము తదితరులు పాల్గొన్నారు.



## ధ్యాన మహాయాగం జయప్రదం చేయండి

**వారధి న్యూస్‌బి ఆత్మకూర్ :** కడ్తాల్ లోని మహేశ్వర మహా పిరమిడ్ ధ్యానశక్తి మహా క్షేత్రంలో డిసెంబర్ 21 నుండి 31 వరకు జరిగే బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ధ్యాన మహా యాగానికి అందరికీ ఆత్మీయ ఆహ్వానం పలుకుతూ మహేశ్వర మహా పిరమిడ్ ట్రస్టు సభ్యులు దామోదర రెడ్డి కోరారు. ఆత్మకూరు పట్టణంలోని ఆత్మసాయి పిరమిడ్ ధ్యాన మందిరంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ధ్యానం యొక్క అవశ్యకతను తెలియజేస్తూ ధ్యానం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం, మనశ్శాంతి తద్వారా జీవితంలో ఆనందం ఉంటుందని తెలియజేశారు. అందరూ పత్రీజీ ధ్యాన మహా యాగానికి రావాలని అందరిని ఆహ్వానించడం జరిగింది. పత్రీజీ ధ్యాన మహా యాగానికి ప్రపంచం నలుమూలల నుండి ఆధ్యాత్మిక గురువులు, లక్షలాదిమంది ధ్యానులు మొదలు ఇద్దరు రాజకీయ ప్రముఖులు కూడాను పాల్గొంటారు. కావున ఇట్టి కార్యక్రమంలో సంగీత ధ్యానం ఆధ్యాత్మిక గురువుల ప్రవచనాలు, సంస్కృతిక కార్యక్రమాలు, లక్షలాదిమందికి ఉచిత అన్నదానం తదుపరి కార్యక్రమాలు ఉంటాయి. ఈ సమావేశంలో. రజనీకాంత్ కల్వాల శివరామయ్య, రాజు, గోపాల్, ప్రమీల, రాజు వర్ధన్ రెడ్డి, పల్లవి వెంకటేష్ అమరచింత, ఆత్మకూరు ప పట్టణాలకు చెందిన ధ్యానాభిలాషులు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించడం అవసరం

- వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి, వారధి న్యూస్:** మంగళవారం మెన్స్ డే సందర్భంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ప్రేమ్ టైలర్ నానమోని మన్యం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెల్మెట్ అవగాహన కార్యక్రమానికి వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా, రెండు జతల బట్టలు కుట్టించుకున్న వారికి ఉచిత హెల్మెట్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ప్రతి వాహనదారుడూ హెల్మెట్ ధరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రమాదాల నుండి ప్రాణాలతో బయటపడటానికి హెల్మెట్ కీలకమని, చాలా సందర్భాలలో ఇది ప్రాణాలు కాపాడగలదని ఆయన వివరించారు. వాహన వేగం నియంత్రణతో పాటు రక్షణ పద్ధతుల పాటించడం కూడా అత్యంత అవసరమని చెప్పారు. ప్రేమ్ టైలర్ మన్యం తన సామాజిక బాధ్యతగా హెల్మెట్ అవగాహన కార్యక్రమాన్ని చేపట్టి, ప్రజల ప్రాణ రక్షణ కోసం కృషి చేయడం అభినందనీయమని ఎస్పీ కొనియాడారు. అలాగే, మన్యం కూతురు కావేరి బీటెక్ చదువుతో పాటు తన హస్తకళా నైపుణ్యంతో ఎస్పీ చిత్రపటాన్ని పెన్సిల్ డ్రాయింగ్ రూపంలో బహుమతిగా అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో వనపర్తి డీఎస్పీ వెంకటేశ్వరరావు, సీఐ కృష్ణ, ఎస్సై హరిప్రసాద్, రూరల్ ఎస్సై జలేందర్ రెడ్డి, ట్రాఫిక్ ఏఎస్సై నిరంజన్, సఖి సెంటర్ నిర్వాహకురాలు కవిత, పాత్రికేయులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## అర్జీ టు జిఎం బండి వెంకటయ్యకు ఘన సన్మానం

**వారధి న్యూస్, పెద్దపల్లి :** సింగరేణి కార్పొరేట్ కార్యాలయం నుండి ఇటీవలే అర్జీ టు జనరల్ మేనేజర్ గా బదిలీపై వచ్చిన బండి వెంకటయ్యను ఎనిమిదవ కాలనీ మాల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిఎం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. పదవి బాధ్యతలు చేపట్టిన వెంకటయ్య గతంలో ఆర్జి 2 పరిధిలోని ఓసిబి 3 ప్రాజెక్టులో మేనేజర్ గా ప్రాజెక్ట్ ఆఫీసర్గా పని చేసిన సమయంలో నష్టాల్లో ఉన్న ఓసి త్రీ ప్రాజెక్టును తనకంటూ ఒక ప్రత్యేక శైలిలో నష్టాలను పూడ్చి, లాభాల బాటలకు తీసుకువచ్చిన వెంకటయ్యను యాజమాన్యం గుర్తించి ,ఎస్ఓటు జిఎం గా పదోన్నతి కల్పించి బదిలీ చేయడం జరిగింది. ఆ తరువాత వెంకట యొక్క సేవలు ఆర్జీటుకు ఎంతో అవసరమని భావించిన సింగరేణి యాజమాన్యం ఆర్జీ టు జనరల్ మేనేజర్ గా బదిలీ చేయడం జరిగింది. బదిలీపై వచ్చిన వెంకటయ్యను ఆర్జీటు పరిధిలోని కార్మికుడి నుండి ఉన్నతాధికారుల వరకు ఎంతో సంబరపడి మళ్లీ మా సారు మాకు జిఎం గా వచ్చారు ఇక మాకు ఎలాంటి బాధలు ఉండవు అంటూ సంతోషంగా సార్ను కలవడానికి వస్తున్న తీరు ఒక జాతరను మరిపిస్తుంది అలాగే వెంకటయ్య కూడా ఇక్కడికి వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ ను, జాయింట్ కలెక్టర్ ను,

ఏసీపీ గోదావరిఖని, అలాగే రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ ను మర్యాదపూర్వకంగా కలిసి సహకరించాలని కోరడం పట్ల కార్మికులంతా కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు. కార్మిక సంఘ నాయకులు కూడా జిఎం కలిశారు ఇక మాకు ఏమీ పని ఉండదనే ధీమాను కూడా వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం జరిగిన మాల మహానాడు ఘన సన్మాన కార్యక్రమం జిఎంతోపాటుగా ఎస్ ఓ టు జి ఎం రాముడు, సింగరేణి ఫారెస్ట్ అధికారి అనిల్, డీజీఎం పర్సనల్ అనిల్ కుమార్ ను సంఘం అధ్యక్షులు మేదరి నర్సింగరావు, కార్యదర్శి కోరం సురేష్ నాయకత్వంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మద్దెల సుందర్, చెలిమల శ్రీనివాస్, కొండ సురేష్, గోశిక అశోక్ ,మ్యాజిక్ రాజా, జంజర్ల రమేష్, బేతి చంద్రయ్య, సంపత్, తదితరులతో పాటు కుల బాంధవులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పైసలిచ్చినోళ్లకే...ప్రాన్ నెంబర్లు

- జిల్లా ట్రెజరీ ఆఫీస్ లో దర్జాగా వసూళ్లు
- కొత్త టీచర్లకు చుక్కలు చూయిస్తున్న అధికారులు

వారధి న్యూస్, వనపర్తి : వనపర్తి జిల్లాలో కొత్త టీచర్లకు జిల్లా ట్రెజరీ అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. తమ జీతాలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు ట్రెజరీ ఐడీ తో పాటు ప్రాన్ నెంబర్ తప్పనిసరిగా కావాలని చెప్పడంతో ఇటీవల ఉ ద్యోగాలు సాధించిన కొత్త టీచర్లు జిల్లా ట్రెజరీ ఆఫీస్ కు బారుల తీరుతున్నారు. జిల్లా ట్రెజరీ అధికారులు కెటాయించే ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్ల ఆధారంగానే కొత్త టీచర్ల జీతాల బిల్లులు చేయాల్సి ఉ ంది. దీంతో ఇదే అదునుగా జిల్లా ట్రెజరీ కార్యాలయం అధికారులు వసూళ్ల పర్వానికి తెరలేపారు. వారి పని కావాలంటే తప్పకుండా రూ.500 ఇవ్వాల్సిందేనని దర్జాగా వసూళ్లకు పాల్పడుతున్నారు. ఎవరైతే రూ.500 ఇచ్చారో వారికి మాత్రం ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు కెటాయించి డబ్బులు ఇవ్వని వారి టీచర్లకు ఇంకా సమయం పడుతుందంటూ కార్యాలయం చుట్టూ తిప్పించుకుంటున్నారు. వనపర్తి జిల్లాలో వనపర్తి, ఆత్మకూరు లో ట్రెజరీ కార్యాలయాలు ఉండగా రెండు చోట్ల అధికారులు వసూళ్లకు పాల్పడుతుండడం గమనార్హం.

### నెలరోజులైనా జీతాలు రాలే...

డీఎస్సీ ద్వారా ఎంపికైన కొత్త టీచర్లకు గత నెల పదో తేదిన సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా డీఎస్సీ నియామక పత్రాలను అధికారులు అందజేశారు. ఆ తర్వాత జిల్లాల వారిగా ఆయా డీఈఓ లు స్కూళ్లను కెటాయిస్తూ అక్టోబర్ 16న జాయినింగ్ ఆర్డర్లు అందజేశారు. జాయినింగ్ ఆర్డర్లు అందుకున్న కొత్త టీచర్లు వారికి కెటాయించిన స్కూళ్లల్లో డ్యూటీలు చేస్తున్నా ఇప్పటి వరకు జీతాలు మాత్రం రాలేదు. జీతాలు రావాలంటే తప్పనిసరిగా జిల్లా ట్రెజరీ కార్యాలయం నుంచి ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు తీసుకురావాల్సి ఉ ంటుంది. కాని వనపర్తి జిల్లా ట్రెజరీ అధికారులు మాత్రం కొత్త టీచర్లకు వాటిని కెటాయించేందుకు జాప్యం చేస్తున్నారు. దీంతో పాటు కనీసం ఈ నెలలో అయినా జీతాలు రావాలంటే ఈ నెల 25 లోగా ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు తప్పనిసరిగా తీసుకొని ఆయా మండలాల నుంచి జీతాల బిల్లులను ట్రెజరీ కార్యాలయానికి పంపించాలి. ఈ నెల 25 లోగా జీతాల బిల్లులు పంపకుంటే మళ్లీ తర్వాతి నెలలోనే జీతాల బిల్లులు చేయాల్సి ఉంటుంది. దీంతో వనపర్తి, ఆత్మకూరు జిల్లాల ట్రెజరీ అధికారులు కొత్త టీచర్లకు ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు కెటాయిం చకుండా జాప్యం చేస్తున్నారు. దీంతో తప్పని పరిస్థితుల్లో కొందరు కొత్త టీచర్లు వారు డిమాండ్ చేస్తున్నట్లు రూ.500 ఇచ్చి తమ పని చేయించుకుంటున్నారు. డబ్బులు ఇవ్వని టీచర్లకు ఇంకా సమయం పడుతుందంటూ తమ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటూ మానసికంగా ఆందోళనకు గురిచేస్తున్నారు.

### నా దృష్టికి రాలేదు

కొత్త టీచర్లకు ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు మా శాఖ ఆధ్వర్యంలోనే కెటాయిస్తున్నాం. వీటి కోసం మా కార్యాలయం సిబ్బంది డబ్బులు వసూలు చేస్తున్నట్లు నా దృష్టికి రాలేదు. సిబ్బంది తో మాట్లాడి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొత్త టీచర్లకు ట్రెజరీ ఐడీ, ప్రాన్ నెంబర్లు కెటాయిస్తాం. కొత్త టీచర్ల జీతాల విషయంలోనూ వారికి సీఎం చేతుల మీదుగా ఆర్డర్లు తీసుకున్నప్పటి నుంచా, లేదా డీఈఓ లు ఇచ్చిన జాయినింగ్ ఆర్డర్ల తేదీ ల నుంచా అనేది క్లారిటీ ఇంకా రాలేదు. ఉ న్నతాధికారుల ఆదేశాల ప్రకారం కొత్త టీచర్లకు జీతాలు చెల్లిస్తాం.

**- శ్రీనివాసులు, జిల్లా ట్రెజరీ శాఖ అధికారి, వనపర్తి.**



## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సర్వేపై తహసీల్దార్ కు వినతి

**వారధి న్యూస్ ,ఆత్మకూరు :** వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలంలో తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వేలో భాగంగా అధికారులు ఎనిమినేటర్లు చేస్తున్న సర్వేలో కొన్ని గ్రామాలలో గొల్ల కురుమలు బీసీలుగా ఉన్నవారు సర్వేకు వచ్చినటువంటి అధికారులతో తప్పుడు సమాచారం ఇస్తూ మా కులము మాదాసి మాదారి కురువలమని చెప్పి రాయించుకుంటున్నారు బెదిరించి మరి మేము మాదాసి కురువలమే అని చెప్పి రాయించుకుంటున్నారు. ఉదాహరణకు పిన్నంచర్ల జూరాల గ్రామాలలో ఇంచుమించుగా 20 30 కుటుంబాలు మాదాసి మాదారి కురువాలమని చెప్పి కులం పేరు తప్పుగా రాయించుకున్నట్లు తెలుస్తున్నది. ఇలా చేయడం సరైన పద్ధతి కాదు మన రాష్ట్రంలో ఎక్కడ మాదాసి కురువలు లేరు గొల్ల కురుమలు మాత్రమే ఉన్నారు. ఈ విధంగా గొల్ల కురుమలు మాదాసి మాదారి కురువలు అని చెప్పి కులం పేరు తప్పుగా రాయించుకోవడం వల్ల నిజమైన దళిత ఎస్సీలకు తీవ్ర నష్టం వాటిల్లుతుంది కనుక తమ దృష్టికి తీసుకువచ్చిన ఈ విషయాన్ని పూర్తిగా పరిశీలించి

సర్వేలో తప్పుడు సమాచారాన్ని ఇచ్చిన గొల్ల కురుమలపై చట్టపరమైన చర్య తీసుకొని కేసులు నమోదు చేయాలని కోరడమైనదిలి. ఈ కార్యక్రమం లో ప్రజా సంఘాల నాయకులు రాబర్ట్, రాజు, ప్రకాష్, ఖానాపూర్ రాజు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందించిన అభిమన్యు రెడ్డి

**వారధి న్యూస్ మహబూబ్ నగర్ :** రాజాపూర్ మండల కేంద్రానికి చెందిన అబ్దుల్ ఖాదర్ 68 సంవత్సరాలు మరణించడం జరిగింది. ఈ విషయాన్ని బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి కి తెలుపగా ఆయన వెంటనే స్పందించి సంతాపం తెలిపి యువసేన సభ్యుల ద్వారా అంతక్రియల ఖర్చులకు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హనుమగాళ్ల నరసింహులు. మాజీ ఉప సర్పంచ్ అల్లె శ్రీనివాస్. మాజీ ఏ ఎం సి డైరేకర్ అల్లి తిరుపతి. ఆరిఫ్. జాబెర్.ఇబ్రహీం. ఫరీద్ ఖాన్. సలీం. నాజిమ్ బెగ్. బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు.యువసేన సభ్యులు. మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# రోజూ కాజు తింటే ఏమవుతుంది..!

జీడిపప్పు తినడం వల్ల ఎక్కువ కేలరీలే శరీరానికి అందుతాయి. కేలరీలు ఎక్కువగా ఉన్నప్పటికీ జీడిపప్పులు బరువు తగ్గడంలో సహాయపడతాయం టున్నారు పోషకాహార నిపుణులు. జీడిపప్పు ఇతర నట్స్‌లో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి జీవక్రియను వేగవంతం చేయడానికి, కొవ్వును కాల్చడానికి సహాయపడతాయి. ఇవి మిమ్మల్ని ఎక్కువసేపు కడుపు నిండుగా ఉంచుతాయి. కాబట్టి, బరువు తగ్గడానికి ప్రయత్నించే వారికి కాజు అద్భుతమైన చిరుతిండి. అంతేకాదు.. కాజులో ఎక్కువగా ప్రొటీన్, కొవ్వులు, మెగ్నీషియంలు ఉంటాయి. దీన్ని తినడం వల్ల శరీరంలో మంచి కొవ్వుల నిల్వలు పెరుగుతాయి. కాజులో ఉండే అన్ శాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్ కొవ్వుల వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. దీనిలోని మెగ్నీషియం రక్తపోటును నియంత్రిస్తుంది. జీడిపప్పు లో లినోలెయిక్ యాసిడ్, పాల్మిటిక్ యాసిడ్, స్టియరిక్ యాసిడ్ లాంటి యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. జీడిపప్పులో విటమిన్ ఈతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు కూడా ఎక్కువగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ శరీరంలో ఫ్రీ రాడికల్స్ వల్ల కణాలు దెబ్బతినకుండా కాపాడతాయి. కాజును తీసుకోవటం వల్ల ఎముకల ఆరోగ్యం, నరాల పనితీరు మెరుగుపడుతుంది. అనారోగ్యాలతో బాధపడేవారు జీడిపప్పును క్రమంగా మితంగా తినడంతో ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.కాజులో రాగి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలం గా ఉన్నందున మీ చర్మానికి ప్రకాశవంతంగా, మెరిసే రూపాన్ని అందించ డంలో సహాయపడుతుంది. జీడిపప్పు గింజల నుండి తయారైన జీడిపప్పు నూనె మీ చర్మానికి అద్భుతమైనది. జీడిపప్పు నూనెలో సెలీనియం, జింక్, మెగ్నీషియం, ఐరన్, ఫాస్పరస్ పుష్కలంగా ఉన్నాయి. వారు ప్రోటీన్లు, యాంటీఆక్సిడెంట్లు, ఫైటోకెమికల్స్ అద్భుతమైన ప్రొవైడర్లు కూడా. మెగ్నీషియం కొరత అనేక రకాల ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. కాజు రెగ్యులర్ ఉపయోగం మీ మెగ్నీషియం స్థాయిలు సమతుల్యంగా ఉండేలా చేస్తుంది. జీడిపప్పు తినడం వల్ల కలిగే ప్రధాన ప్రయోజనాల్లో ఒకటి క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

# బాలింతలకు ఇచ్చే ఆహారంలో ఈ పదార్థం తప్పక చేర్చండి..



డెలీవరి తరువాత మహిళలకు మంచి పౌషికాహారం అందించాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. తాజా ఆకుకూరలు, పండ్లు, గుడ్లు, పాలు, చేపలు వంటివి తప్పనిసరిగా అందించాలని సూచిస్తున్నారు. అయితే, బాలింతలకు పెట్టే ఆహారంలో బంక లడ్డూలను కూడా చేర్చుకోవటం వల్ల మరింత ప్రయోజనం అంటున్నారు నిపుణులు. ఈ లడ్డూల తయారీకి ప్రత్యేకించి బంక దీనినే గోండ్ కటిరా, గోంద్ కతీరా అని పిలుస్తారు.. ఇది లడ్డూలకు ప్రత్యేక రుచిని అందిస్తుంది. డెలివరీ తర్వాత బాలింతలకు ఎంతో బలవర్ధకం అంటున్నారు. ప్రతి రోజూ ఉదయాన్నే ఇలాంటి లడ్డూలను తినిపిస్తుంటారు చాలా మంది పెద్దలు. ఇంతకీ ఈ గోండ్ కటిరా లాభాలేంటో ఇక్కడ తెలుసుకుందాం.. గోంద్ కటిరా తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇందులో ప్రోటీన్, కాల్షియం, డైటరీ ఫైబర్, మెగ్నీషియం వంటి అనేక మినరల్స్‌తో పాటు విటమిన్లు కూడా ఉంటాయి. గోండ్ కటిరా తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే డైటరీ ఫైబర్ గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే, ప్రొటీన్ మీ కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో మేలు చేస్తుంది. కణజాలాలను రిపేర్ చేయడంలో సహాయపడుతుంది. ఇది శరీరానికి శక్తిని అందిస్తుంది. రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంలో, అంటువ్యాధులకు వ్యతిరేకంగా పోరాడటంలో సహాయపడతాయి. వేసవిలో అరికాళ్లు, కాళ్ల మంట సమస్య ఉన్నవారు గోండు కటిరను తీసుకోవడం వల్ల మేలు జరుగుతుంది. గోండ్ కటిరా తినడం వలన చర్మం, జుట్టుకు కూడా మేలు చేస్తుంది. ఇది ముఖం పై మొటిమలను పోగొట్టడంలో, జుట్టు సమస్యలకు చికిత్స చేయడంలో ప్రయోజనకరంగా ఉంటుంది. గోండ్ కటీరా చర్మాన్ని హైడ్రేట్ గా ఉంచడానికి చర్మం పొడిబారడం, దురదను తగ్గించడంలో సహాయపడుతుంది. గోండ్ కటిరా కూడా చాలా వరకు ఒత్తిడిని తగ్గించడంలో ప్రయోజనకరంగా పనిచేస్తుంది. శరీరంలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్ తగ్గిస్తుంది.

# రోజూ చిటికెడు వాడితే చాలు.. సమస్యలన్నీ పరార్..!

లవంగాలు, సాజీరా, యాలకులు, దాల్చిన చెక్క, జాజికాయ, జాపత్రి ఇలాంటి సుగంధ ద్రవ్యాలు లేని భారతీయ వంటిల్లు ఉండదనే చెప్పాలి. ఇలాంటి మసాలా దినులెన్నో మన భారతీయులు పురాతన కాలం నుంచి పలు వంటకాల్లో ఉపయోగిస్తున్నారు. వాటిలో ఒకట్కె జాజికాయలతో వంటలకు చక్కని రుచి, సువాసన వస్తాయి. అయితే జాజికాయల వల్ల మనకు అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు కలుగుతాయని మీకు తెలుసా..?అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం. జీర్ణ సంబంధిత సమస్యలతో బాధపడేవారికి జాజికాయ ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులోని ఫైబర్ కంటెంట్ ఉబ్బరం, గ్యాస్, అజీర్ణం నుంచి ఉపశమనం కల్పిస్తుంది. మెదడు ఆరోగ్యాన్ని రక్షించేందుకు జాజికాయ ఉపయోగపడుతుంది. ఇందులోని యాంటీ యాక్సిడెంట్స్ ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి మెదడు కణాలను రక్షించడంలో సహాయపడతాయి. కండరాల నొప్పిని దూరం చేయడంలో కూడా జాజికాయ కీలక పాత్ర పోషిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇందులోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు ఆర్థరైటిస్‌తో పాటు నొప్పిని దూరం చేస్తుంది.నిద్రలేమి సమస్యలతో బాధపడేవారికి కూడా జాజికాయ బాగా పనిచేస్తుంది. ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది.



ఇందులోని మెగ్నీషియం, మిరిస్టిసిన్ వంటి సమ్మేళనాలు ఒత్తిడిని దూరం చేయడంలో సహాయపడుతుంది. నోటి దుర్వాసన సమస్యకు కూడా జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా చెప్పొచ్చు. ఇందులోని యాంటీమైక్రోబయల్ లక్షణాలు నోటి దుర్వాసనను తరిమి కొట్టడంలో ఉపయోగడుతుంది. గుండె సంబంధిత సమస్యలను దూరం చేయడంలో జాజికాయ ఉపయోగపడుతుంది. జాజికాయ పొడి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలును తగ్గిస్తాయి. రక్తనాళాల్లో పేరుకుపోయిన కొవ్వును కరిగిస్తుంది. కిడ్నీ ఆరోగ్యానికి జాజికాయ బెస్ట్ ఆప్షన్‌గా పనిచేస్తుంది. జాజికాయ పొడిని తీసుకోవడం వల్ల లివర్, కిడ్నీల్లో పేరుకుపోయే వ్యర్థాలు బయటకు వెళ్లిపోతాయి. జాజికాయ నూనె నొప్పులకు బాగా పనిచేస్తుంది. కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి.



# రోజూ ఖాళీ కడుపుతో లవంగాలు తింటే లాభమా?

నోటిపూత, గొంతు నొప్పికి లవంగం ఔషధం. రోజూ లవంగాలు తీసుకోవడం వల్ల ఆర్థరైటిస్ నొప్పిని గణనీయంగా తగ్గించుకోవచ్చు. లవంగాలను రెగ్యులర్ గా తీసుకోవడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి.లవంగాలను నమలడం వల్ల గొంతు నొప్పి తగ్గుతుంది. లవంగాలలోని ఔషధ గుణాలు కాలేయాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. ఖాళీ కడుపుతో లవంగాలను నమలడం వల్ల రక్తపోటు అదుపులో ఉంటుంది. ఖాళీ కడుపుతో లవంగాలను తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్‌లతో పోరాడి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవచ్చు. నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరిచే యాంటీ బాక్టీరియల్, యాంటీ సెప్టిక్ గుణాలు లవంగాలలో పుష్కలంగా ఉన్నాయి. లవంగాలలో సాంప్రదాయ ఔషధ గుణాలు ఉన్నాయి. ఇది పంటి నొప్పి, నోటి ఇన్ఫెక్షన్లను తగ్గిస్తుంది. లవంగాలు జీర్ణక్రియను మెరుగుపరిచే జీర్ణ ఎంజైమ్‌లను కలిగి ఉంటాయి. లవంగాలలో ఫైబర్, మాంగనీస్, విటమిన్ సి, కె ఉంటాయి. మాంగనీస్ మెదడు పనితీరును మెరుగుపరుస్తుంది. ఎముకలను బలోపేతం చేయడానికి సహాయపడుతుంది. లవంగాలలో ఉండే యాంటీమైక్రోబయల్ లక్షణాలు తిమ్మిర్లు, అలసట, విరేచనాలు వంటి వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా పెరుగుదలను నియంత్రిస్తాయి. లవంగం నూనె చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరిచేందుకు కూడా బాగా పనిచేస్తుంది. లవంగాలలో ఉండే యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు ఇన్ఫెక్షన్లకు కారణమయ్యే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధిస్తాయి. లవంగం నూనె బ్రాంకైటిస్, ఆస్తమా, ఇతర శ్వాసకోశ సమస్యలు, జలుబు, దగ్గు నుండి ఉపశమనం కలిగిస్తుంది.



# షుగర్ పేషెంట్స్ దొండకాయ తినొచ్చా!

కూరగాయల్లో దొండకాయ కూడా ఒకటి. దొండకాయ అంటే చాలా మందికి నచ్చదు. కానీ దొండకాయలో ఉండే లాభాలు అన్నీ ఇన్నీ కావు. శరీర ఆరోగ్యానికి కావాల్సిన కొన్ని పోషకాలు.. దొండకాయలో లభిస్తాయి. దొండకాయలు తీసుకోవడం వల్ల పలు రకాల సమస్యలను తగ్గించుకోవచ్చు. అయితే దొండకాయ తింటే మతి మరుపు వస్తుందని చాలా మంది తినరు. ఇందులో ఎలాంటి వాస్తవం లేదు. దొండకాయ తినడం వల్ల ఊహించని లాభాలు ఉన్నాయి. కానీ దొండకాయలో ఎన్ని లాభాలు ఉన్నా.. జీర్ణ సంబంధిత సమస్యలు ఉన్నావరు, మెదడుకు సంబంధించిన సమస్యలతో బాధ పడేవారు దొండకాయలను తినకపోవడమే మంచిది. దొండకాయలోనే కాదు ఈ మొక్క ఆకులు, వేర్లలో కూడా పలు ఔషధ గుణాలు లభిస్తాయి. అయితే ఇన్ని హెల్త్ బెనిఫిట్స్ ఉన్న దొండకాయను షుగర్‌తో బాధ పడేవారు తినొచ్చా? తింటే ఏం జరుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం. ప్రస్తుత కాలంలో షుగర్‌తో బాధ పడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. షుగర్‌ను కంట్రోల్ చేసుకోవడం తప్ప.. నయం చేయలేం. కాబట్టి పలు రకాల ఆహారాలు తినడం వల్ల హ్యాపీగా డయాబెటీస్ తగ్గించుకోవచ్చు. దొండకాయ తినడం వల్ల షుగర్ లెవల్స్ అనేవి కంట్రోల్ అవుతాయి. ఇందులో ఉండే ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు.. శరీరంలో గ్లూకోజ్ నెమ్మదిగా గ్రహించేలా చేస్తాయి. అంతే కాకుండా సెన్సిటివిటీని కూడా పెంచి.. రక్తంలో షుగర్ లెవల్స్ పెరగకుండా చేస్తుంది. డయాబెటీస్‌తో బాధ పడేవారు తరచూ దొండకాయ తింటే.. రక్తంలో గ్లూకోజ్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. దొండ కాయలతో రసం కూడా తీసుకుని తాగవచ్చు. దొండకాయల ఆకుల రసం తీసుకున్నా కూడా డయాబెటీస్‌ను కంట్రోల్ చేయవచ్చు. దొండకాయతో ఇతర ప్రయోజనాలు కూడా చాలానే ఉన్నాయి. దొండకాయ ఆకుల కషాయం తాగడం వల్ల జ్వరం, కామెర్లు, క్యాన్సర్ సమస్యలను తగ్గించుకోవచ్చు. ఆకులను ముద్దగా చేసి.. చర్మ సమస్యలను నయం చేయవచ్చు. దొండకాయ ఆకులు, కాండంతో కషాయం చేసి తాగితే దగ్గు, ఉబ్బసం వంటి వాటికి కూడా ఉపశమనం కలుగుతుంది. కడుపులో ఉండే పురుగులు బయటకు పోతాయి.

# భోజనానికి ముందు ఈ పండు తింటే రక్తంలో చక్కెరకు చెక్ !

స్టార్ ఫ్రూట్ కూడా పోషకాలు గని అని చెప్పొచ్చు. ఈ పండులో విటమిన్ సి, బి2, బి6, బి9 విటమిన్లు, ఫైబర్, పొటాషియం, జింక్, ఐరన్, కాల్షియం, సోడియం, ఫోలేట్, కాపర్, మెగ్నీషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. నక్షత్ర ఆకారంలో కనిపించే స్టార్‌ఫ్రూట్ జ్యూసీ జ్యూసీగా ఉంటుంది. బాగా పండిన పండ్లు పసుపు రంగులోకి మారి తియ్యగా ఉంటాయి. పచ్చి పండ్లు పుల్లగా ఉంటాయి. ఈ పండులో ఎక్కువ శాతం ఫైబర్, తక్కువ కేలరీలను కలిగి ఉంటుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థకు మంచిది. స్టార్ ఫ్రూట్స్ శరీరంలో కొలెస్ట్రాల్ పెరిగిపోకుండా అదుపులో ఉంచుతుంది. అంతేకాదు రక్తంలో పేరుకున్న కొవ్వును కూడా తొలగిస్తుంది. పోషకాలతో నిండిన స్టార్‌ఫ్రూట్.. తక్కువ కేలరీలు కలిగి ఉండి, బరువు తగ్గడానికి దోహదం చేస్తుంది. జీవక్రియను పెంచుతుంది. శరీరంలోని ఎక్కువ కేలరీలను బర్న్ చేయడంలో



సహాయపడుతుంది. సోడియం, పొటాషియం, ఇతర ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న స్టార్‌ఫ్రూట్స్ రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సితో పాటు, యాంటీఆక్సిడెంట్ కంటెంట్ మెండుగా ఉంటుంది. ఈ కాంబినేషన్ ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. ఈ పండులో మెగ్నీషియం, ఐరన్, జింక్, మాంగనీస్, పొటాషియం, ఫాస్పరస్ పుష్కలంగా ఉంటాయి.

వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com






# అమెజాన్ హెడ్‌క్వార్టర్స్ తరలింపు..

## తీవ్ర అసంతృప్తిలో ఉద్యోగులు




ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. బెంగళూరులోని ప్రధాన కార్యాలయాన్ని మరొక చోటకు మార్చాలని నిర్ణయం తీసుకుంది. ఎయిర్‌పోర్టు సమీపంలోకి మారుస్తోంది. నిర్వహణ ఖర్చులను తగ్గించుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే హెడ్‌క్వార్టర్స్ తరలింపుపై ఉద్యోగులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బెంగళూరు నగర శివారులోకి 20 కి.మీ దూరంలోకి తీసుకెళ్లడంపై ఎంప్లాయిస్ నిరాశలో ఉన్నారు. కొత్త కార్యాలయానికి పగటిపూట వెళ్లాలంటే 80 నిమిషాల కంటే ఎక్కువ సమయం పడుతుందని ఆవేదన చెందుతున్నారు. అంతేకాకుండా ఉద్యోగులు షాపింగ్ మాల్స్, ఫైవ్-స్టార్ హోటల్స్, ఆస్పత్రి, స్కూల్స్, ఇతరత్రా సౌకర్యాలన్నీ కోల్పోనున్నారు. ఈ కారణాల చేత ఉద్యోగులంతా తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. బలవంతంగానే ఉద్యోగులు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిరది. అమెజాన్ ఇండియా హెడ్ క్వార్టర్స్ ప్రస్తుతం మల్లేశ్వరంలోని వరల్డ్ ట్రేడ్ సెంటర్‌లో బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్ యాజమాన్యంలోని 30 అంతస్తుల భవనంలో 18 అంతస్తుల్లో దాదాపు 5 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్వహిస్తోంది. ఇప్పుడు అమెజాన్ ఖాళీ చేస్తుండటంతో అంత భారీ విస్తీర్ణాన్ని కొత్తగా ఎవరు తీసుకుంటారో తెలియదు. ప్రస్తుతం చదరపు అడుగుకు రూ.250 చొప్పున చెల్లిస్తుండగా కొత్త భవనంలో మూడిరట ఒక వంతు కంటే తక్కువే ఉంటుందని అంచనా. ఈ నేపథ్యంలోనే డబ్బు ఆదా చేసేందుకు కంపెనీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం.

# కొనసాగుతున్న ఒడుదొడుకులు..

## నష్టాలతో ముగిసిన స్టాక్ మార్కెట్

దేశీయ స్టాక్ మార్కెట్‌లో ఒడుదొడుకులు కొనసాగుతున్నాయి. గత వారమంతా భారీ నష్టాలు కారణంగా లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. ఈ వారమైనా మార్పు ఉంటుంది అనుకుంటే.. ఈ వారం కూడా అదే తంతు కొనసాగుతోంది. అంతర్జాతీయ మార్కెట్‌లోని ప్రతికూల సంకేతాలు మన మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపిస్తోంది. సోమవారం ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు.. చివరిదాకా అలాగే కొనసాగాయి. ఇక ముగింపులో సెన్సెక్స్ 241 పాయింట్లు నష్టపోయి 77, 339 దగ్గర ముగియగా.. నిఫ్టీ 78 పాయింట్లు నష్టపోయి 23, 453 దగ్గర ముగిసింది. నిఫ్టీలో ఎనర్జీ, హెల్త్‌కేర్, ఐటీ నష్టాలను చవిచూడగా.. ఆటో, ఎఫ్ఎంసీజీ స్వల్ప లాభాల్లో ముగిశాయి. అగ్రరాజ్యం అమెరికా ఎన్నికలకు ముందు అనిశ్చితి కారణంగా స్టాక్ మార్కెట్ ఒడుదొడుకులను ఎదుర్కొంది. ఎన్నికల తర్వాత డొనాల్డ్ ట్రంప్ జయకేతనం తర్వాత స్టాక్ మార్కెట్ భారీగా పుంజుకుంటుందని నిపుణులు భావించారు. నవంబర్ 6న అమెరికా ఎన్నికల ఫలితాల రోజున తప్ప.. ఇంకెప్పుడు మార్కెట్ పుంజుకోలేదు. వరుస నష్టాలను ఎదుర్కొంటుంది. ఇప్పటికే లక్షల కోట్ల పెట్టుబడిదారుల సంపద ఆవిరైపోయింది. ఈ వారమైనా సూచీలు పుంజుకుంటాయని ఆర్థిక నిపుణులు భావించారు. కానీ ఎక్కడా మార్పు చోటుచేసుకోలేదు. గత వారం ఉన్న ఒరవడే.. ఈ వారం కొనసాగుతుంది.

# రూ.213 కోట్ల భారీ జరిమానా..




మార్క్ జుకర్‌బర్గ్ ఆధీనంలోని ప్రముఖ సోషల్ మీడియా దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ అయిన మెటాకు భారీ షాక్ తగిలింది. దాని అనుబంధ సంస్థ అయిన వాట్సాప్ ప్రైవసీ విధానం ద్వారా మార్కెట్ ఆధిపత్యాన్ని దుర్వినియోగం చేసిన కారణంగా కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా మెటా ప్లాట్‌ఫామ్‌కు భారీ జరిమానా విధించింది. అయితే, సీసీఐ నిర్ణయంపై మెటా తాజాగా స్పందించింది. ఇది ఏమాత్రం ఆమోదయోగ్యం కాదని పేర్కొంది. సీసీఐ నిర్ణయంతో తాము ఏకీభవించడం లేదని తెలిపింది. 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ కారణంగా యూజర్ల వ్యక్తిగత గోప్యతకు ఎలాంటి భంగం వాటిల్లలేదని తెలిపింది. దీనిపై అప్పీల్‌కు వెళ్లే యోచనలో ఉన్నట్లు వెల్లడిరచింది. కాగా, ప్రైవసీ విధానానికి సంబంధించి 2021లో తీసుకొచ్చిన అప్‌డేట్ ప్రకారం.. వాట్సప్ సేవలను పొందడం కొనసాగించాలంటే, ఇందులో లభించే డేటాను మెటా కంపెనీలతో పంచుకునేందుకు వినియోగదారులు తప్పనిసరిగా అంగీకరించాలి. 2016 నాటి విధానం ప్రకారం.. ఈ విషయంలో వినియోగదారులదే తుది నిర్ణయం. అయితే, అందుకు భిన్నంగా కొత్త విధానాన్ని అమలు చేసినందుకు ఈ మెటాకు సీసీఐ ఫైన్ వేసింది. ఇలాంటి పద్ధతులు సరికాదని, తమ వివరాలను మెటాతో పంచుకోవాలా, వద్దా అని నిర్ణయించుకునే హక్కును వినియోగదారులకు ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా ఇవ్వాలని సీసీఐ స్పష్టం చేసింది. ఐదేళ్ల వరకు ప్రకటనల ప్రయోజనాల కోసం మెటా కంపెనీలతో యూజర్ డేటాను పంచుకోవడం నిలిపివేయాలని వాట్సాప్‌ను సీసీఐ ఆదేశించింది.

# భారీగా పెరిగిన బంగారం ధర





బంగారం, వెండి ధరల్లో హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. నాలుగు రోజుల క్షీణత తర్వాత సోమవారం బంగారం ధరలో పెరుగుదల నమోద్కెంది. దేశీయంగా గోల్డ్ మార్కెట్‌లోనూ బంగారం, వెండి ధరలు పెరిగాయి. 99.9 స్వచ్ఛత కలిగిన 10 గ్రాముల బంగారం ధర ఏకంగా రూ.660 వరకు పెరిగింది. ప్రస్తుతం అంటే నవంబర్ 18న రాత్రి 7 గంటల సమయానికి 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. రూ.69,950 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.76,650ఉంది. గురువారం నాడు ఈ విలువైన మెటల్ 10 గ్రాములకు రూ.77,050 వద్ద ముగిసింది. వెండి కూడా కిలోకు రూ.1,810 పెరిగి రూ.92,000కి చేరుకోగా, గురువారం కిలో ధర రూ.90,190 వద్ద ముగిసింది. ప్రస్తుతం కిలో వెండి రూ.89,500 ఉంటే కొన్ని ప్రాంతాల్లో రూ.99,000 ఉంది. ఆల్ ఇండియా బులియన్ అసోసియేషన్ ప్రకారం.. గ్లోబల్‌గా బంగారానికి బలమైన ట్రెండ్, పెళ్లిళ్ల సీజన్‌లో నగల వ్యాపారులు, రిట్కైలర్‌ల నుంచి డిమాండ్ కూడా బంగారం ధరలపై ప్రభావం చూపిందని వ్యాపారులు తెలిపారు. గురునానక్ జయంతి సందర్భంగా శుక్రవారం స్థానిక బులియన్ మార్కెట్లు మూతపడ్డాయి. వార్తా సంస్థ ర్న్%×% ప్రకారం, వీజశలో ఫ్యూచర్స్ ట్రేడిరగ్‌లో డిసెంబర్ డెలివరీ కోసం బంగారం కాంట్రాక్టులు రూ. 621 లేదా 0.84 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.74,567 వద్ద ట్రేడయ్యాయి. ఎక్స్ఛేంజ్‌లో 10 గ్రాముల విలువైన మెటల్ రూ.732 లేదా 0.99 శాతం పెరిగి రూ.74,678కి చేరుకుంది. రష్యా -ఉక్రెయిన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తత కారణంగా బంగారంలో బలమైన పెరుగుదల ఉందని ఎల్‌కెపి సెక్యూరిటీస్ కమోడిటీ అండ్ కరెన్సీ విపి రీసెర్చ్ అనలిస్ట్ జతిన్ త్రివేది అన్నారు. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో డిసెంబర్ డెలివరీ కోసం వెండి కాంట్రాక్టులు కూడా కిలోకు రూ.879 లేదా 0.99 శాతం పెరిగి రూ.89,300కి చేరాయి.




# ఎస్‌బీఐ మరింత విస్తరణ..

## త్వరలో 500 బ్రాంచ్‌లు ప్రారంభం

బ్యాంకుల వడ్డీ రేట్లు మరింత సరసమైన ధరకు అందుబాటులో ఉంచాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తెలిపారు. 11వ ఎస్‌బీఐ బ్యాంకింగ్ మరియు ఎకనామిక్స్ కాన్‌క్లేవ్ 2024లో సీతారామన్ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ రంగ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను మరింత విస్తరించనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి దేశవ్యాప్తంగా మరో 500 బ్రాంచీలను ప్రారంభించనున్నట్లు వెల్లడిరచారు. దీంతో బ్యాంకు బ్రాంచీల సంఖ్య 23 వేలకు చేరుతుందన్నారు. 1921 నుంచి బ్యాంకు ఎలా విస్తరించిందో సీతారామన్ గుర్తుచేశారు. "అప్పట్లో మూడు ప్రెసిడెన్సీ బ్యాంకులను విలీనం చేసి ఇంపీరియల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 1955లో పార్లమెంట్‌లో చట్టం చేసి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాగా మార్చారు. 1921లో 250 బ్రాంచీలు ఉండగా.. ఇప్పుడా సంఖ్య 22,500కు పెరిగింది. వచ్చే ఏడాది మార్చి చివరి నాటికి మరో 500 బ్రాంచీలు అందుబాటులోకి రానున్నాయి" అని ఆర్థిక మంత్రి వివరించారు. ప్రస్తుతం ఎస్‌బీఐకి 50 కోట్లకు పైగా కస్టమర్లు ఉన్నారని, దేశంలోని మొత్తం డిపాజిట్లలో ఈ బ్యాంకు వాటా 22.4శాతంగా ఉందని వెల్లడిరచారు. డిజిటల్ పెట్టుబడులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయన్నారు. రోజుకు 20 కోట్ల యూపీఐ లావాదేవీలను బ్యాంకు నిర్వహిస్తోందని తెలిపారు.



# దేశీయ విమాన రంగంలో సరికొత్త రికార్డు

దేశీయ విమాన రంగ చరిత్రలో తొలిసారి సరికొత్త రికార్డ్ సృష్టించింది. ఆదివారం ఒక్కరోజే 5 లక్షల మందికిపైగా ప్రయాణికులు ప్రయాణాలు చేశారు. ఒకే రోజులో 5 లక్షల మార్కు దాటడం ఇదే తొలిసారి కావడం విశేషం.దేశ వ్యాప్తంగా పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లు ఉండడంతో ఒక్కసారిగా ఈ డిమాండ్ పెరిగినట్లుగా తెలుస్తోంది. ఆదివారం దాదాపు 90 శాతం ఆక్యుపెన్సీ కంటే ఎక్కువ ఉందని నిపుణులు చెబుతున్నారు. దాదాపు అన్ని ఎయిర్ సంస్థలు కూడా ఫుల్ ఆక్యుపెన్సీతో నడిచినట్లుగా తెలుస్తోంది. శీతాకాలం ఈ విధంగా ప్రయాణం చేయడం ఇదే తొలిసారి అని ప్రముఖ ట్రావెల్ పోర్టల్ క్లియర్ ట్రిప్ వైస్ ప్రెసిడెంట్ గౌరవ్ పట్వారీ తెలిపారు. గతేడాది కంటే ఎక్కువగా ఈ శీతాకాలం ప్రయాణికుల సంఖ్య పెరిగిందని చెప్పుకొచ్చారు. పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తాజా సమాచారం ప్రకారం 5, 05, 412 మంది ఆదివారం (నవంబర్ 17) ప్రయాణం చేసినట్లు పేర్కొంది. దాదాపు 3, 173 విమాన సర్వీసులు నడిచినట్లుగా తెలిపింది. మరోవైపు వివిధ కారణాల వల్ల ఆదివారం విమానాల సమయపాలన ప్రభావితం అయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆదివారం ఇండిగో ఓటీపీ 74.2 శాతంగా ఉండగా.. అలయన్స్ ఎయిర్ 71%, ఆకాశ ఎయిర్ 67.6%, స్పైస్‌జెట్ 66.1%, ఎయిరిండియా 57.1% శాతంగా ఉంది. అక్టోబర్ 27 నుంచి 2024 మార్చి 29 వరకు వింటర్ సీజన్ కొనసాగుతుంది.




# వస్తున్నాయ్.. ఆర్‌బీఐ డేటా సెంటర్లు

ఆర్థిక సేవల రంగంలోని చిన్న కంపెనీలకు అందుబాటు ధరల్లో క్లౌడ్ డేటా స్టోరేజీ వసతి కల్పించడం లక్ష్యంగా భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) దేశంలో లోకల్ క్లౌడ్ డేటా స్టోరేజీ కేంద్రాలు ఏర్పాటు చేసే యోచనలో ఉంది. వీటిలో ఒకటి హైదరాబాద్‌లోను, మరొకటి ముంబైలోను ఏర్పాటు కావచ్చని తెలుస్తోంది. 2025లో ప్రయోగాత్మకంగా ఆర్‌బీఐ ఈ కార్యక్రమం చేపట్టనుంది. ఈ వ్యవహారంతో సంబంధమున్న వర్గాలు ఈ వివరాలు వెల్లడిరచినట్లు రాయిటర్స్ కథనం పేర్కొంది. అయితే ఇది అత్యంత రహస్య సమాచారం కావడం వల్ల తమ పేర్లు వెల్లడిరచేందుకు వారు నిరాకరించారని కథనం తెలిపింది. ఇందుకోసం ఆర్‌బీఐ స్థానిక ఐటీ కంపెనీల సేవలు ఉపయోగించుకోనుంది. ఈ డేటా సెంటర్లను అమెజాన్ వెబ్ సర్వీసెస్, మైక్రోసాఫ్ట్ అజూరే, గూగుల్ క్లౌడ్, ఐబీఎం క్లౌడ్‌కు పోటీగా నిలుపుతారు. ఆసియాలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ అయిన భారత్‌లో క్లౌడ్ సర్వీసుల మార్కెట్ పరిమాణం 2023లో 830 కోట్ల డాలర్లుండగా (రూ.70,550 కోట్లు) 2028 నాటికి 2420 కోట్ల డాలర్లకు (రూ.2.06 లక్షల కోట్లు) చేరుతుందని ఇంటర్నేషనల్ డేటా కార్పొరేషన్ అంచనా. అయితే ఈ మార్కెట్లో విదేశీ సంస్థలే ఇప్పటి వరకు ఆధిపత్యం చలాయిస్తున్నాయి. రాబోయే కొద్ది నెలల్లో ఈ ప్రాజెక్టును స్వల్ప స్థాయిలో ప్రారంభించి తదుపరి దశలో దేశవ్యాప్తంగా విస్తరించాలన్నది తమ ప్రయత్నమని ఈ ప్రాజెక్టుపై పని చేస్తున్న సీనియర్ ఎగ్జిక్యూటివ్ తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న క్లౌడ్ డేటా సర్వీసులు భరించగల స్థితి తమకు లేదని భావించే బ్యాంకింగ్, ఆర్థిక సేవా రంగ సంస్థలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టు చేపట్టినట్టు ఆయన చెప్పారు. ఈ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌గా ఎర్నెస్ట్ అండ్ యంగ్‌ను (ఈవై) నియమించారు. తొలి దశలో ఈ వ్యవహారాలను ఆర్‌బీఐకి చెందిన పరిశోధన విభాగం ఇండియన్ ఫైనాన్షియల్ టెక్నాలజీ అండ్ అల్కెడ్ సర్వీసెస్ నిర్వహిస్తుంది. తదుపరి దశలో ప్రైవేటు రంగంలోని టెక్నాలజీ కంపెనీల భాగస్వామ్యంతో చేపడతారని ఆ వర్గాలు తెలిపాయి. అలాగే ప్రారంభ దశలో ప్రాజెక్టుకు కావలసిన పెట్టుబడిని ఆర్‌బీఐ వద్ద ఉన్న రూ.22,974 కోట్ల అసెట్ డెవల్‌పమెంట్ ఫండ్ నుంచి సమకూర్చుతారు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక
SPORTS
క్రీడలు

# ఆస్ట్రేలియాకు ఎదురుదెబ్బ

## ఐపీఎల్ వేలమే ముఖ్యమంటూ!



ప్రస్తుతం భారత జట్టు ఆస్ట్రేలియా పర్యటనలో ఉంది. నవంబర్ 22 నుంచి ఇరు జట్ల మధ్య టెస్టు సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌కు ముందు ఆస్ట్రేలియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆస్ట్రేలియా అసిస్టెంట్ కోచ్ డేనియల్ వెట్టోరి పెర్త్‌లో జరిగే మొదటి బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ టెస్ట్ కు దూరం కానున్నాడు. బదులుగా ఐపీఎల్ 2025 మెగా వేలంలో పాల్గొనాలని నిర్ణయించుకున్నాడు. ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రధాన కోచ్‌గా కూడా డేనియల్ వెట్టోరి వ్యవహరిస్తున్నాడు. అయితే ఈ విషయాన్ని వెట్టోరి క్రికెట్ ఆస్ట్రేలియాకు తెలియజేశాడు. దీని తర్వాత వెట్టోరి ఇప్పుడు భారతదేశం- ఆస్ట్రేలియా మధ్య జరిగే మొదటి టెస్ట్ కోసం ఆస్ట్రేలియా జట్టు బాధ్యతను వదిలివేయనున్నాడు. జెడ్డాలో జరగనున్న ఐపీఎల్ 2025 మెగా వేలంలో పాల్గొంటాడు. క్రికెట్ ఆస్ట్రేలియా నుండి ప్రకటన పెర్త్ టెస్టుకు డేనియల్ వెట్టోరి తప్పుకోవడం గురించి క్రికెట్ ఆస్ట్రేలియా ప్రతినిధి మాట్లాడుతూ.. సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్రధాన కోచ్‌గా డేనియల్ వెట్టోరి పాత్రకు మేము చాలా మద్దతు ఇస్తున్నాము. ఐపీఎల్ వేలంలో పాల్గొనే ముందు వెట్టోరి తొలి టెస్టుకు తుది సన్నాహాలు పూర్తి చేస్తాడు. దీని తర్వాత అతను బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో మిగిలిన మ్యాచ్‌లకు జట్టుతో ఉంటాడని తెలిపారు. నవంబర్ 22 నుంచి 26 వరకు పెర్త్‌లో భారత్, ఆస్ట్రేలియా మధ్య తొలి టెస్టు మ్యాచ్ జరగనుంది. ఐపీఎల్ 2025 మెగా వేలం నవంబర్ 24, 25 తేదీల్లో జరగనుంది. ఇలాంటి పరిస్థితుల్లో తొలి టెస్టు మ్యాచ్‌కి మెగా వేలం ఢీకొనేలా కనిపిస్తోంది. ఇప్పుడు సన్‌రైజర్స్ హైదరాబాద్ కోచ్ వెట్టోరి జస్టిన్ లాంగర్ (లక్నో సూపర్ జెయింట్స్), బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ 2024 కోసం ఛానల్ సెవెన్‌తో కామెంటరీ టీమ్‌లో భాగమైన రికీ పాంటింగ్ (పంజాబ్ కింగ్స్)తో కలిసి ప్రయాణించనున్నారు.

## కామెంట్రీ పాత్రలో చెతేశ్వర్ పుజారా



నవంబర్ 22వ తేదీ దగ్గర పడుతుండడంతో ఆస్ట్రేలియాలో టీమిండియా సన్నాహాలు కూడా ఊపందుకున్నాయి. భారత్ ఆస్ట్రేలియా మధ్య బోర్డర్-గవాస్కర్ టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుండి ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో తొలి టెస్టు మ్యాచ్ పెర్త్ వేదికగా జరగనుంది. ఈ సిరీస్ ప్రారంభానికి ముందు భారత అభిమానులు సంతోషపడే వార్త ఒకటి బయటకు వచ్చింది. టీమ్ఇండియా టెస్ట్ క్రికెట్ పిల్లర్ గా భావించే చెతేశ్వర్ పుజారా ఈ సిరీస్‌లో భాగమయ్యాడు. అయితే ఈసారి మైదానంలో బ్యాట్‌తో కాకుండా మరో పాత్రలో కనిపించనున్నాడు. గత రెండు సార్లు స్వదేశంలో జరిగిన బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో భారత జట్టు ఆస్ట్రేలియాను ఓడిరచింది. ఈ విజయాల్లో చెతేశ్వర్ పుజారా కీలక పాత్ర పోషించాడు. ఇలాంటి పరిస్థితుల్లో మరోసారి టీమ్ ఇండియా ఆస్ట్రేలియాలో బీజీటీ సిరీస్ ఆడాల్సి రావడంతో అభిమానులు పుజారాను చాలా మిస్సవుతున్నారు. అయితే జట్టులో భాగం కాకున్నా బోర్డర్-గవాస్కర్ సిరీస్‌లో స్టార్ స్పోర్ట్స్ తరపున పుజారా కామెంట్రీ చేయబోతున్నాడు. ఛెతేశ్వర్ పుజారా చాలా కాలంగా జాతీయ జట్టుకు దూరమైన సంగతి తెలిసిందే. అతను 2023 ప్రారంభంలో ఓవల్‌లో ఆస్ట్రేలియాతో తన చివరి మ్యాచ్ ఆడాడు. ఆ తర్వాత డ్రాప్ అయ్యి ఇప్పటి వరకు తిరిగి జట్టులోకి రాలేదు. పుజారా ఆస్ట్రేలియాలో 11 మ్యాచ్‌లు ఆడాడు. అందులో 47.29 సగటుతో 993 పరుగులు చేశాడు. పుజారా అంతర్జాతీయ క్రికెట్‌లో యాక్టివ్‌గా లేకపోవచ్చు, కానీ ప్రొఫెషనల్ క్రికెట్‌ను వదలలేదు. ఏదొ ఒక స్వదేశీ టోర్నీలలో ఆడుతూనే ఉన్నాడు. ఒక్కోసారి కౌంటీలో ప్రతిభ కనబరుస్తూ, ఒక్కోసారి దేశవాళీ క్రికెట్‌లో అద్భుతంగా రాణిస్తూ అందరినీ ఆకట్టుకుంటున్నాడు. ఇటీవల రంజీ ట్రోఫీ సందర్భంగా చత్తీస్‌గఢ్‌పై 234 పరుగుల ఇన్నింగ్స్ ఆడాడు. దీంతో పుజారా మరోసారి భారత జట్టుకు తిరిగి వస్తాడని అందరూ భావించారు.



## కెప్టెన్‌గా తిలక్ వర్మ

### టీమ్ ఫుల్ డీటెయిల్స్ ఇవే!

దేశవాళీ టోర్నీ 'సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 ట్రోఫీ' 2024కి సమయం ఆసన్నమైంది. నవంబర్ 23 నుండి డిసెంబర్ 15 మధ్య ట్రోఫీ జరుగుతుంది. ఈ టోర్నీ కోసం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) జట్టును ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టును హెచ్‌సీఏ సెలక్షన్ కమిటీ సోమవారం ఎంపిక చేసింది. భారత్, దక్షిణాఫ్రికా పర్యటనలో సెంచరీలతో చెలరేగిన తిలక్ వర్మ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఇదివరకే హైదరాబాద్ జట్టుకు తిలక్ సారథ్యం వహించిన విషయం తెలిసిందే. 15 మందితో పాటు మరో ఏడుగురు ఆటగాళ్లను స్టాండ్‌బైగా హెచ్‌సీఏ సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2024లో మూడు మ్యాచ్‌ల తర్వాత జట్టును సెలక్షన్ కమిటీ సమీక్షించనుంది. విఫలమైన ఆటగాళ్లను తప్పించి.. మిగతా వారికి జట్టులో చోటు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. గ్రూప్-ఏలో భాగంగా నవంబర్ 23న మేఘాలయతో హైదరాబాద్ తొలి మ్యాచ్ ఆడనుంది. ఈ టీ20 మ్యాచ్ ఉదయం 9 గంటలకు ఆరంభం కానుంది. తిలక్ వర్మ (కెప్టెన్), రాహుల్ సింగ్ (వైస్ కెప్టెన్), తన్మయ్ అగర్వాల్, రోహిత్ రాయుడు, సీవీ మిలింద్, టి. రవితేజ, బుద్ధి రాహుల్, మికిల్ జైస్వాల్, ప్రతీక్ రెడ్డి (కీపర్), రాహుల్ రాదేశ్ (కీపర్), శరణు నిశాంత్, రక్షణ్‌రెడ్డి, తనయ్ త్యాగ రాజన్, అనికేత్ రెడ్డి, అమన్ రావు.

## తొలి టెస్ట్‌కు ఆసీస్ తుది జట్టు ప్రకటన

క్రికెట్ అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న బోర్డర్ గవాస్కర్ ట్రోఫీకి సమయం ఆసన్నమైంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జరిగే ఈ ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ నవంబర్ 22 నుంచి ప్రారంభంకానుంది. తొలి టెస్ట్ పెర్త్ వేదికగా జరుగనుంది.
తొలి టెస్ట్‌లో ఆస్ట్రేలియా టీమిండియాను నలుగురు పేసర్లతో అటాక్ చేయనుంది. పేస్ త్రయం పాట్ కమిన్స్, జోష్ హాజిల్‌వుడ్, మిచెల్ స్టార్క్‌తో పాటు మిచ్ మార్ష్ టీమిండియాపై నిప్పులు చెరగనున్నారు. పెర్త్ పిచ్ పేసర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత బ్యాటర్లు ఆసీస్ పేసర్లను ఏమేరకు ఎదుర్కొంటారో వేచి చూడాలి. ఆసీస్ బ్యాటింగ్ విభాగం విషయానికొస్తే.. డేవిడ్ వార్నర్‌కు రీప్లేస్‌మెంట్‌గా నాథన్ మెక్‌స్వీని బరిలోకి దిగడం దాదాపు ఖరారైపోయింది. మెక్‌స్వీని.. ఉస్మాన్ ఖ్వాజాతో కలిసి ఆసీస్ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తాడు. వన్‌డౌన్‌లో మార్నస్ లబూషేన్ బరిలోకి దిగనుండగా.. స్టీవ్ స్మిత్ నాలుగో స్థానంలో బరిలోకి దిగుతాడు. ఐదో స్థానంలో ట్రవిస్ హెడ్ బరిలోకి దిగనుండగా.. ఆల్‌రౌండర్‌గా మిచ్ మార్ష్.. వికెట్‌కీపర్‌గా అలెక్స్ క్యారీ బరిలో ఉ ంటారు. తొలి టెస్ట్‌లో ఆసీస్ ఏకైక స్పిన్నర్‌తో బరిలోకి దిగనుంది. స్పిన్ విభాగం నుంచి నాథన్ లియోన్ బరిలో ఉంటాడు.

# విరాట్ కెప్టెన్ అయితే..

## అతడి కోసం కచ్చితంగా ట్రై చేస్తాడు!



నవంబర్ 24, 25 తేదీల్లో ఐపీఎల్ 2025 మెగా వేలం సౌదీ అరేబియాలోని జడ్డాలో జరగనుంది. వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ) ముగ్గురు ఆటగాళ్లను మాత్రమే రిటైన్ చేసుకుంది. స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ (రూ.21కోట్లు)ని టాప్ రిటెన్షన్‌గా తీసుకోగా.. బ్యాటర్ రజత్ పాటిదార్ (రూ.11కోట్లు), పేసర్ యశ్ దయాళ్ (రూ.5కోట్లు)ను అట్టిపెట్టుకుంది. ఫాఫ్ డుప్లెసిస్, గ్లెన్ మ్యాక్స్‌వెల్, మహమ్మద్ సిరాజ్ లాంటి స్టార్ ఆటగాళ్లను వేలంలోకి వదిలేసింది. రూ.83 కోట్ల పర్స్ మనీతో మంచి ఆటగాళ్లను కొనేందుకు ఆర్‌సీబీ సిద్ధమైంది. ఆర్‌సీబీ కెప్టెన్‌గా విరాట్ కోహ్లీ మరలా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలోనే బెంగళూరు వేలంపై స్టార్ స్పోర్ట్స్ షో 'గేమ్ ప్లాన్'లో టీమిండియా మాజీ క్రికెటర్, వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ స్పందించాడు. ఆర్‌సీబీ కెప్టెన్‌గా కోహ్లీ బాధ్యతలు స్వీకరిస్తే.. స్టార్ స్పిన్నర్ యుజ్వేంద్ర చహల్‌ను తీసుకునేందుకు ప్రయత్నిస్తాడని తెలిపాడు. 'చహల్‌ను దక్కించుకోవడం ఆర్‌సీబీకి చాలా కష్టమని నేను అనుకుంటున్నా. ఎందుకంటే ఆర్ అశ్విన్, చహల్ భాగస్వామ్యాన్ని కొనసాగించడానికి రాజస్థాన్ రాయల్స్ ప్రయత్నం చేస్తుంది. విరాట్ కెప్టెన్ అయితే పాత ట్రంప్ కార్డు చహల్‌ను తిరిగి జట్టులో చేర్చుకోవడానికి ప్రయత్నిస్తాడు. ఆర్‌సీబీ కెప్టెన్‌గా కోహ్లీ వస్తే జట్టులో చాలా మార్పులు జరుగుతాయి' అని సంజయ్ అన్నాడు. ఐపీఎల్ 2024లో రాజస్థాన్ రాయల్స్ తరఫున చహల్ 15 ఇన్నింగ్స్‌లలో 9.41 ఎకానమీ రేటుతో 18 వికెట్లు తీశాడు. 160 ఐపీఎల్ మ్యాచులలో యూజీ 205 వికెట్స్ పడగొట్టాడు. ఆర్‌సీబీ తరఫున 112 ఇన్నింగ్స్‌లలో 7.58 ఎకానమీ రేటుతో 139 వికెట్స్ తీశాడు. ఈ లెగ్ స్పిన్నర్ ఆర్‌సీబీ తరఫున ఇప్పటికీ అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఉన్నాడు. గతంలో ఎన్నో మ్యాచులలో ఆర్‌సీబీ అద్భుత విజయాలను చహల్ అందించాడు. ఐపీఎల్ 2025 వేలంలో చహల్‌కు భారీ ధర పలికే అవకాశం ఉంది. మరి ఏ జట్టు అతడిని సొంతం చేసుకుంటుందో చూడాలి.



## ఆర్సీబీకి కొత్త బౌలింగ్ కోచ్..

ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు కీలక నిర్ణయం తీసుకుంది. ముంబైని ఛాంపియన్‌గా నిలిపిన కోచ్‌ని జట్టు తన జట్టులో చేర్చుకుంది. శిబిరంలో అతని పర్యవేక్షణలో ముంబైకి రంజీ ట్రోఫీని అందించిన కోచ్ ఓంకార్ సాల్విని ఫాస్ట్ బౌలింగ్ కోచ్‌గా జట్టులోకి తీసుకున్నారు. అతని నాయకత్వంలో ఓంకార్ ముంబైని రంజీ, ఆ తర్వాత ఇరానీ కప్‌లో చాంపియన్‌గా మార్చాడు. %×%రీరీ 2025 కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తన జట్టులో కొత్త బౌలింగ్ కోచ్‌ని చేర్చుకుంది. రాబోయే సీజన్ కోసం ఓంకార్ సాల్విని జట్టులోకి చేర్చుకుంది. ఓంకార్ కోచ్‌గా ఉన్నప్పుడు ముంబై జట్టు రంజీ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది. అదే సమయంలో ఇరానీ కప్‌లో కూడా జట్టు రాణించడంతో వరుసగా రెండో టైటిల్‌ను కైవసం చేసుకోవడంలో సఫలమైంది. ఓంకార్ కోచ్‌గా రెండోసారి ఐపీఎల్‌లో కనిపించనున్నాడు. దీనికి ముందు అతను డిఫెండిరగ్ ఛాంపియన్ కోల్‌కతా నైట్ రైడర్స్‌కు అసిస్టెంట్ బౌలింగ్ కోచ్‌గా పనిచేశాడు. టైమ్స్ ఆఫ్ ఇండియా వార్తల ప్రకారం.. దేశీయ సీజన్ ముగిసిన తర్వాత ఓంకార్ సాల్వి మార్చిలో జట్టులో చేరనున్నారు. ముంబై క్రికెట్ అసోసియేషన్‌తో సాల్వీ ఒప్పందం మార్చి చివరి వారంలో ముగియనుంది. జట్టుకు బౌలింగ్ ఎప్పుడూ బలహీనమైన లింక్ అని నిరూపించబడిరది. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే ఐపీఎల్ సీజన్‌లో బెంగళూరు బౌలింగ్ ధాటికి పదును పెట్టడం ఓంకార్ సాల్వికి పెద్ద సవాల్. సాల్వి 2023-24 సంవత్సరంలో ముంబై జట్టులో ప్రధాన కోచ్‌గా చేరాడు. అతని నాయకత్వంలో ముంబై 42వ సారి రంజీ ట్రోఫీ టైటిల్‌ను గెలుచుకుంది.



## మిచెల్ స్టార్క్ రికార్డు బద్దలు కొట్టేది..

### ఈ భారతీయ ఆటగాడే..!

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో ఇప్పటి వరకు అమ్ముడైన అత్యంత ఖరీదైన ఆటగాడిగా మిచెల్ స్టార్క్ ఉన్నాడు. ఈ ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్‌ను కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) 2024 వేలంలో రూ. 24.75 కోట్లకు కొనుగోలు చేసింది. అలాగే.. స్టార్క్ తోటి ఆటగాడు.. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్‌ను సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్‌ఆర్‌హెచ్) రూ. 20.50 కోట్లకు కొనుగోలు చేసింది. అయితే.. అధిక ధరకు కొనుగోలు చేసిన కేకేఆర్‌కు స్టార్క్ అనుకున్నంత స్థాయిలో రాణించలేకపోయాడు. ఈ క్రమంలో మిచెల్ స్టార్క్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోలేదు. ఈ క్రమంలో అతను మెగా వేలంలో ఉండనున్నాడు. అయితే.. ఈసారి స్టార్క్ రికార్డు వేలం కొల్లగొట్టకపోవచ్చునని.. ఇంతకుముందు మెగా వేలంలో స్టార్క్ రికార్డును బద్దలు కొట్టగల ఓ భారతీయ ఆటగాడు ఉన్నట్లు టీమిండియా మాజీ క్రికెటర్ ఇర్ఫాన్ పఠాన్ చెప్పాడు. ఈసారి ఐపీఎల్ మెగా వేలంలో కేఎల్ రాహుల్, శ్రేయాస్ అయ్యర్, రిషబ్ పంత్, మహ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, మహ్మద్ షమీ, వెంకటేష్ అయ్యర్, ఇషాన్ కిషన్ వంటి దిగ్గజాలు బరిలోకి దిగనున్నారు. ఈ క్రమంలో.. ఇర్ఫాన్ పఠాన్ ట్విట్టర్‌లో స్పందిస్తూ.. 'మిచెల్ స్టార్క్ వేలం రికార్డు ప్రమాదంలో ఉంది. దాన్ని బ్రేక్ చేసేందుకు రిషబ్ పంత్ సిద్ధమయ్యాడు.' అని తెలిపాడు. రిషబ్ పంత్ గతంలో ఢల్లీ క్యాపిటల్స్‌కు కెప్టెన్‌గా ఆడాడు. ఈసారి పంత్‌ను రిటైన్ చేయకపోవడం తో వేలంలోకి అడుగుపెట్టబోతున్నాడు. లక్నో సూపర్ జెయింట్స్, కేకేఆర్ కూడా తమ కెప్టెన్‌లను విడిచిపెట్టింది. రాహుల్, శ్రేయాస్ అయ్యర్ వేలంలో ఉండనున్నారు. నవంబర్ 24, 25 తేదీల్లో సౌదీ అరేబియాలోని జెడ్డాలో మెగా వేలం జరగనుంది. మెగా వేలం కోసం మొత్తం 574 మంది ఆటగాళ్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, అందులో 366 మంది భారతీయులు, 208 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. రూ.2 కోట్ల ప్రాథమిక ధరలో మొత్తం 81 మంది ఆటగాళ్లు ఉన్నారు. మరి ఇర్ఫాన్ పఠాన్ చెప్పిన ఈ అంచనా కరెక్ట్ అవుతుందో లేదో చూడాలి.

## పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో

### సత్తాచాటిన భారతీయ తండ్రీ కొడుకులు



గుజరాత్‌లోని కచ్‌కు చెందిన టీనేజర్ వత్సల్ మహేశ్వరి, అతని తండ్రి నిఖిల్ మహేశ్వరి జంట అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించి భారతదేశానికి కీర్తిని తీసుకువచ్చారు. భుజ్‌కు చెందిన 20 ఏళ్ల టీనేజర్ వత్సల్ మహేశ్వరి రష్యాలో జరుగుతున్న జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో 3 బంగారు పతకాలు సాధించి భారతదేశాన్ని గర్వించేలా చేసాడు. వత్సల్ పవర్‌లిఫ్టింగ్ డెడ్‌లిఫ్ట్ అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలను గెలుచుకున్నాడు. చిన్న వయసులోనే పవర్‌లిఫ్టింగ్‌లో అద్భుతంగా రాణించి 3 బంగారు పతకాలు సాధించాడు. గతంలో కజకిస్థాన్‌లో జరిగిన పోటీల్లో కూడా వత్సల్ అద్భుతంగా రాణించి రజతం, బంగారు పతకాలు సాధించాడు. అలా ప్రస్తుతం రష్యాలో జరుగుతున్న ఛాంపియన్‌షిప్‌లో 3 బంగారు పతకాలు సాధించాడు. ఇంతకు ముందు వత్సల్ పవర్‌లిఫ్టింగ్‌లో మూడుసార్లు జాతీయ ఛాంపియన్‌గా నిలిచాడు. అతను ఆసియా డెలిఫ్ట్‌లో బంగారు పతక విజేతగా నిలిచాడు. ఇది కాకుండా, అతను 6 సార్లు రాష్ట్ర బంగారు పతక విజేతగా కూడా నిలిచాడు. రష్యాలో జరుగుతున్న జూనియర్ పవర్‌లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో వత్సల్ 82.5 కిలోల విభాగంలో 76.8 కిలోలతో పాటు డెడ్‌లిఫ్ట్‌లో 230 కిలోలు ఎత్తాడు. 540 కిలోల బరువును పూర్తి బలంతో ఎత్తగా, 205 కిలోల బరువును స్క్వాట్‌లో ఎత్తాడు. దీనితో మూడు పోటీల్లోనూ బంగారు పతకాలు సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశం నుండి మొత్తం 10 మంది పోటీదారులు వివిధ విభాగాలలో పాల్గొన్నారు. ఇకపోతే మరోవైపు వత్సల్ తండ్రి నిఖిల్ మహేశ్వరి కూడా ఈ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణ, రజత పతకాలను సాధించి భారత దేశానికీ కీర్తిని కీర్తిని తెచ్చిపెట్టాడు. నిఖిల్ మహేశ్వరి 100 కిలోల విభాగంలో 92.3 కిలోల బరువుతో మొత్తం 3 పతకాలు సాధించాడు.

www.varadhinews.com
వారధి
తెలుగు దిన పత్రిక

# Movie Time మూవీ టైమ్



## రిలీజ్‌కు ముందే పుష్ప-2 రికార్డు

పుష్పరాజ్ అంటే ఫైర్ అనుకుంటివా.. వైల్డ్‌ఫైర్ అనుకుంటూ అల్లు అర్జున్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ ట్రైలర్ సెకండ్స్‌లోనే మిలియన్ల వ్యూస్‌ను సొంతం చేసుకొని యూట్యూబ్‌లో టాప్ ట్రెండింగ్‌లో కొనసాగుతుంది. ఈ చిత్రం డిసెంబర్ 05న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పటికే ఓవర్సీస్ బుకింగ్స్ స్టార్ట్ అవ్వగా అరుదైన రికార్డును సాధించింది ఈ చిత్రం. అమెరికా అడ్వాన్స్ బుకింగ్స్‌లో తాజాగా 1 మిలియన్ డాలర్స్ కలెక్షన్స్ వసూలు చేసింది ఈ చిత్రం. సినిమా విడుదలకు ఇంకా 15 రోజులు ఉండగా.. ఇప్పుడే 1 మిలియన్ కలెక్ట్ చేయడంతో అమెరికాలో ఈ ఫీట్ సాధించిన ఫస్ట్ సినిమాగా నిలిచింది. అయితే విడుదలకు ముందే ఈ రేంజ్‌లో బుకింగ్స్ ఉంటే ఇంకా విడుదలయ్యాకా ఎలా ఉంటుందో అని ఫ్యాన్స్ చర్చించుకుంటున్నారు.

## నయనను మాజీ ప్రియుడు యాక్టింగ్ చేయవద్దన్నాడట..!

లేడీ సూపర్ స్టార్ నయనతార ప్రొఫెషనల్‌గా ఎంత పాపులారిటీ సంపాదించుకుందో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. గతంలో పర్సనల్ లైఫ్‌కు సంబంధించి రిలేషన్ షిప్స్‌తో తరచూ వార్తల్లో ఉంటూ టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలిచేది. ప్రస్తుతం సక్సెస్‌ఫుల్‌గా విఘ్నేశ్ శివన్‌తో వైవాహిక జీవితాన్నిఎంజాయ్ చేస్తోంది నయనతార. అయితే నటుడు, కొరియోగ్రఫర్ ప్రభుదేవాతో చాలా ఏండ్ల క్రితం రిలేషన్ షిప్‌లో ఉన్న ఈ భామ 2011లో పెండ్లికి కూడా రెడీ అయిందని.. వెడ్డింగ్‌కు కొన్ని రోజుల ముందే ప్రభుదేవా–నయనతార విడిపోయారని వార్తలు వచ్చాయని తెలిసిందే. నెట్‌ఫ్లిక్స్ డాక్యుమెంటరీలో రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పటి ఆసక్తికర విషయాన్ని షేర్ చేసుకుంది. తెలుగులో వచ్చిన శ్రీరామరాజ్యం తన చివరి సినిమా అనుకున్నానంది నయనతార . తాను సినిమాలను విడిచిపెట్టాలని ఎప్పుడూ కోరుకోలేదని.. అయితే తన మాజీ బాయ్‌ఫ్రెండ్ తనను పెళ్లి చేసుకోవాలంటే యాక్టింగ్ వదిలేయాలని షరతు పెట్టినట్లు చెప్పింది. పెళ్లికి ముందు నటించడం మానేయమని అప్పటి తన ప్రియుడు కండిషన్ పెట్టాడని స్పష్టం చేసింది. దివంగత లెజెండరీ దర్శకుడు బాపు డైరెక్ట్ చేసిన శ్రీరామరాజ్యంలో నయనతార సీతగా నటించిన విషయం తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ చివరి రోజున ఇదే తన చివరి సినిమా అని భావోద్వేగానికి కూడా లోనైంది. అయితే ఆ తర్వాత మాత్రం అలాంటి షరతులేమి లేకుండా సినిమాల్లో సక్సెస్‌ఫుల్‌గా ప్రయాణాన్ని కొనసాగిస్తోంది నయనతార. మొత్తానికి సినిమాలు వద్దని చెప్పింది ప్రభుదేవానే అంటూ పరోక్షంగా హింట్ ఇచ్చేసిందని ఇండస్ట్రీ అంతా తెగ చర్చ నడుస్తోంది.





## కళ్లతోనే మాయ చేస్తోన్న రిద్ధి కుమార్

చాలా కాలం గ్యాప్ తీసుకున్న తర్వాత యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ నటించిన రాధేశ్యామ్ లో కీలకపాత్రలో కనిపించింది రిద్ధి. రాధేశ్యామ్ లో ఒక చిన్న పాత్రలు మెరిసింది. రాధే శ్యామ్ లో అర్చరీ ప్లేయర్ గా కనిపించింది. అయితే ఈ అమ్మడికి అవకాశాలు మాత్రం రావడం లేదు. ఇప్పటివరకు మరో తెలుగు చేయలేదు. అందం అభినయం ఉన్న కూడా తెలుగు దర్శకులు ఈ చిన్నదానికి ఛాన్స్ ఇవ్వడం లేదు. కానీ బాలీవుడ్ ఇండస్ట్రీలో మాత్రం వరుసగా లు, వెబ్ సిరీస్ చేస్తోంది. బాలీవుడ్ తో పాటు మాయలంలోనూ అవకాశాలు అందుకుంది ఈ బ్యూటీ. లతో పాటు అభిమానులను సోషల్ మీడియా ద్వారా ఆకట్టుకుంటుంది. రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ కుర్రాళ్లను కవ్విస్తుంది. తాజాగా కొన్ని క్యూట్ ఫోటోలను పంచుకుంది. ఈ బ్యూటీ లేటెస్ట్ ఫోటోస్ చూసి ఆశ్చర్యపోతున్నారు నెటిజన్స్. కెరీర్ తొలినాళ్లలో ఈబ్యూటీ గ్లామర్ రోల్స్ చేసేందుకు అంతగా ఆసక్తి చూపించలేదు. దీంతో ఈ భామకు అవకాశాలు అంతగా రావడం లేదని టాక్ వినిపిస్తుంది. దీంతో ఇప్పుడు నెట్టింట ఓ రేంజ్ లో అలరిస్తుంది.



## అమీర్‌ఖాన్‌ని టార్గెట్ చేసిన సల్మాన్

బాలీవుడ్ కా భాయ్ 'సల్మాన్ ఖాన్' అభిమానులతో పాటు హేటర్స్ కూడా ఎక్కువే. కానీ, భాయ్ హేటర్స్‌ని మాత్రం పట్టించుకోకుండా కొన్ని దశాబ్దాల నుండి బాలీవుడ్‌లో స్టార్ హీరోగా కొనసాగుతున్నారు. ఆయనకు సహచర నటీనటులతో కూడా చాలా మంచి సంబంధాలు కొనసాగిస్తారు. మరికొందరు నటులు ఆయనపై తీవ్ర ఆరోపణలు చేసిన సల్మాన్ పెద్దగా పట్టించుకున్నట్లు కనిపించరు. అయితే పర్ఫెక్ట్ హీరోగా పేరు పొందిన 'అమీర్ ఖాన్'పై ఆయన బహిరంగంగానే తన ద్వేషాన్ని ప్రదర్శించారు. ఇంతకీ ఏమైందంటే.. 2016లో రెజ్లింగ్ ఆధారంగా సల్మాన్ ఖాన్ 'సుల్తాన్' సినిమా రిలీజై సంచలన విజయాన్ని నమోదు చేసుకుంది. రూ. 90 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 623 కోట్ల వసూళ్లను కైవసం చేసుకుంది. అయితే అదే ఏడాది రెజ్లింగ్ ఆధారంగా నితేశ్ తివారి దర్శకత్వంలో 'అమీర్ ఖాన్' ప్రధాన పాత్రలో నటించిన 'దంగల్' సినిమా తెరకెక్కింది. ఈ సినిమా ఏకంగా కొత్త చరిత్రనే సృష్టించింది. రూ. 70 కోట్లతో తెరకెక్కిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద రూ. 2000 కోట్లకు పైగా వసూళ్లను కొల్లగొట్టి సరికొత్త చరిత్ర రికార్డ్ చేసింది. ఈ నేపథ్యంలోనే సల్మాన్ ఖాన్ అమీర్ ని టార్గెట్ చేస్తూ ట్విట్టర్ లో ఒక పోస్ట్ చేశారు. సల్మాన్ పోస్ట్ రాస్తూ.. "నా ఫ్యామిలీ ఈరోజు అమీర్ ఖాన్ 'దంగల్' సినిమా చూసింది. వారికి నా 'సుల్తాన్' సినిమా కంటే ఎక్కువగా నచ్చింది. పర్సనల్‌గా నువ్వంటే నాకు అభిమానమున్న వృత్తిపరంగా 'ఐ హేట్ యూ అమీర్' అంటూ" సరదాగా పోస్ట్ చేశారు. దీంతో అప్పట్లో ఈ పోస్ట్ తెగ వైరల్ అయ్యింది. సరిగ్గా ఈ ఘటన జరిగి ఎనిమిదేళ్లు గడుస్తుండటంతో మరోసారి ట్రెండింగ్‌లోకి వచ్చింది.



## దళపతి 69 విజయ్ సినిమా బాలయ్య సినిమా రీమేకింగా..?

దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీ నేపథ్యంలో ఆయన నటించనున్న చివరి సినిమాగా 69'ని ప్రకటించిన విషయం తెలిసిందే. 'తుణివు, వలిమై' వంటి చిత్రాలకు దర్శకత్వం వహించిన హెచ్. వినోద్ ఈ చిత్రానికి దర్శకుడు. బుట్టబొమ్మ పూజా హెగ్డే 'బీస్ట్' తర్వాత మ–రోసారి విజయ్‌తో జతకడుతోంది. బాబీ డియోల్ ఓ కీలక పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా బాలకృష్ణ సూపర్ హిట్ సినిమా అనే టాక్ వినిపిస్తోంది. దానికి తగిన ఆధారాలు కూడా కనిపించడంతో ఈ వార్తలకు మరింత ఊపు వచ్చింది. ఇంతకీ ఆ సినిమా ఏంటి? ఆధారాలు ఏంటంటే.. ఈ యాక్షన్ డ్రామా సినిమాని గతేడాది దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కించిన 'భగవంత్ కేసరి' సినిమా రీమేక్‌గా ప్లాన్ చేస్తున్నట్లు టాక్ వినిపిస్తుంది. 69' సినిమాలో ఒక పాత్ర కోసం కన్నడ స్టార్ హీరో శివరాజ్ కుమార్‌ని సంప్రదించారు. అయితే ఆయన క్యారెక్టర్ లెంగ్త్ తక్కువ ఉందని, అలాగే చనిపోయే క్యారెక్టర్ అని రిజెక్ట్ చేశారట. అయితే ఈ రోల్ భగవంత్ కేసరిలో బాలకృష్ణ స్నేహితుడిగా నటించిన శరత్ కుమార్ పాత్ర పోలికలతో సరితూగుతుంది. మరోవైపు ఈ సినిమా యూనిట్ ఆర్మీ క్యాంప్ లో ఒక షెడ్యూల్ పూర్తి చేశారు. ఈ సినిమాలో ప్రేమలు ఫేమ్ 'మమిత బైజు' శ్రీలీలను పోలిన పాత్ర చేస్తున్నట్లు టాక్. ఇక విలన్ అర్జున్ రాంపాల్ ప్లేస్‌లో బాబీ డియోల్ నటించనున్నారు. కాజల్ ప్లేస్‌లో పూజ హెగ్డే కనిపించనున్నారు. ఈ పోలికలు ఈ సినిమా బాలయ్య సినిమా రీమేక్ అనే వార్తలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. డైరెక్టర్ హెచ్ వినోత్ గతంలో బాలీవుడ్ 'పింక్' చిత్రాన్ని కోలీవుడ్ లో కమర్షియల్‌గా తీర్చిదిద్ది హిట్ అందుకున్నారు. వకీల్ సాబ్ సినిమాలో కమర్షియల్ హంగులకు వేణు శ్రీరామ్‌ని ఇన్‌స్పైర్ చేసింది ఈ డైరెక్టరే. ఈ గాసిప్‌లో నిజం ఎంతవరకు ఉందో తెలుసుకోవాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే. ఈ సినిమాకి అనిరుధ్ మ్యూజిక్ అందిస్తుండగా అక్టోబర్, 2025లో రిలీజ్ చేసేందుకు ప్లాన్ చేశారు.